LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com

తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,244 | పేజీలు -12 | మంగళవారం - 29 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-



ఎల్ నినో ఎఫెక్ట్: తెలంగాణలో

## భగ్గుమంటున్న ఎండలు

- తెలంగాణపై ఎల్ నినో ప్రభావం
- సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు పెరిగిన ఉష్ణోగ్రతలు
- నిజామాబాద్, మహబూబ్‌నగర్‌లో 35 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత
- రానున్న రెండు రోజుల్లో మరింత పెరగనున్న ఎండలు

# కాంగ్రెస్ కసరత్తు....
# ఎమ్మెల్సీ స్థానాలు ఎవరికి?

### రెండు స్థానాల పదవీకాలం 2027 మార్చిలో ముగియనుంది

- గవర్నర్ కోటా మూడు స్థానాల పదవీకాలాలు నవంబర్‌లో ముగియనున్నాయి
- ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున మొత్తం ఆరుగురు పేర్లతో పీసీసీ జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం
- అభ్యర్థుల ఎంపికలో ప్రధానంగా సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం
- సెప్టెంబర్ 29న ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం కీలక సమావేశం నిర్వహించి అభ్యర్థులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం



హైదరాబాద్: తెలంగాణలో ఖాళీ కానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు మిగతా 2 లో

### చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలి



- ★ చిత్తూరు జిల్లాలో మరోసారి ఏనుగుల సంచారం.. అధికారులను అప్రమత్తం చేసిన పవన్ కల్యాణ్
- ★ ఆపరేషన్ కోసం ముసలమడుగు నుంచి కుంకీ ఏనుగులను తీసుకురావాలని సూచన
- ★ పంట నష్టపోయిన రైతులకు వెంటనే పరిహారం అందించాలని స్పష్టం
- ★ మానవ-ఏనుగు ఘర్షణలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

## బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివైతే..
# పోలీసుల పహారా ఎందుకు?

### 420 హామీలు ఇచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

- రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారు
- ఇందిరమ్మ రాజ్యం అంటే.. పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవడమా?
- ఈ పేదల తరఫున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది
- భూములు కొనడం.. అమ్మడమే.. రేవంత్‌రెడ్డికి తెలిసిన ఏకైక విద్య




హైదరాబాద్: బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివే అయితే.. పోలీసుల పహారా ఎందుకని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. మిగతా 2 లో



### అక్టోబరు 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. పూర్తి షెడ్యూల్ ఇదే!

- అక్టోబరు 12 నుంచి 20 వరకు శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు
- అధికమాసం కారణంగా ఈ ఏడాది రెండోసారి బ్రహ్మోత్సవాల నిర్వహణ
- అక్టోబరు 16న గరుడ వాహనం, 19న స్వర్ణరథం, 20న చక్రస్నానం
- ధ్వజారోహణం, ధ్వజావరోహణం లేకుండా జరగనున్న ఉత్సవాలు
- వాహన సేవల పూర్తి షెడ్యూల్‌ను విడుదల చేసిన టీటీడీ

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్.. 372 కుటుంబాలకు నెరవేరిన సొంతింటి కల



- 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో 372 మందికి పట్టాల పంపిణీ
- కుంచనపల్లిలో లబ్ధిదారులకు పత్రాలు అందజేసిన మంత్రి నారా లోకేశ్
- నియోజకవర్గంలో 80 శాతం పట్టాల సమస్య పరిష్కారమైందన్న మంత్రి
- రెండు విడతల్లో రూ.2 వేల కోట్ల విలువైన భూములకు శాశ్వత హక్కులు
- ఎన్నికల హామీ మేరకు దీర్ఘకాలిక సమస్యకు లోకేశ్ పరిష్కారం

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి

### బంగాళాఖాతంలో మరో వాయుగుండం.. ఏపీకి వర్ష సూచన

- కోస్తాంధ్ర, రాయలసీమలో తేలికపాటి వర్షాల అంచనా
- గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం
- రానున్న 72 గంటల్లో బంగ్లాదేశ్ వైపు తీరం దాటే సూచన
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరిక



అమరావతి: బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ మిగతా 2 లో



ఆయుధాలు కొంటారా?..

### జిన్‌పింగ్‌ను నేరుగా అడిగిన ట్రంప్!

- అమెరికా ఆయుధాలు కొంటారా? అని అడిగిన ట్రంప్
- ఈ విషయాన్ని వెల్లడించిన చైనాలో అమెరికా రాయబారి డేవిడ్ పెర్డ్యూ
- అమెరికా చట్టం ప్రకారం చైనాకు ఆయుధాల అమ్మకంపై నిషేధం
- చైనాకు ఆయుధాలు అమ్మే ప్రణాళిక లేదన్న వైట్ హౌస్



కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం..

### నవంబర్ 1 నుంచి కఠిన నిబంధనలు

- ఢిల్లీలో వాయు కాలుష్య నియంత్రణకు ముందస్తు చర్యలు
- నవంబర్ 1 నుంచి రెట్టింపు కానున్న పార్కింగ్ ఛార్జీలు
- ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ ఆదేశాలు

## 'తాయ్ మామన్' పథకానికి శ్రీకారం..
# మేనమామలా మారిన సీఎం విజయ్

### 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని ప్రారంభించిన సీఎం విజయ్

- ప్రభుత్వ ఆసుపత్రుల్లో పుట్టిన శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరం
- మధురై రాజాజీ ఆసుపత్రిలో చిన్నారులకు స్వయంగా ఉంగరాలు తొడిగిన సీఎం
- కొందరు చిన్నారులకు సంప్రదాయబద్ధంగా నామకరణం కూడా చేసిన విజయ్



తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేడు మధురైలో 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మిగతా 2 లో

## 'మన్ కీ బాత్'లో ఉసిరిపై ప్రధాని ప్రశంసలు..
# ఆరోగ్యంతో పాటు ఆదాయానికి మార్గం!

### 'మన్ కీ బాత్'లో ఉసిరిని సూపర్‌ఫుడ్‌గా అభివర్ణించిన ప్రధాని మోదీ

- ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్‌లో ఉసిరి పరిశ్రమ విజయవంతమైందని వెల్లడి
- మహిళా స్వయం సహాయక బృందాల ఆదాయం పెరిగిందన్న ప్రధాని
- పోషకాహార లోపాన్ని తగ్గించడంలో ఉసిరి కీలకమని వ్యాఖ్య
- 'ఓకల్ ఫర్ లోకల్' నినాదానికి ఉసిరి సాగు ఊతమిస్తుందని పిలుపు



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్‌లో భారతీయ సంప్రదాయ ఫలం ఉసిరిపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



### కాలుష్యంపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం..
# నవంబర్ 1 నుంచి కఠిన నిబంధనలు

ఢిల్లీ: ప్రతి ఏటా శీతాకాలంలో తీవ్ర వాయు కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న దేశ రాజధాని ఢిల్లీలో ప్రభుత్వం ముందస్తు నియంత్రణ చర్యలకు ఉపక్రమించింది. కాలుష్య తీవ్రతను తగ్గించే లక్ష్యంతో 2026 నవంబర్ 1వ తేదీ నుంచి కఠిన నిబంధనలను అమలు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా పార్కింగ్ ఛార్జీలను రెట్టింపు చేయడంతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త నిబంధనల ప్రకారం, నవంబర్ 1 నుంచి వచ్చే ఏడాది ఫిబ్రవరి 28 వరకు అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు కేవలం 50 శాతం సిబ్బందితోనే కార్యకలాపాలు సాగించాలి. మిగిలిన 50 శాతం మంది ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హోమ్ వెసులుబాటు కల్పించాలని స్పష్టం చేసింది. వీటితో పాటు, నగర వ్యాప్తంగా భవన నిర్మాణ, కూల్చివేత పనులపై ప్రభుత్వం పూర్తిస్థాయిలో నిషేధం విధించింది. వాహనాల వినియోగాన్ని నియంత్రించేందుకు ఈ కాలంలో పార్కింగ్ ఫీజులను కూడా రెట్టింపు చేయనున్నట్లు వెల్లడించింది. శీతాకాలంలో ఉష్ణోగ్రతలు పడిపోవడం, పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాలలో పంట వ్యర్థాలను కాల్చడం, వాహన కాలుష్యం, నిర్మాణ రంగ ధూళి, దీపావళి బాణసంచా, పారిశ్రామిక ఉద్గారాల వంటి కారణాలతో ఢిల్లీ నగరం ప్రతి ఏటా గ్యాస్ ఛాంబర్‌ను తలపిస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా ప్రజలు శ్వాసకోశ సమస్యలు బారిన పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ ముందస్తు ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ చర్యల ద్వారా శీతాకాలంలో కాలుష్య తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

## ఏపీలో కూల్ కూల్.. తెలంగాణలో హాట్..హాట్



అమరావతి: తెలుగు రాష్ట్రాల్లో విభిన్న వాతావరణ పరిస్థితులు కనిపిస్తున్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో.. ఏపీలో చల్లని వాతావరణం ఉండగా.. ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో ఎండలు వేసవిని తలపిస్తున్నాయి. ఏపీలో పలుచోట్ల మేఘావృతమై ఉండగా.. నిజామాబాద్, కరీంనగర్ తదితర జిల్లాల్లో భానుడు భగభగమంటున్నాడు. బంగాళాఖాతంలో మయన్మార్-అండమాన్ మధ్య వాయుగుండం ఏర్పడినట్లు వాతావరణశాఖ తెలిపింది. రాగల 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా మారే అవకాశముంది. ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కి 580 కి.మీ దూరంలో తూర్పు ఈశాన్యంగా కేంద్రీకృతమై ఉత్తర వాయవ్యంగా బంగ్లాదేశ్ వైపు పయనిస్తోంది. 72 గంటల్లో ఈశాన్య బంగాళాఖాతం-బంగ్లాదేశ్ మధ్య ఇది తీరం దాటే అవకాశముంది. వాయుగుండం ప్రభావంతో కోస్తాంధ్ర, రాయలసీమలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 30-40 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఇటీవలే బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ఏర్పడి కళింగపట్నం వద్ద తీరం దాటిన సంగతి తెలిసిందే. దాని ప్రభావంతో ఉత్తరాంధ్ర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. మరోవైపు ఇటీవల వాయుగుండం ప్రభావంతో తెలంగాణలోనూ పలు చోట్ల వర్షాలు కురవగా.. తాజాగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. సాధారణం కన్నా మూడు నుంచి నాలుగు డిగ్రీలు అధికంగా నమోదవుతున్నాయి. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో సాధారణం కన్నా నాలుగు డిగ్రీలు అధికంగా ఉన్నాయి. నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాల్లో 35 డిగ్రీలు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 31.8 డిగ్రీలు సాధారణం కాగా.. ఆదివారం 34 డిగ్రీలు నమోదైంది. రానున్న రెండు రోజుల్లో మరో రెండు డిగ్రీలు పెరిగే అవకాశముందని.. ఎల్‌నినో (జుశ్రీ చీఅఅశీ) ప్రభావమే దీనికి కారణమని వాతావరణశాఖ తెలిపింది.

## తెలంగాణ స్థానికతపై సుప్రీంకోర్టు మరోసారి స్పష్టత



హైదరాబాద్: తెలంగాణలో స్థానికత (లోకల్ స్టేటస్) అర్హత సాధించడానికి నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాస నిబంధన తప్పనిసరి అని సుప్రీంకోర్టు మరోసారి స్పష్టం చేసింది. ఈ నిబంధన ఏకపక్షంగా ఉందంటూ దాఖలైన పిటిషన్‌ను కొట్టివేస్తూ, రాష్ట్రపతి ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాల్సిందేనని సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. జెల్లా అంకిత అనే విద్యార్థిని దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ పి.ఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. అర్హత పరీక్షకు ముందు వరుసగా నాలుగేళ్ల పాటు తెలంగాణలో విద్యాభ్యాసం చేసి ఉండాలన్న నిబంధనను పిటిషనర్ సవాల్ చేశారు. అయితే, ఈ వాదనను తోసిపుచ్చిన ధర్మాసనం, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన సంబంధిత జీవోను సమర్థించింది. ఎంబీబీఎస్ వంటి వృత్తి విద్యా కోర్సుల్లో ప్రవేశాలకు స్థానిక రిజర్వేషన్ పొందాలంటే, విద్యార్థి క్వాలిఫైయింగ్ పరీక్షకు ముందు కనీసం నాలుగేళ్ల పాటు తెలంగాణలోనే చదివి ఉండాలని ధర్మాసనం స్పష్టం చేసింది. గతంలో జస్టిస్ బి.ఆర్. గవాయ్ ధర్మాసనం వెలువరించిన తీర్పును ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ, దానిని న్యాయస్థానం పునరుద్ఘాటించింది. ఈ తీర్పుతో తెలంగాణలో స్థానికతకు సంబంధించిన నిబంధనలపై నెలకొన్న సందిగ్ధతకు తెరపడినట్లయింది. నాలుగేళ్ల నిరంతర విద్యాభ్యాసం అనే నిబంధన చట్టబద్ధంగా చెల్లుబాటు అవుతుందని, దీనిని కచ్చితంగా పాటించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

## 8 వేల ఎకరాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి

హైదరాబాద్: సిరిసిల్లలో భారాస నాయకులు 8 వేల ఎకరాల ప్రభుత్వ భూమిని దోచుకున్నారని, అందులో 2,400 ఎకరాలను ప్రభుత్వం తిరిగి స్వాధీనం చేసుకుందని అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన నిరాధార ఆరోపణలపై శ్వేతపత్రం విడుదల చేయాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈనెల 30న సిరిసిల్లకు ముఖ్యమంత్రి రానున్న నేపథ్యంలో.. ప్రజలు అడుగుతున్న పలు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని పేర్కొంటూ ఆదివారం కేటీఆర్ పలు ప్రశ్నలతో కూడిన బహిరంగలేఖ విడుదల చేశారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడేళ్ల పూర్తయిన తర్వాత తొలిసారిగా సిరిసిల్లకు వస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి స్వాగతం. అయితే ముఖ్యమంత్రి హోదాలో సిరిసిల్లకు వస్తున్నందున రాజకీయ విమర్శలు, వ్యక్తిగత దూషణలు కాకుండా ప్రజల సమస్యలకు సమాధానం చెప్పాలి. 2014 నుంచి 2023 డిసెంబరు వరకు రాజన్న సిరిసిల్ల జిల్లాలో కేవలం 1,272 ఎకరాల భూమి మాత్రమే పంపిణీ జరిగింది. అందులో సిరిసిల్ల నియోజకవర్గంలో కేవలం 204 ఎకరాలు మాత్రమే పంపిణీ చేశాం. భూ రికార్డుల ప్రక్షాళనలో భాగంగా రైతుల అభ్యర్థనల మేరకు, అర్హత ప్రకారం రికార్డులు సవరించాం. మరి 8 వేల ఎకరాల భూమి ఎక్కడుంది? అందులో 2,400 ఎకరాలు ఏ భూమి? ఏ మండలం? ఏ గ్రామం? ఏ సర్వే నంబరు? ఎవరి పేరుపై ఉంది? అనే పూర్తి వివరాలను ప్రభుత్వం ప్రజల ముందు ఉంచాలి. ఆరోపణలు రుజువు చేయలేకపోతే.. సిరిసిల్ల ప్రజలకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలి. నేతన్నల రూ.60 కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారు? రైతుబంధు బకాయిలు ఎప్పుడిస్తారు? సిరిసిల్లకు అదనంగా ఎన్ని టన్నుల మార్కెట్ గోదాములను మంజూరు చేస్తారు? మల్కపేట నుంచి అప్పర్ మానేరు వరకు నీరు ఎప్పుడు ఇస్తారు? జిల్లాలో చెరువుల అభివృద్ధికి, చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి ఎన్ని కోట్లు కేటాయిస్తారు? సిరిసిల్లలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ఎన్ని కోట్లు మంజూరు చేస్తారు? మొత్తంగా సిరిసిల్ల అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయాలి" అని కేటీఆర్ పేర్కొన్నారు.

### యూపీఐ ఛార్జీలపై స్టేకు సుప్రీంకోర్టు నిరాకరణ..
# అక్టోబర్ 15 నుంచి అమలు

ఢిల్లీ: యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా జరిపే నిర్దిష్ట లావాదేవీలపై 0.4% ఛార్జీలు విధించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై మధ్యంతర స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అక్టోబర్ 15 నుంచి ఈ కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వాటిని నిలిపివేయాలని దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై నేడు విచారణ చేపట్టింది. ఈ నిర్ణయంతో షెడ్యూల్ ప్రకారమే కొత్త ఛార్జీల అమలుకు మార్గం సుగమమైంది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఛార్జీల విధింపుపై వివరణ ఇవ్వాలంటూ కేంద్ర ప్రభుత్వం, ఆర్‌బీఐ, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సహా ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ముఖ్యంగా ఈ కొత్త ఛార్జీల విధింపునకు గల ప్రాతిపదికను వివరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కేంద్రాన్ని కోరింది.

### కొత్త నిబంధనల ప్రకారం ఛార్జీల స్వరూపం

సెప్టెంబర్‌లో జారీ చేసిన నోటిఫికేషన్ల ప్రకారం, వ్యక్తుల నుంచి వ్యాపారులకు (పీ2బీ) చేసే రూ.2,000కు మించిన యూపీఐ లావాదేవీలపై 0.4% 'మర్చంట్ డిస్కౌంట్ రేట్' (ఎండీఆర్) వర్తిస్తుంది. రూ.75,000, ఆపైబడిన లావాదేవీలకు గరిష్ఠంగా రూ.300 ఛార్జీ ఉంటుంది. అయితే, ఈ ఛార్జీల ప్రభావం సాధారణ వినియోగదారులపై ఎక్కువగా ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

### ఎవరికి మినహాయింపు?

వ్యక్తుల మధ్య (పీ2పీ) జరిగే యూపీఐ లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవు. వ్యాపారులకు చేసే రూ.2,000 లోపు చెల్లింపులు పూర్తిగా ఉచితం. యూపీఐ క్యూఆర్ కోడ్‌ల ద్వారా నెలకు రూ.1 లక్ష వరకు చెల్లింపులు స్వీకరించే చిన్న వ్యాపారులకు సున్నా-ఎండీఆర్ నిబంధన వర్తిస్తుంది. అత్యావసర సేవలకు ఫ్లాట్‌గా రూ.5, క్యాపిటల్ మార్కెట్ లావాదేవీలకు 0.02% చొప్పున తక్కువ ఛార్జీలు వర్తిస్తాయి.

### ఇది పన్ను కాదు, సెటిల్‌మెంట్ ఫీజు: కేంద్రం

కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ వాదనలు వినిపిస్తూ, ఈ కొత్త ఛార్జీల వల్ల దాదాపు 96% మర్చంట్ లావాదేవీలపై ఎలాంటి ప్రభావం ఉండదని కోర్టుకు తెలిపారు. ఇది ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే పన్ను కాదని, కేవలం పేమెంట్ సిస్టమ్‌లో భాగమైన ఒక సెటిల్‌మెంట్ ఫీజు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ ఛార్జీలు నేరుగా వినియోగదారుల నుంచి వసూలు చేయరని ఆయన వివరించారు. ప్రస్తుతం స్టే ఇచ్చేందుకు నిరాకరించినప్పటికీ, కేంద్రం ఇచ్చే వివరణ అనంతరం సుప్రీంకోర్టు ఈ అంశంపై తుది నిర్ణయం తీసుకోనుంది.

### 'తాయ్ మామన్' పథకానికి శ్రీకారం..
# మేనమామలా మారిన సీఎం విజయ్

తమిళనాడు: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ నేడు మధురైలో 'తాయ్ మామన్' గోల్డ్ రింగ్ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో జన్మించిన శిశువులకు ఒక గ్రాము బంగారు ఉంగరాన్ని అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. మధురైలోని ప్రభుత్వ రాజాజీ ఆసుపత్రిలో జరిగిన ఈ కార్యక్రమం ద్వారా సీఎం విజయ్ ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టారు. బిస్కెట్ కలర్ చొక్కా, పంచె ధరించిన సీఎం విజయ్, వేదికపై ముగ్గురు శిశువులకు స్వయంగా బంగారు ఉంగరాలు తొడిగి పథకాన్ని ప్రారంభించారు. తల్లులను ఆప్యాయంగా కుర్చీల్లో కూర్చోబెట్టి, పక్కనే ఉండి చిన్నారుల వేళ్లకు జాగ్రత్తగా ఉంగరాలు తొడిగారు. అనంతరం ఆయన వేదిక దిగి కింద కూర్చున్న మరో 12 మంది తల్లులు, వారి శిశువుల వద్దకు వెళ్లారు. అక్కడ చిన్నారులను చేతుల్లోకి తీసుకుని, వారి తల్లిదండ్రులతో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ సందర్భంగా కొందరు తల్లిదండ్రులు తమ పిల్లలకు పేరు పెట్టాలని సీఎం విజయ్‌ను కోరారు. వారి అభ్యర్థనను మన్నించిన ఆయన, చిన్నారులను ఎత్తుకుని సంప్రదాయబద్ధంగా మూడుసార్లు పేరును ఉచ్చరించి నామకరణం చేశారు. ఈ భావోద్వేగపూరిత క్షణాల్లో అక్కడున్న వారంతా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం తల్లులతో సెల్ఫీలు దిగి, కరచాలనం చేసి వారిని ఉత్సాహపరిచారు. ఆ తర్వాత ఆసుపత్రిలోని ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ వార్డును సందర్శించి, అక్కడ మరో 10 మంది శిశువులకు బంగారు ఉంగరాలు అందించారు. వైద్యుల సమక్షంలో చిన్నారులతో, వారి తల్లిదండ్రులతో సరదాగా గడిపారు. అంతకుముందు ఉదయం 11 గంటలకు చెన్నై నుంచి మధురై విమానాశ్రయానికి చేరుకున్న సీఎం విజయ్‌కు పార్టీ కార్యకర్తలు, అభిమానులు వందలాదిగా తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ఆయన కాన్వాయ్ ఆసుపత్రికి వెళ్లే దారి పొడవునా ప్రధాన కూడళ్ల వద్ద ప్రజలు నిలబడి పూలవర్షం కురిపించారు. రాజాజీ ఆసుపత్రి వద్ద వాహనం దిగి, జనసందోహం మధ్య నడుచుకుంటూనే వేదిక వద్దకు చేరుకున్నారు. దారిలో ఆసుపత్రి సిబ్బంది, ప్రజలకు అభివాదం చేస్తూ, పలుచోట్ల ఆగి వారితో ఫొటోలు దిగారు. సీఎం రాకతో ఆసుపత్రి పరిసరాలు జనసంద్రంగా మారాయి.

## ఎల్ నినో ఎఫెక్ట్: తెలంగాణలో భగ్గుమంటున్న ఎండలు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే అధికంగా నమోదవుతున్నాయి. ఎల్ నినో ప్రభావం కారణంగా పగటి ఉష్ణోగ్రతలు 3 నుంచి 4 డిగ్రీల మేర ఎక్కువగా రికార్డవుతున్నాయి. ఫలితంగా రాష్ట్ర ప్రజలు అకాల వేడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిజామాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో గరిష్ఠంగా 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇది సాధారణం కంటే 4 డిగ్రీలు అధికం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 34 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డు కాగా, హైదరాబాద్‌లో సాధారణ ఉష్ణోగ్రత 31.8 డిగ్రీలకు బదులుగా ప్రస్తుతం 34 డిగ్రీలుగా నమోదవుతోంది. ఎల్ నినో ప్రభావం వల్లే వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. రానున్న రెండు రోజుల్లో ఉష్ణోగ్రతలు మరో 2 డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వారు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

## బంగాళాఖాతంలో మరో వాయుగుండం.. ఏపీకి వర్ష సూచన

అమరావతి: బంగాళాఖాతంలో కొత్తగా ఏర్పడిన వాయుగుండం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. దీని ప్రభావంతో పలు చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడతాయని అంచనా వేసింది. మయన్మార్, అండమాన్ దీవుల సమీపంలో ఏర్పడిన ఈ వాయుగుండం, ప్రస్తుతం అండమాన్‌లోని మాయాబందర్‌కు 580 కిలోమీటర్ల దూరంలో తూర్పు-ఈశాన్య దిశలో కేంద్రీకృతమై ఉంది. ఇది వాయవ్య దిశగా బంగ్లాదేశ్ వైపు కదులుతోంది. రానున్న 12 గంటల్లో ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి, సుమారు 72 గంటల్లో బంగ్లాదేశ్ తీరాన్ని తాకవచ్చని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ వాయుగుండం ప్రభావంతో ప్రభావిత ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవలే ఉత్తరాంధ్ర తీరంలో కళింగపట్నం వద్ద ఒక తీవ్ర వాయుగుండం తీరం దాటడంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు, వరదలతో పంట నష్టం జరిగిన నేపథ్యంలో తాజా హెచ్చరిక ప్రాధాన్యత సంతరించుకుంది.

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్..
# 372 కుటుంబాలకు నెరవేరిన సొంతింటి కల

అమరావతి: రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మరో హామీని నెరవేర్చే దిశగా ముందుకు సాగుతున్నారు. 'మన ఇల్లు-మన లోకేశ్' కార్యక్రమంలో భాగంగా తాడేపల్లి మండలం కుంచనపల్లిలో 372 మంది లబ్ధిదారులకు ఆయన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. శ్రీ శ్రీనివాస కన్వెన్షన్స్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో, ప్రభుత్వ భూముల్లో చాలాకాలంగా నివసిస్తున్న పేదలకు శాశ్వత హక్కు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో దాదాపు 80 శాతం పట్టాల సమస్యను ఇప్పటికే పరిష్కరించామని తెలిపారు. మిగిలిన కేంద్ర ప్రభుత్వ భూముల సమస్యల పరిష్కారం కోసం సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం పేదల దశాబ్దాల కలను నెరవేరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం కింద ఇప్పటివరకు రెండు విడతలుగా పట్టాల పంపిణీ పూర్తి చేశారు. తొలి విడతలో 3,002 మందికి, రెండో విడతలో 2,634 మందికి పట్టాలు అందజేశారు. ఈ రెండు విడతల్లో కలిపి సుమారు రూ. 2 వేల కోట్ల విలువైన భూములకు ఉచితంగా శాశ్వత హక్కులు కల్పించారు. అటవీ, ఇరిగేషన్, రెవెన్యూ, దేవాదాయ, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖల పరిధిలోని భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంత్రి లోకేశ్ ఈ కార్యక్రమాన్ని వేగంగా అమలు చేస్తున్నారు.

### 'మన్ కీ బాత్'లో ఉసిరిపై ప్రధాని ప్రశంసలు..
# ఆరోగ్యంతో పాటు ఆదాయానికి మార్గం!

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' తాజా ఎపిసోడ్‌లో భారతీయ సంప్రదాయ ఫలం ఉసిరిపై ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఉసిరికాయను ఒక 'సూపర్‌ఫుడ్'గా అభివర్ణించిన ఆయన, ఇది రుచికి రుచిని, ఆరోగ్యానికి ఆరోగ్యాన్ని అందిస్తుందని కొనియాడారు. కేవలం ఆరోగ్య ప్రయోజనాలకే పరిమితం కాకుండా, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల జీవనోపాధిని మెరుగుపరచడంలో ఉసిరి కీలక పాత్ర పోషిస్తోందని ఆయన వివరించారు. ఈ స్థానిక ఫలాన్ని ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థతో పాటు పౌష్టికాహార భద్రతను కూడా బలోపేతం చేయవచ్చని ప్రధాని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాను ప్రధాని మోదీ ఉదాహరణగా చూపించారు. ఈ ప్రాంతానికి ఉసిరితో శతాబ్దాల అనుబంధం ఉందని, ప్రస్తుతం 'ఒక జిల్లా - ఒక ఉత్పత్తి' (ఓడీఓపీ) పథకం కింద ఇక్కడి ఉసిరి పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. ప్రతాప్‌గఢ్‌లో దాదాపు 100 ఉసిరి ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయని, వీటిలో మహిళా స్వయం సహాయక సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ప్రశంసించారు. దేవ్‌గఢ్ కమాసీ గ్రామంలోని సావిత్రి పూలే స్వయం సహాయక బృందం ఉసిరితో క్యాండీ, మురబ్బా, జ్యూస్ వంటివి తయారు చేస్తోందని, వింధ్యవాసిని బృందం పచ్చళ్లు, జీర్ణశక్తిని పెంచే పొడులను ఉత్పత్తి చేస్తోందని మోదీ ఉదహరించారు. ప్రభుత్వ సహకారంతో యంత్రాలు, రుణాలు, మార్కెట్ సౌకర్యాలు అందుబాటులోకి రావడం వల్ల ఈ మహిళల ఆదాయం గణనీయంగా పెరిగిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఉసిరిలో ఉండే పోషక విలువల గురించి కూడా ప్రధాని మాట్లాడారు. నారింజ పండుతో పోలిస్తే ఉసిరిలో అనేక రెట్లు ఎక్కువ విటమిన్ సి ఉంటుందని శాస్త్రీయంగా నిరూపితమైందని గుర్తుచేశారు. విటమిన్ సి తో పాటు యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఇతర సూక్ష్మ పోషకాలు ఉసిరిలో పుష్కలంగా ఉంటాయన్నారు. దీనిని రోజూవారీ ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు, జీర్ణవ్యవస్థ పనితీరు మెరుగుపడుతుందని, చర్మం, జుట్టు ఆరోగ్యం కూడా బాగుంటుందని పేర్కొన్నారు. రక్తంలో చక్కెర స్థాయిలు, కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలోనూ ఉసిరి సహాయపడుతుందని ప్రధాని వివరించారు. మన ఇళ్లలో ఊరగాయలు, మురబ్బా, చ్యవన్‌ప్రాశ్ వంటి రూపాల్లో ఉసిరిని ఎప్పటినుంచో వాడుతున్నామని, ఈ సంప్రదాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ప్రధాని కోరారు. ఉసిరి వంటి స్థానిక సూపర్‌ఫుడ్‌లను ప్రోత్సహించడం 'ఓకల్ ఫర్ లోకల్' నినాదానికి నిజమైన స్ఫూర్తినిస్తుందని అన్నారు. తక్కువ ధరకే లభించే ఇలాంటి పోషకాహారం ద్వారా దేశంలో పోషకాహార లోపాన్ని సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని, తద్వారా ఆరోగ్యవంతమైన, స్వావలంబన కలిగిన భారతదేశాన్ని నిర్మించవచ్చని ప్రధాని మోదీ ఆకాంక్షించారు.

# ఆయుధాలు కొంటారా?.. జిన్‌పింగ్‌ను నేరుగా అడిగిన ట్రంప్!

ఢిల్లీ: 'అమెరికా ఆయుధాలు కొనుగోలు చేస్తారా?' అంటూ చైనా అధ్యక్షుడు జెన్‌పింగ్‌ను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నేరుగా అడిగేశారు. ఈ విషయాన్ని చైనాలో అమెరికా రాయబారి డేవిడ్ పెర్డ్యూ వెల్లడించారు. 'ఫాక్స్ న్యూస్ సండే' కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ విషయాన్ని బయటపెట్టారు. చైనా అధ్యక్షుడిని వాషింగ్టన్‌లో పర్యటించాల్సిందిగా ట్రంప్ ఆహ్వానించిన కొన్ని రోజులకే ఈ విషయం బయటకు రావడం గమనార్హం. ఈ విషయంపై పెర్డ్యూ మాట్లాడుతూ "అధ్యక్షుడు ట్రంప్ ఎప్పుడూ చెబుతుంటారు, మనం ప్రపంచవ్యాప్తంగా ఇతరులకు ఆయుధాలు అమ్ముతామని. ఒకసారి ఆయన చైనా అధ్యక్షుడిని, 'మీరు కొన్ని కొనాలనుకుంటున్నారా?' అని అడిగారు" అని వివరించారు. తైవాన్‌కు అమెరికా ఆయుధాలు అమ్మే విషయంపై చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తైవాన్‌కు 14 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాల ప్యాకేజీ ఆమోదం కోసం పెండింగ్‌లో ఉంది. గత డిసెంబర్‌లో కూడా ట్రంప్ 11.1 బిలియన్ డాలర్ల ఆయుధాలను తైవాన్‌కు అమ్మేందుకు అనుమతించారు. అయితే, అమెరికా చట్టం ప్రకారం చైనాకు ఆయుధాలు అమ్మడంపై పూర్తి నిషేధం ఉంది. ఈ నేపథ్యంలో వైట్ హౌస్, స్టేట్ డిపార్ట్‌మెంట్ వెంటనే స్పందించాయి. చైనాకు ఆయుధాలు అమ్మే ప్రణాళిక గానీ, అటువంటి ఆఫర్ గానీ ఏదీ లేదని స్పష్టం చేశాయి. మరోవైపు, తైవాన్ విషయంలో ట్రంప్ విధానంలో ఎలాంటి మార్పు లేదని, ఆయన వైఖరి బలంగా ఉందని పెర్డ్యూ పేర్కొన్నారు. అయితే ట్రంప్ ఆఫర్‌కు జిన్‌పింగ్ ఎలా స్పందించారన్న వివరాలను మాత్రం ఆయన వెల్లడించలేదు.

# చిత్తూరులో సంచరిస్తున్న ఏనుగులను అడవిలోకి మళ్లించాలి

అమరావతి: చిత్తూరు జిల్లాలోని పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజలను, రైతులను భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగుల గుంపును వెంటనే అడవిలోకి సురక్షితంగా మళ్లించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖల మంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం ముసలమడుగు శిబిరం నుంచి కుంకీ ఏనుగులను రంగంలోకి దించాలని స్పష్టమైన సూచనలు జారీ చేశారు. సోమవారం పడిపుట్లబైలు సమీపంలో ఏనుగుల సంచారంపై అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. గత 15 రోజులుగా 11 ఏనుగులతో కూడిన గుంపు, దాని నుంచి విడిపోయిన మరో రెండు ఏనుగులు పడిపుట్లబైలు పంచాయతీ పరిధిలోని పుండ్లవల్లపల్లి, నడింపల్లి, కొండకిందపల్లి గ్రామాల్లో సంచరిస్తున్నాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ ఏనుగులు వ్యవసాయ పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, ఒక ఏనుగుల గుంపు రహదారి దాటి మంగళంపేట బీట్‌లోకి ప్రవేశించగా, మరో రెండు ఏనుగులు చిత్తూరు వైపు కదులుతున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ ఏనుగుల సంచారం వల్ల పాకాల, పులిచెర్ల, చంద్రగిరి మండలాల ప్రజలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, మానవ-ఏనుగు ఘర్షణలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. "ఏనుగుల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అటవీ, పోలీసు, రెవెన్యూ, విద్యుత్ శాఖలు, హనుమాన్ బృందాలు సమన్వయంతో పనిచేయాలి. క్షేత్రస్థాయి బృందాలు నిరంతరం నిఘా ఉంచి, ప్రమాదం పొంచి ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఏనుగుల వల్ల పంట నష్టపోయిన రైతులకు తక్షణం పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి హాని కలగకుండా చూసుకుంటూనే, ఏనుగులను సురక్షితంగా తిరిగి అటవీ ప్రాంతంలోకి మళ్లించే ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల భద్రత, పంటల పరిరక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఉద్ఘాటించారు.

### బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివైతే..
# పోలీసుల పహారా ఎందుకు?

హైదరాబాద్: బహదూర్‌గూడ భూములు ప్రభుత్వానివే అయితే.. పోలీసుల పహారా ఎందుకని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. 420 హామీలు ఇచ్చి.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఆయన విమర్శించారు. రైతులకు పట్టాలు ఇస్తామని చెప్పి.. ఇప్పుడు భూములు తీసుకుంటున్నారని విమర్శించారు. రంగారెడ్డి జిల్లా బహదూర్‌గూడకు చెందిన రైతులతో తెలంగాణ భవన్‌లో ఆయన సమావేశమయ్యారు. బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టుకు భూములు కోల్పోయే రైతులతో మాట్లాడారు. "బహదూర్‌గూడ రైతుల సమస్య గతంలో కేసీఆర్ దృష్టికి తెచ్చిఉంటే.. 10 నిమిషాల్లో పరిష్కరించేవారు. ఇందిరమ్మ రాజ్యం అంటే.. పెద్దల భూములు ముట్టకుండా పేదల భూములు తీసుకోవడమా? బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టు పేరుతో పేదల భూములు కొల్లగొడితే ఊరుకునేది లేదు. ఈ పేదల తరఫున పోరాడేందుకు బీఆర్ఎస్ ఉంది. భూములు కొనడం.. అమ్మడమే.. రేవంత్‌రెడ్డికి తెలిసిన ఏకైక విద్య. ఫార్మాసిటీకి సేకరించిన భూములను రైతులకు తిరిగి ఇస్తామని గతంలో అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత.. ఫార్మాసిటీ భూములు తిరిగి ఎందుకు ఇవ్వలేదు?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కసరత్తు.. ఎమ్మెల్సీ స్థానాలు ఎవరికి?



హైదరాబాద్: తెలంగాణలో ఖాళీ కానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. వరంగల్-ఖమ్మం-నల్గొండ, హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలకు పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పీసీసీ చేపట్టింది. ఈ రెండు స్థానాల పదవీకాలం 2027 మార్చిలో ముగియనుంది. ఒక్కో స్థానానికి ముగ్గురు చొప్పున మొత్తం ఆరుగురు పేర్లతో పీసీసీ జాబితా సిద్ధం చేసినట్లు సమాచారం. ఈ జాబితాను పీసీసీ అధ్యక్షుడు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌కు పంపినట్లు తెలుస్తోంది. వరంగల్-ఖమ్మం-నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి ముగ్గురి పేర్లను ప్రతిపాదించగా.. అభ్యర్థి ఎంపిక బాధ్యతను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు అప్పగించినట్లు సమాచారం. అదే విధంగా హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ స్థానానికి అభ్యర్థి ఎంపిక బాధ్యతను మంత్రి దామోదర్ రాజనర్సింహకు అప్పగించినట్లు తెలుస్తోంది. అభ్యర్థుల ఎంపికలో ప్రధానంగా సామాజిక సమీకరణాలను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్లు సమాచారం. రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలతో పాటు త్వరలో ఖాళీ కానున్న గవర్నర్ కోటాలోని మూడు ఎమ్మెల్సీ స్థానాలను కూడా కలిపి సామాజిక సమీకరణాలను బ్యాలెన్స్ చేసేలా అభ్యర్థుల ఎంపిక చేపట్టనున్నట్లు తెలుస్తోంది. గవర్నర్ కోటా మూడు స్థానాల పదవీకాలాలు నవంబర్‌లో ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎలాంటి సామాజిక సమీకరణాలు ఉండాలన్న దానిపై కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల ఎంపికపై తీసుకునే నిర్ణయాన్ని బట్టి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థుల విషయంలోనూ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. సెప్టెంబర్ 29న ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానం కీలక సమావేశం నిర్వహించి అభ్యర్థులపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు సమాచారం. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే ఓటర్ల జాబితా పునఃసిద్ధీకరణ ప్రక్రియకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. నవంబర్ 6 వరకు ఫారం-18 ద్వారా దరఖాస్తులు స్వీకరించి, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటించనున్నారు. దీంతో అధిష్ఠానం తీసుకునే తుది నిర్ణయంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.

# అక్టోబరు 12 నుంచి శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాలు.. పూర్తి షెడ్యూల్ ఇదే!



తిరుపతి: కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువైన తిరుమల క్షేత్రంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది. అక్టోబరు 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఇందుకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు విడుదల చేశారు. ఇటీవలే టీటీడీ శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దసరా బ్రహ్మోత్సవాలకు సన్నద్ధమవుతోంది. చాంద్రమానం ప్రకారం ప్రతి మూడేళ్లకోసారి వచ్చే అధికమాసం కారణంగా ఈ ఏడాది స్వామివారికి రెండోసారి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే కన్యామాసంలో సాలకట్ల బ్రహ్మోత్సవాలు జరగగా, దసరా నవరాత్రులను పురస్కరించుకుని ఆశ్వయుజ మాసంలో నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయతీ. ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలకు ధ్వజారోహణం, పెద్ద రథం, ధ్వజావరోహణం ఉండవని టీటీడీ స్పష్టం చేసింది. ఉత్సవాల్లో భాగంగా స్వామివారు ప్రతిరోజూ ఉదయం, రాత్రి వేళల్లో వివిధ వాహనాలపై మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. అక్టోబరు 16న అత్యంత కీలకమైన గరుడ వాహన సేవ, అక్టోబరు 19న స్వర్ణరథం, అక్టోబరు 20న చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి.

సాధారణంగా ఉదయం వాహన సేవలు 8 నుంచి 10 గంటల వరకు, రాత్రి సేవలు 7 నుంచి 9 గంటల వరకు జరుగుతాయి. అయితే, గరుడ వాహన సేవ మాత్రం అక్టోబరు 16న సాయంత్రం 6:30 గంటల నుంచి రాత్రి 11:30 గంటల వరకు కన్నుల పండువగా జరగనుంది.

నవరాత్రి బ్రహ్మోత్సవాల వాహన సేవల పూర్తి షెడ్యూల్:

అక్టోబరు 11: అంకురార్పణం (రాత్రి 7 నుంచి 9 గంటల వరకు), అక్టోబరు 12: బంగారు తిరుచ్చి ఉత్సవం (ఉదయం 9 గంటలకు), పెద్దశేష వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 13: చిన్నశేష వాహనం (ఉదయం 8 గంటలకు), హంస వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 14: సింహ వాహనం (ఉదయం 8 గంటలకు), ముత్యపుపందిరి వాహనం (రాత్రి 7 గంటలకు),, అక్టోబరు 15: కల్పవృక్ష వాహనం (ఉదయం 8 గంటలకు), సర్వభూపాల వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 16: మోహినీ అవతారం (ఉదయం 8 గంటలకు), గరుడ వాహనం (సాయంత్రం 6:30 గంటలకు), అక్టోబరు 17: హనుమంత వాహనం (ఉదయం 8 గంటలకు), పుష్పక విమానం (సాయంత్రం 4 గంటలకు), గజ వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 18: సూర్యప్రభ వాహనం (ఉదయం 8 గంటలకు), చంద్రప్రభ వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 19: స్వర్ణరథం (ఉదయం 7 గంటలకు), అశ్వ వాహనం (రాత్రి 7 గంటలకు), అక్టోబరు 20: చక్రస్నానం (ఉదయం 6 గంటలకు), అక్టోబరు 20వ తేదీ ఉదయం జరిగే చక్రస్నానంతో ఈ నవరాత్రి బ్రహ్మోత్సవాలు పరిసమాప్తం కానున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

RNI NO: APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

# యువ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించాలి: కేటీఆర్

**టైమ్స్ బిజినెస్ అవార్డ్స్ హైదరాబాద్ 2026లో ప్రముఖుల సందేశం**




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులు, సంస్థలను సత్కరించే టైమ్స్ బిజినెస్ అవార్డ్స్ హైదరాబాద్ 2026 -- 12వ ఎడిషన్ అవార్డుల ప్రదానోత్సవం నగరంలోని నోవాటెల్‌లో ఘనంగా జరిగింది. పరిశ్రమలు, ఐటీ, ఆరోగ్య సంరక్షణ, విద్య, రియల్ ఎస్టేట్, తయారీ, సేవారంగం, సామాజిక సేవ తదితర రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సినీనటుడు నాగ చైతన్య, మాజీ క్రికెటర్ మిథాలీ రాజ్ చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ యువ పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు,ఎంఎస్ఎంఈలను ప్రోత్సహించడం నేటి ఆర్థిక వ్యవస్థకు ఎంతో అవసరమన్నారు.యువతఉద్యోగాలువెతుక్కునేవారిగా కాకుండా ఉద్యోగాలు కల్పించేవారిగా ఎదగడానికి స్టార్టప్‌లు దోహదపడతాయని పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత అత్యధిక మందికి ఉపాధి కల్పిస్తున్న రంగాల్లో ఎంఎస్ఎంఈలు కీలకమని, దేశ జీడీపీ, ఎగుమతుల్లో వాటి పాత్ర గణనీయంగా ఉందన్నారు. యువ పారిశ్రామికవేత్తలు సరికొత్త ఆలోచనలు, సాంకేతికతతో మార్కెట్లోకి రావాలని సూచించారు. మెరుగైన సమాజ నిర్మాణానికి వ్యాపార రంగంలో ఆవిష్కరణలు అవసరమని సినీనటుడు నాగ చైతన్య అన్నారు. కేవలం లాభాలకే పరిమితం కాకుండా సమాజం, పర్యావరణానికి మేలు చేసే వ్యాపారాలే భవిష్యత్తులో ప్రాధాన్యం పొందుతాయని పేర్కొన్నారు. తాను రెండేళ్లుగా పారిశ్రామికవేత్తగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నానని, కొత్త ఆలోచన లేదా ఉత్పత్తిని విజయవంతంగా మార్కెట్లోకి తీసుకెళ్లేందుకు ఇన్నోవేషన్ కీలకమని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కృషిచేస్తున్నవ్యక్తులు,సంస్థలనుగుర్తించిప్రోత్సహించడమే అవార్డుల ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ ప్రతినిధులు, వైద్యులు, విద్యావేత్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి.





రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్లు తప్పకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కల్వకుర్తి శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం టీపీసీసీ స్పోక్స్‌పర్సన్ గౌరీ సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా గ్రాడ్యుయేట్స్ కాంప్లెక్స్--2026 కార్యక్రమంలో అయన పాల్గొని గ్రాడ్యుయేట్లను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం హైదరాబాద్‌లోని తన నివాసంలో వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామస్థులు ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తమ గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని కోరుతూ వినతిపత్రాలను సమర్పించారు. గ్రామాల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వారు ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ అభ్యర్థి గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలని గ్రాడ్యుయేట్లను కోరారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలు ఆశామాజిక కాకుండా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## స్వర్గీయ దాసరి జంగమ్మకు కష్టపడే తత్వం, సేవాభావం ఎక్కువ

**తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**



**రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ):** స్వర్గీయ దాసరి జంగమ్మ కష్టపడే తత్వం, సేవా భావం, కుటుంబం పట్ల ఆమెకున్న అంకితభావం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం శివరాంపల్లిలోని ప్రజా భవన్ లో నిర్వహించిన జంగమ్మ దశదిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వర్గీయ దాసరి జంగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ దాసరి జంగమ్మ దశదినకర్మలో పాల్గొన్నారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. గుండె ధైర్యంతో ఉండాలని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఆమె కుటుంబం అభివృద్ధికి చేసిన సేవలు ఎనలేని గుర్తు చేశారు. తన పిల్లలను సత్ప్రవర్తనతో, ఉన్నతమైన విలువలతో పెంచి, మంచి కుటుంబ విలువలను వారికి అందించిన విధానాన్ని కొనియాడారు. జంగమ్మ గారు తన జీవితంలో పాటించిన క్రమశిక్షణ, నిజాయితీ, కష్టపడి పనిచేసే స్వభావం కుటుంబ సభ్యులకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు దాసరి రమేష్, దాసరి సత్యనారాయణ కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, మోహన్ రావు, పంబాల రాజు ఇతర బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్**




**గండిపేట్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్):** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ అన్నారు. సోమవారం నార్సింగి సర్కిల్ పరిధిలోని గండిపేట్ డివిజన్ ఖానాపూర్ గ్రామంలోని పల్లె దవాఖానలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సులభంగా రేషన్ సేవలు అందుతాయని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని ఆయన అన్నారు. అర్హులైన వారు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తలారి మల్లేష్ ముదిరాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రామేశ్వరం నరసింహ, మాజీ సర్పంచ్ మన్నే గండయ్య ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ గున్నాల అమరేందర్ రెడ్డి, ఫాక్స్ చైర్మన్ తోలు కట్టే కృష్ణ, గండిపేట్ డివిజన్ అధ్యక్షుడు మన్నే నరేందర్ ముదిరాజ్, రేషన్ షాప్ డీలర్ తెల్లాపురం దాస్, ఉపేందర్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేయండి

**నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్**



**గండిపేట్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్):** నార్సింగి సర్కిల్ పరిధిలో ప్రజల అవసరాలకు అనుగుణంగా చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, త్వరితగతిన ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణుగౌడ్ అధికారులను కోరారు. సోమవారం నార్సింగి సర్కిల్‌లో కొత్తగా ఏర్పాటు చేయనున్న పార్క్ స్థలం, క్యాటర్‌పిల్లర్ రోడ్డు, స్ట్రీట్ లైట్స్ పనులను జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్, డిప్యూటీ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఈఈ శిరీష, డీఈలు, ఏఈలతో కలిసి కోట వేణుగౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కోట వేణుగౌడ్ మాట్లాడుతూ.. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. చేపట్టిన పనులను నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. నార్సింగి సర్కిల్‌లో చేపట్టనున్న రాబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములై సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతు అయ్యో కాలిఫ్లవర్..

**" మార్కెట్లో రూ.3కే**

**కౌలు రైతు కంటతడి.. ట్రాక్టర్తో పంటను దున్నేసిన రైతు**





**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 28 :** కాలిఫ్లవర్ కూరగాయల సాగుపై ఎన్నో ఆశలు పెట్టుకుని పంట దిగుబడి కోసం రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతుకు తీరని నష్టం వాటిల్లడంతో పంట మొత్తాన్ని ట్రాక్టర్తో దున్నించిన సంఘటన ఆదిలాబాద్లో చోటు చేసుకుంది. గత ఏడాది కాలిఫ్లవర్ పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించి లాభాలు పొందిన రైతు ఈసారి అత్యాశకు పోయి తిరిగి పంట సాగు చేయగా మార్కెట్ లో కెజికి కేవలం రూ.3 దక్కడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతు పంట మొత్తాన్ని ట్రాక్టర్తో తొక్కేసిన వైనం జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్ లో వెలుగుచూసింది. కాలిఫ్లవర్ కూరగాయల సాగుపై ఎన్నో ఆశలు పెట్టుకుని పంట దిగుబడి కోసం రూ. లక్షల్లో పెట్టుబడి పెట్టిన రైతు కు తీరని నష్టం వాటిల్లడంతో పంట మొత్తాన్ని ట్రాక్టర్తో దున్నించిన సంఘటన ఆదిలాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. గత ఏడాది కాలిఫ్లవర్ పంటకు మార్కెట్లో గిట్టుబాటు ధర లభించి లాభాలు పొందిన రైతు ఈసారి అత్యాశకు పోయి తిరిగి పంట సాగు చేయగా మార్కెట్లో కెజి కికేవలం రూ. 3 దక్కడంతో అప్పుల ఊబిలో కూరుకు పోయిన రైతు పంట మొత్తాన్ని ట్రాక్టర్తో తొక్కేసిన వైనం ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలం మన్నూర్లో వెలుగుచూసింది. ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండలంమన్నూర్ గ్రామానికి చెందిన షేక్ రఫీక్ అనే రైతు రెండు ఎకరాల భూమిని కౌలుకు తీసు కుని స్వల్పకాలిక పంట దిగుబడి కోసం కాలిఫ్లవర్ సాగు చేశాడు. పంట ఎదు గుదల బాగానే ఉన్నప్పటికీ కాలిఫ్లవర్ ను కోసి మార్కెట్కు తరలించే సమయంలో ఒక్సారిగా మార్కెట్లో ధరలు దారుణంగా పడిపోయాయి. మార్కెట్ లో దళారులు కిలోకాలిఫ్లవర్కు కేవలం రూ. 3 మాత్రమే చెల్లిస్తా మని చెప్పడం తో వ్యయప్రయాసాలకోర్చి చెమటోడ్చి న కౌలు రైతు దిక్కు తోచని పరిస్థితిని ఎదుర్కోవాల్సి వచ్చింది. మార్కెట్ లో పంట దిగుబడి అమ్ము దామంటే గిట్టు బాటు వచ్చే పరిస్థితి లేకపోవడంతో, ఈ ధరతో పంట కోత కూలీలకు ఇచ్చేడబ్బులు, రవాణ రవాణాఛార్జీలు కూడా రావ ని భావించిన ఆ రైతు, తీవ్ర నిస్సహాయ స్థితిలో తన రెండు ఎకరాల పంటను ట్రాక్టర్తో దున్నేసి నేలమట్టంచేశాడు. పంట పెట్టుబడి పఖర్చులతో పాటు ఇంత కాలం చేసిన శ్రమకు కూడ గిట్టుబాటు రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. గత సం వత్సరం కాలీఫ్లవర్ పంటకు మార్కె ట్లో మంచి గిట్టుబాటు ధర లభించడం, పంట తెగుళ్ల లేక దిగుబడి కూడ బాగా వచ్చిందని రైతు రఫీక్ పేర్కొన్నాడు. అన్ని ఖర్చులు పోను ఎక రాకు సుమారు రూ. 1.50 లక్షల వరకు లాభం వచ్చిందని రఫీక్ తెలిపాడు. ఆ ఆశతోనే ఈసారి కూడా ఎకరాకు దాదా పురూ. 70,000 చొప్పున ఎట్టుబడి పెట్టి కలుపుకోత, ఇతర సస్యరక్షణ చర్యలు చేపట్టానని రైతు వాపోయాడు. అయితే పంట చేతికి వచ్చే సరికి మార్కెట్లో ధర లు దారుణంగా పడిపోవడం, ఆశించిన దిగుబడి రాకపోవడం, వచ్చిన కిలోమ ద్దతు ధర రూ. 3 కే పలుకడంతో వాహన చార్జీలు, ఇతర రవాణ కూలీ ఖర్చులుభరించలేక పంటమొత్తాన్ని ట్రాక్టర్తో తొక్కేసినేలమట్టం చేశానని, తనకు ఎకరాకు రూ.లక్ష50 వేల చొప్పున పంట నష్టం వాటిల్లిందని రఫీక్ కన్నీటి పర్యంతమ య్యారు. అంతేగాక పెట్టిన పెట్టుబడి మొత్తం చేతికి రాకపోగా కౌలు భారం ఎకరాకు చెల్లించాల్సిన రూ. 20వేలు కూడ తనకు భారంగా మారిందని రైతు వాపోయారు. కాలిఫ్లవర్ పంట సాగు కోసం అష్టకష్టాలుఓర్చి పెట్టుబడి పెట్టిన తనకు మాత్రం కూరగాయల సాగు తీరని నష్టాన్ని మిగిల్చిందని, ప్రభుత్వం ఎలాంటి అందించలేదని వాపోయాడు. మార్కెట్ ధరల హెచ్చుతగ్గుల వల్ల, మరో వైపు దళారుల బెడద వల్ల రాత్రింబవళ్లు పంటకు నూరు పెట్టి వ్యయ ప్రయాసాలకోర్చి పంట సాగుచేస్తే తనకు అప్పులభారమే మిగిలిందని, ఈ సంక్షోభం నుండి గట్టెక్కాలంటే ప్రభుత్వం ఆదుకోవాలని రైతు కోరాడు. కాలిఫ్లవర్ రైతు ట్రాక్టర్తో పంటను దున్నేసి అప్పుల భారంతో ఆవేదనవెళ్లగక్కిన తీరు ప్రతీ ఒక్కరిని కదిలించి వేసింది.

# శంషాబాద్ జిల్లా పార్టీ కార్యాలయంలో మంత్రి ఎమ్మెల్యే కేటీ రామారావు పాయింట్స్



**మహేశ్వరం, ( లోకల్ గైడ్ ):** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సరిగ్గా కరెంట్ రాదు...నీళ్లు పూర్తిస్థాయిలో వచ్చేది లేదు. బిల్డర్లు ఇన్వెస్టర్ల నుంచి 30% కమిషన్ తీసుకొని వాళ్ళని పిడించడం తప్పా కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి, ప్రజలకు చేసింది ఏమి లేదని బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కే టి ఆర్ విమర్శించారు. శంషాబాద్ లోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అయన విలేఖరులతో మాట్లాడారు. మనం అధికారంలోకి వచ్చి ఉంటే రాయదుర్గం నుంచి శంషాబాద్ వరకు ఎప్పుడో మెట్రో వచ్చి ఉండేదన్నారు. బుద్వేల్ ,నార్సింగ్ ,పుప్పాలగూడ ,నానకరామ్ గూడా ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్య తగ్గేదన్నారు. నార్సింగ్, పుప్పాలగూడ, శంషాబాద్ లో మూడు మెట్రో స్టేషన్లు పెట్టాం. ఇక్కడ ప్రాంత ప్రజలతో పాటు ప్రతి ఒక్కరికి మెట్రో యాక్సిస్ చేసి ట్రాఫిక్ కష్టం తగ్గించే అవకాశం ఉండేదని తెలిపారు. ఇక్కడి నుంచి చుట్టుపక్కల వాళ్ళు హైటెక్ సిటీ వెళ్లి పని చేసుకోవడానికి సులభంగా అవుతుండేదని ట్రాఫిక్ కష్టాలు తగ్గుతుండేదాని స్పష్టం చేశారు. టెండర్ పూర్తిచేసి పనులు చేసే నెల రోజులకే ప్రభుత్వం పోవడంతో ఆలస్యమైందన్నారు. ఈ ముఖ్యమంత్రికి భూములు అమ్మడం తప్ప అభివృద్ధి చేసే ఆలోచన లేదని విమర్శించారు. 32 ఎస్టీపీలు కట్టిన అవి నిర్మాణం చేయలేని చేతగాని ప్రభుత్వమని మండిపడ్డారు. గండిపేట నుండి నాగోల్ వరకు ఎస్ టి పి లు వాడకంలోకి వస్తే చుక్క నీరు కూడా మురికలకు వెళ్ళేది లేకుంట ప్రణాళిక చేసామన్నారు. మరీ ఈ ముఖ్యమంత్రి మూసిలోని ఇల్లు కూలుస్తాం అని పేదల ఇల్లు కూల్చే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. ఎస్టిపిలు పూర్తిచేసే ఆలోచన 32 ఎస్టీపీలు కట్టిన అవి నిర్మాణం చేయలేకపోయారన్నారు. అధికారం లేక పోయినా ప్రజల్లో కేసీఆర్ పై అనురాగం మమ్మకారం అట్లనే ఉందన్నారు. ఈరోజు ప్రతి అడుగుల్లో కేసీఆర్ ని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారన్నారు. నల్ల నీళ్లు రాకపోతే కరెంటు లేకపోతే ప్రతి ఒక్కరూ గుర్తు చేసుకుంటున్నారు బిల్డర్లు పారిశ్రామికవేత్తల తోలు వలచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. హైడ్రాకు వివేక్ వెంకట్ స్వామి, పట్నం మహేందర్రెడ్డి, పొంగులేటి, అనుముల తిరుపతిరెడ్డి, వాళ్ల ఫామ్ హౌస్ లు కనిపియ్యవు కానీ గరీబోళ్ల ఇళ్ళు మాత్రం కనిపిస్తున్నాయని విమర్శించారు. అంబేద్కర్ రాజ్యాంగం నడవడం లేదు, అనుముల రేవంత్ రెడ్డి రాజ్యాంగం నడుస్తుందన్నారు. మూడు సంవత్సరాలు అయితుంది హైదరాబాదుకి ఒక ఇటుక పెట్టింది లేదు ఈ ముఖ్యమంత్రి. హైదరాబాద్ లో కనీసం దోమలను నివారించలేని కొట్టే ఈయన మాత్రం ఫ్యూచర్ సిటీ కడుతడంట అని ఏద్దేవా చేశారు. బి ఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఫ్యూచర్ సిటీ రద్దు చేసి హైదరాబాద్ ఫార్మసిటీకి మాత్రమే ప్రాధాన్యతనిస్తామన్నారు. నేను ఇన్వెస్టర్లు పెట్టే వారికి కూడా ముఖ్య సలహా ఇస్తున్నా రాబోయేది బీఆర్ఎస్ పార్టీఏ అక్కడ ఉండేది ఫార్మాసిటీ మాత్రమేనని గుర్తు పెట్టుకోవాలన్నారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే కి ఏమి తక్కువ అని పార్టీ మారాడు, గాన్స్ మియా గూడా, సుల్తాన్పూర్ భూముల కోసమే కదా. వచ్చేది బీఆర్ఎస్ పార్టీఏ ఎవరేమి చేసినా ఎవరిని వదిలిపెట్టేది లేదన్నారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటర్ని ఎన్రోల్ చేసుకోవాలని సూచించారు. డిగ్రీ సర్టిఫికెట్ ఉంటేనే ఓటరు ఎన్రోల్ అవుతుంది పెద్దపెద్ద నాయకులు కూడా డిగ్రీ సర్టిఫికెట్ లేకుండా గ్రాడ్యుయేట్లని చెప్పుకుంటున్నారన్నారు. మీరు కూడా 8 సంవత్సరాల డిగ్రీ చేశారని ముఖ్యమంత్రి లాగా అనుకుంటారా. ప్రతి ఒక్కరు గ్రాడ్యుయేట్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో రాజేంద్రనగర్ లో ఎక్కువ శాతం ఓటర్ నమోదు ప్రక్రియ ఎన్రోల్మెంట్ చేయాలని సూచించారు. పోలీసులు శాంతి భద్రతలు పర్యవేక్షించాలి తప్పా తెలంగాణలో పోలీసులు కాంగ్రెస్ ప్రభుత్వంలో డీజే లు బంద్ చేసి కొడుతున్నారు. డీజే బంద్ చేసిన యువకులు మాత్రం వారిపై దాడి చేసిన దేక్ లేహింగే అని పాటలు పెడుతూ టిఆర్ఎస్ పై అభిమానం చాటు కోవడం దేనికి సాంకేతమో అర్థం చేసుకోవాలన్నారు.

## అప్పాయిగూడెం అభివృద్ధికి దండు ప్రవీణ్ పక్కా ప్లాన్

**జీపీ మ్యాప్, వనరుల మ్యాప్‌తో గ్రామాభివృద్ధికి కార్యాచరణ..**

**ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన**







**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్) :** సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనుల ప్రణాళిక, జీపీ మ్యాప్--వనరుల మ్యాప్ రూపకల్పనతో పాటు ఒక్కసారి వినియోగించే ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామ అవసరాలకు అనుగుణంగా గుర్తించి, ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళిక రూపొందించుకోవాల్సిన అంశాలను వివరించారు. రహదారులు, నీటి వనరులు, సాగుభూములు, ప్రభుత్వ ఆస్తులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు తదితర వనరులను గుర్తించి మ్యాప్‌లో నమోదు చేయడం ద్వారా గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో రూపొందించుకోవచ్చని తెలిపారు. గ్రామంలోని నీటి వనరులు, రహదారులు, ప్రభుత్వ స్థలాలు, సమస్యాత్మక ప్రాంతాలు, ఇతర వనరుల వివరాలను ప్రజలు తెలియజేసి జీపీ మ్యాప్, వనరుల మ్యాప్ రూపకల్పనలో చురుకుగా భాగస్వాములు కావాలని కోరారు. అదేవిధంగా ఒక్కసారి ఉపయోగించి పడేసే ప్లాస్టిక్ వల్ల పర్యావరణం, పారిశుద్ధ్యానికి కలిగే నష్టాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పునర్వినియోగ వస్తువులను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దండు ప్రవీణ్, కార్యదర్శి కృష్ణవేణి, ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, బీఎఫ్‌టీ వసంత్, ఎఫ్‌ఏ సాయమ్మ, మేట్ అజ్మీరా సురేష్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి రైతు కచ్చితంగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి .

**- ఏ.ఈ.ఓ పూనెం ప్రసన్న. .వాజేడు,**



లోకల్ గైడ్ ప్రతినిధి :- ములుగు జిల్లా వాజేడు మండలం టేకులగూడెం గ్రామపంచాయతీ లో శ్రీ పార్మర్ రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.ఈ. ఓ పూనెం ప్రసన్న మాట్లాడుతూ భూమికి సంబందించిన పట్టా పాస్ పుస్తకం కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలని అన్నారు,దీని ద్వారానే ఎరువులు విక్రయలు,పంట కొనుగోలు పి.ఎం కిషాన్ మొదలగు పథకాలకు దీని ద్వారానే జరుగుతాయాని ఈ సందర్భంగా వారు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమం లో ఎ.ఈ.ఓ పూనెం ప్రసన్న,రైతులు వాసం అనందరావు,గట్టుపల్లి లక్ష్మన్ రావు,కుర్సం సదానందం,తదితర రైతులు పాల్గొన్నారు..

## డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన






**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** " నషాముక్తుభారత్ ' కార్యక్రమంలో భాగంగా కే పి ఎం జూనియర్ కాలేజ్ , ఒకేషనల్ జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాహుల్ విద్యార్థులను ఉద్దేశించి డ్రగ్స్ వాడటం వలన కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక నష్టాలను తెలియజేశారు. మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విజయ్ కుమార్ డ్రగ్స్ , ఇతర మత్తు పదార్థాలు తీసుకోకుండా వాటికి దూరంగా ఉండటానికి తగిన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ పద్మ జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ జమీర్, డి .ఎం .ఓ. డాక్టర్ నగేష్, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర, లింగారెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

## సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ ఆలయ నిర్మాణానికి ప్రభుత్వ భూమి కేటాయించాలి




**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్.కొత్తగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని దానవాయిపేట గ్రామస్తులు తమ సమస్యపై అధికారులకు వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో కొలువై ఉన్న వనదేవతలు శ్రీ సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతలకు సుమారు 20 ఏళ్లుగా ప్రతి రెండేళ్లకోసారి జాతర నిర్వహిస్తున్నామని గ్రామస్తులు తెలిపారు. జాతరకు మారుమూల ప్రాంతాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారని, ప్రస్తుతం ఉన్న స్థలం సరిపోవడం లేదని పేర్కొన్నారు. గిరిజన సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను గౌరవిస్తూ భవిష్యత్తులో జాతరను మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆర్.కొత్తగూడెం పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమిని సమ్మక్క--సారలమ్మ, నాగులమ్మ దేవతల గద్దెలు, ఆలయ నిర్మాణానికి కేటాయించాలని కోరారు. ఈ మేరకు చర్ల మండల రెవెన్యూ అధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ప్రజావాణి అధికారులకు వినతిపత్రం అందజేశారు. అధికారులు ప్రభుత్వ భూమిని పరిశీలించి, ఆలయ నిర్మాణానికి అనుకూలమైన స్థలాన్ని కేటాయించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. గ్రామస్తులకు మద్దతుగా ఆర్.కొత్తగూడెం సర్పంచ్ తుర్రం రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో దానవాయిపేట రూంజా రాజా, వార్డు సభ్యురాలు కణితి రజిని, కారం మహి, పాయం ప్రియ, నూప లక్ష్మి, నూప గంగమ్మ, కుంజ జోగమ్మ, కారం గంగమ్మ, రూప రాజమ్మ, పోడియం అక్కమ్మ, కొరస నాగమణి, సోయం ముత్యాల అక్క, సవలం సావిత్రి, మల్లం సుశీల, నాగమణి, సమ్మక్క, శ్యామల, కాక లక్ష్మి, నరసమ్మ, నూపా రమ్య, కారం కావ్య, ఇర్ప అన్నపూర్ణ, రమాదేవి, పాయం గీత, నూపా సీతారామయ్య, నాగేశ్వరావు, కారం లక్ష్మణ్తో పాటు దానవాయిపేట గ్రామ మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: శంకమల్ల రంగారెడ్డి




## ఖతార్‌లో చిక్కుకున్న నిర్మల్ వాసులను స్వదేశానికి రప్పించేందుకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి చొరవ

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 28 (నిర్మల్)** : నిర్మల్: ఖతార్‌లో పోలీసు కస్టడీలో ఉన్న నిర్మల్ జిల్లాకు చెందిన ఇద్దరు వలస కార్మికులను సురక్షితంగా భారతదేశానికి రప్పించేందుకు బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు చొరవ తీసుకున్నారు. ధిలావర్‌పూర్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన కుంచపు గణేష్, సోన్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన దేశభోయి సంపత్ ఖతార్‌లో పోలీసుల కస్టడీలో ఉన్న విషయం ఎమ్మెల్యే గారి దృష్టికి రావడంతో, వారి విడుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. ఎమ్మెల్యే గారి విజ్ఞప్తితో ఈ విషయంపై తెలంగాణ ప్రభుత్వం స్పందించి, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ, దోహాలోని భారత రాయబార కార్యాలయం, నిర్మల్ జిల్లా అధికారులతో సమన్వయం చేస్తూ, వారికి న్యాయ సహాయం అందించి, వీలైనంత త్వరగా సురక్షితంగా స్వదేశానికి తీసుకురావడానికి చర్యలు చేపట్టింది.బాధిత కుటుంబాలకు అండగా నిలిచి, ఇద్దరు కార్మికులు సురక్షితంగా స్వదేశానికి చేరే వరకు ఈ అంశాన్ని సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తామని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు తెలిపారు.

## మట్టి తవ్వకాలపై విచారణకు డిమాండ్

సర్వే నంబర్ 548లో తవ్వకాలు, మట్టి తరలింపుపై ఫిర్యాదు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్):** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 548లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు చేపట్టి తరలించినట్లు ఆరోపిస్తూ వాసిరెడ్డి సంపత్‌కుమార్ సోమవారం తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లుకు జరిగిన గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. గోదాముల నిర్మాణం కోసం స్థలం కేటాయించినప్పటికీ సంబంధిత రెవెన్యూ, మైనింగ్ శాఖల నుంచి అవసరమైన అనుమతులు పొందకుండానే మట్టి తవ్వకాలు చేపట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నంబర్ 548లో పెద్ద మొత్తంలో మట్టి తవ్వి బయటకు తరలించినట్లు ఆరోపిస్తూ, దీనిపై అధికారులు స్థల పరిశీలన చేసి వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. ఇప్పటివరకు తవ్వి తరలించిన మట్టి పరిమాణాన్ని కొలతలు వేసి నిర్ధారించాలని, తవ్వాల్సిన మట్టి పరిమాణాన్ని లెక్కించి నిబంధనల మేరకు రుసుము వసూలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 1996 జీవో, 107 నిబంధనల ప్రకారం అనుమతులు, తవ్వకాల వివరాలను పరిశీలించాలని కోరారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వానికి నష్టం వాటిల్లి ఉంటే సంబంధిత మొత్తాన్ని రికవరీ చేయాలని సంపత్‌కుమార్ కోరారు.

## హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



**ఖమ్మం: లోకల్ గైడ్ :** వివిధ పోలీస్ స్టేషన్ లలో కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి హెడ్ కానిస్టేబుల్ గా ఉద్యోగున్నతి పొందిన 2000 బ్యాచ్ చెందిన 13 మంది పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలిపారు. పదోన్నతి పొందిన వారిని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. మహబూబాబాద్ జిల్లా కు ఆరుగురు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఏడుగురు బదిలీపై వెళ్ళనున్నారు. ఉద్యోగున్నతి పొందిన వారిలో టి.శ్రీనివాసరావు కె శ్రీనివాస్ ఎం. రవి కుమార్ కె. ముత్తయ్య టి.వడ్డే కిషోర్ ఎన్ కరుణాకర్ రావు ఎం. నవజీవన్ కుమార్ డి. సుశీల్ కుమార్ డి.ఆలు డి.శ్రీనివాసరావుజి. రవి కుమార్ ఎం. సీతారామ రాజు జె.సర్ధార్ సింగ్

## ఏఐ-ఆధారిత ఫార్మకోవిజిలెన్స్ పై శిక్షణ..

## మొబైల్ రోబోట్లపై ప్రాక్టికల్ వర్క్‌షాప్

-ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో గీతం ఫార్మసీ,

ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి



**పటాన్ చేరు, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ (ప్రతినిధి కృష్ణ):** గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ, స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ విద్యార్థులకు రెండు వేర్వేరు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించింది. ఫార్మాస్యూటికల్ భద్రత, నియంత్రణ వ్యవహారాలు, నియమపాలనలో ఏఐ అనువర్తనాలపై మేక్‌ఇంటర్న్, ఇ-సెల్, ఐఐటీ హైదరాబాద్ నిపుణులతో గీతం ఫార్మసీ విద్యార్థులకు సెప్టెంబర్ 28 నుంచి 30 వరకు మూడు రోజుల శిక్షణ జరుగుతోంది. ఫార్మకోవిజిలెన్స్, ఫార్మాస్యూటికల్ క్వాలిటీ సిస్టమ్స్, రెగ్యులేటరీ సైన్స్ నిపుణులు మహమ్మద్ హాషీమ్ ప్రధాన శిక్షకుడిగా ఉన్నారు. 'ఏఐ-ఆధారిత ఫార్మకోవిజిలెన్స్, వాస్తవ ప్రపంచ ఔషధ భద్రతా విశ్లేషణలు, 'ప్రపంచ నియంత్రణ నిఘా, ఏఐ-ఆధారిత నియమపాలన' అంశాలపై ఆచరణాత్మక అవగాహన కల్పిస్తున్నారు. అదేవిధంగా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో స్వయం ప్రతిపత్తి గల మొబైల్ రోబోట్లపై రెండు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా జరిగింది. సుమారు 70 మంది విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్ ప్రదర్శనలు, ప్రశ్న-జవాబు సెషన్ల ద్వారా రోబోటిక్స్, ఆటోమేషన్ పై అవగాహన పెంచుకున్నారు. ఈ కార్యశాలను గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, మెకానికల్ విభాగాధిపతి డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ పర్యవేక్షణలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎ. కిరణ్ కుమార్ సమన్వయం చేశారు.

## మదీనాగూడ డివిజన్ లో బిజెపి సమావేశం..

## నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

ఇంజనీర్స్ ఎంక్లేవ్, చందానగర్ లో అత్యంత వైభవంగా కార్యక్రమం



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మదీనాగూడ డివిజన్ లో నూతన అధ్యక్షుడి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఇంజనీర్స్ ఎంక్లేవ్, చందానగర్ లో అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ఎస్.అజిత్ కుమార్, రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శి మహిపాల్ రెడ్డి విచ్చేశారు. వారి సమక్షంలో నూతన అధ్యక్షులుగా వై.రాజు యాదవ్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. అజిత్ కుమార్ మాట్లాడుతూ..పార్టీలో వ్యక్తుల కోసం కాకుండా పార్టీ కోసం, పార్టీ సంస్థాగత నిర్మాణం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కార్యదర్శి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పార్టీలో క్రమశిక్షణను పాటిస్తూ వ్యవస్థను నడపాలని, నూతన చేరికలను ప్రోత్సహించాలని కోరారు. నూతన బాధ్యతలు స్వీకరించిన అధ్యక్షులు రాజు యాదవ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అంకితభావంతో అందరినీ కలుపుకుని పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హఫీజ్ పేట్ డివిజన్ ప్రెసిడెంట్ జితేందర్, మాజీ కౌన్సిలర్ రమణయ్య, దేవానంద్, కిసాన్ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నర్సింహారావు, రిటైర్డ్ డిప్యూటీ ఎంఆర్ఓ సత్యనారాయణ రాజు, సురేష్ కుర్మా, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాత్రో, పవన్ కుమార్, రాజు ముదిరాజ్, అమరేందర్ రెడ్డి, మొగులప్ప, నర్సింహ యాదవ్, రామ్మోహన్, చెన్నకేశవ, శ్రీకాంత్, సాయి నాయక్, సుబ్బారెడ్డి, రామిరెడ్డి, దేవేందర్ రావు, శేఖర్ ముదిరాజ్, అశోక్, రాంచంద్ర, కిష్టయ్య, గీతారాణి, హేమారెడ్డి, రాణి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఎస్ఐఆర్ అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా




**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 28** : ఎస్ఐఆర్ అవకతవకలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహా ధర్నా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి భారీ ర్యాలీ పెద్ద సంఖ్యలో కలెక్టరేట్ వద్ద బైఠాయింపు ఈసీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దిష్టిబొమ్మ దహనానికి యత్నం అడ్డుకున్న పోలీసులు నాయకులకు పోలీసులకు మధ్య తోపులాట కాసేపు ఉద్రిక్త పరిస్థితి తోపులాటలో కంది శ్రీనివాస రెడ్డి మణికట్టుపై స్వల్ప గాయాలు ఆదిలాబాద్ :కేంద్ర ప్రభుత్వానికి చీఫ్ ఎలక్షన్ కమీషనర్ తొత్తుగా వ్యవహరిస్తున్నారని ఆయనను వెంటనే బాధ్యతలనుండి తొలించాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి , డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ డిమాండ్ చేసారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవకలపై సోమవారం భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. డీసీసీ కార్యాలయం నుండి ప్లకార్డులు పార్టీ జెండాలు పట్టుకొని భారీ ర్యాలీగా తరలివచ్చారు.కలెక్టర్ కార్యాలయ గేట్ ఎదురుగా బైఠాయించి మోదీ , సీఈసీ జ్ఞానేష్ కుమార్ , కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని ,ఓట్ చోర్ గద్దీ ఛోడ్ మోదీ డౌన్ డౌన్ అంటూ అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా చేపట్టిన ధర్నాలో కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పాలన నాజీ లను హిట్లర్ పాలనను గుర్తుకు తెస్తుందన్నారు. రాజ్యాంగం ప్రకారం ముగ్గురు కమీషనర్లకు సమన హక్కులు ఉన్నా మిగిలిన ఎలక్షన్ కమీషనర్ల సూచనలు పాటించకుండా కేంద్రం అండతో ఈసీ ఒక నియంతలా వ్యవహరిస్తున్నారని మోదీకి తొత్తుగా మారారని ఆరోపించారు.ఎస్ఐఆర్ తో ఓట్లు తొలగించే కుట్ర చేస్తున్నారని విమర్శించారు.భారత దేశ చరిత్రలో మొట్టమొదటి సారిగా దేశవ్యాప్తంగా 13కోట్ల 50లక్షల ఓట్లను కుట్రపూరితంగా తొలగించేందుకు చూస్తున్నారన్నారు. ఆయనను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేసారు. ఎస్ఐఆర్ రెండో విడతలో నోటీసుల పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఓటరు జాబితాలో చిన్న పొరపాటుకు కూడా నోటీసులు పంపించి ఓటర్లను ఆందోళనకు గురయ్యేలా చేస్తున్నారని అన్నారు. ఈ దేశంలోనే ఈ మట్టిలోనే పుట్టిన భారతీయులను ఈ దేశ పౌరులుగా నిరూపించుకోమని చెప్పడం 13కోట్ల 50లక్షల భారతీయ పౌరులను అవమానించడమేనన్నారు. ఈ ఓట్లను కాపాడుకోవడం కోసం మనమంతా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ నిరంకుశ ప్రభుత్వనికి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. వెంటనే కేంద్ర ప్రధాన ఎన్నికల కమీషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని లేదా ఆయనను తొలగించాలని డిమాండ్ చేసారు. అంతవరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేసారు. డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్ మాట్లాడుతూ..ఎన్నికల సంఘం విశ్వసనీయతను కాపాడేందుకు ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత, జవాబుదారీతనం, ఓటర్ల హక్కుల పరిరక్షణకు ఎన్నికల సంఘం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓటర్ల పేర్ల తొలగింపు పునరుద్ధరణ విధానంపై స్వతంత్ర సమీక్ష నిర్వహించాలని కోరారు.అనంతరం ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులు, కాంగ్రెస్ శ్రేణులకు మధ్య కొంతసేపు తోపులాట చోటుచేసుకుంది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ తోపులాటలో కంది శ్రీనివాస రెడ్డి మణికట్టు పై స్వల్ప గాయాలయ్యాయి.వెంటనే ఆయన ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేయించుకున్నారు. అంతకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌక్ , గాంధీ చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ , గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. సీఈసీని తొలగించాలని విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ , మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ , నాయకులు గంద్రత్ సుజాత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజర్ పాషా ,ఆదిలాబాద్ బోథ్, జైనథ్ , ఇచ్చోడ మార్కెట్ చైర్మన్లు శ్రీకాంత్ రెడ్డి , మల్లెపూల సత్యనారాయణ,అశోక్ రెడ్డి, కొమరం సత్యవతి కోటేష్ , ఆత్మకమిటీ చైర్మన్లు గిమ్మ సంతోష్,రాజు యాదవ్, ఆసిఫ్ ఖాన్, పరమేశ్వర్, సేద్మకి ఆనంద్ రావు, అన్నపూర్ణ కపిల్ , మోతి రామ్ షాహిద్ , బూరుగుల మల్లేష్ , రూపేష్ రెడ్డి , పోతా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, జిల్లా జనరల్ సెక్రెటరీలు , సెక్రటరీలు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్లు,టౌన్ కాంగ్రెస్ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్ యూఐ , సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ రద్దు చేసి భూములు తిరిగి ఇవ్వాలి

ప్రజాభవన్‌ను ముట్టడించిన యాచారం ఫార్మా రైతులు





**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్28( లోకల్ గైడ్ ) :** యాచారం ప్రాంతంలో ప్రతిపాదించిన ఫార్మాసిటీని రద్దు చేసి, ప్రభుత్వం సేకరించిన తమ భూములను తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ యాచారం మండలానికి చెందిన ఫార్మా రైతులు సోమవారం ప్రజాభవన్‌ను ముట్టడించారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని, జీవో నంబర్ 31ను అమలు చేసి భూములను రైతులకు తిరిగి అప్పగించాలని వారు కోరారు. తమ సమస్యను పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని రైతులు స్పష్టం చేశారు. ప్రజాభవన్ వద్ద రైతుల ఆందోళనతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

## కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా ఎల్లో కలర్ డే వేడుకలు

ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు







**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** స్థానిక కృష్ణవేణి పాఠశాల భాగ్యనగర్ కాలనీ లో విద్యార్థుల మానసిక వికాసం, రంగుల పట్ల అవగాహన పెంపొందించే ఉద్దేశంతో 'పసుపు రంగు దినోత్సవం' వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణమంతా పసుపు శోభతో ఎంతో అందంగా ముస్తాబైంది.చిన్నారులు ప్రీ ప్రైమరీ తరగతుల విద్యార్థులందరూ పసుపు రంగు దుస్తులు ధరించి ఉత్సాహంగా పాఠశాలకు హాజరయ్యారు. విద్యార్థులు తమ ఇళ్ల నుండి పసుపు రంగులో ఉండే పండ్లు,సన్ ఫ్లవర్ పువ్వులు మరియు వివిధ రకాల ఆటవస్తువులను తీసుకువచ్చి ప్రదర్శించారు. ఉపాధ్యాయులు పసుపు రంగు యొక్క ప్రాముఖ్యతను, అది ప్రతిబింబించే సంతోషాన్ని, ఉత్సాహాన్ని మరియు జ్ఞానాన్ని విద్యార్థులకు కథలు, పాటల రూపంలో వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్ సుల్తానా మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే పిల్లలకు రంగులను గుర్తించే సామర్థ్యాన్ని మరియు వాటి వెనుక ఉన్న ప్రకృతి ప్రాధాన్యతను నేర్పించడం కోసమే ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి ఈ వేడుక ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భగత్ సింగ్ 119వ జయంతి

## వేడుకల్లో పాల్గొన్న అందె బాబన్న, రఘునాథ్ యాదవ్

దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగం చిరస్మరణీయం

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం

యువత దేశ సేవలో భాగస్వాములు కావాలి: అందె బాబన్న



**( లోకల్ గైడ్ షాద్ నగర్ ) :** షాద్‌నగర్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు భగత్ సింగ్ జయంతి వేడుకలను 22వ వార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ బీజేపీ నాయకుడు అందె బాబన్న, బీఆర్ఎస్ కౌన్సిలర్ రఘునాథ్ యాదవ్ పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా అందె బాబన్న మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం భగత్ సింగ్ చేసిన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని అన్నారు. చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ దేశభక్తి, ధైర్యసాహసాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు యువత దేశ సేవలో భాగస్వాములు కావాలని, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని అందె బాబన్న కోరారు.ఈ కార్యక్రమంలో బాస రాజేందర్, శ్రీనివాస్, ఎన్ రవి, వి. శ్రీనివాస్, అష్రఫ్ పాల్గొని భగత్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ఇసాకబావిలో శ్రీ సాయి సంతోష్ నగర్ వెల్ఫేర్ సొసైటీ నూతన కార్యవర్గం ఏర్పాటు

-సర్వే నెంబర్ 883 కాలనీ అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తామన్న నూతన కమిటీ




**అమీన్ పూర్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** ఇసాకబావి సర్వే నంబర్ 883 లోని శ్రీ సాయి సంతోష్ నగర్ వెల్ఫేర్ సొసైటీకి నూతన కార్యవర్గం ఏర్పడింది. సొసైటీలో ప్లాట్లు కలిగిన సభ్యుల సంక్షేమం, కాలనీ సమగ్ర అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, సభ్యుల ఉమ్మడి హక్కులు, ప్రయోజనాల పరిరక్షణే లక్ష్యంగా సొసైటీ పనిచేస్తోంది. సభ్యుల ఏకాభిప్రాయం, సహకారంతో ఏర్పడిన నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా కోట సతీష్, ఉపాధ్యక్షుడిగా నాగ మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా ఎ.ప్రభాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా వి.అశోక్, కోశాధికారిగా ఎం. సూర్యరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గం మాట్లాడుతూ..సొసైటీ సభ్యులందరినీ కలుపుకొని కాలనీ అభివృద్ధికి అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తామని తెలిపింది. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సౌకర్యాలు, పారిశుధ్యం, భద్రత, తాగునీటి వసతులు, పచ్చదనం పెంపుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొంది. ప్లాట్ యజమానులు ఎదుర్కొంటున్న ఉమ్మడి సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపింది. సొసైటీ అభివృద్ధి ప్రతి సభ్యుడి భాగస్వామ్యం, సహకారంతోనే సాధ్యమని, పారదర్శకత, ఐక్యత, పరస్పర విశ్వాసం, సమిష్టి కృషిని ప్రధాన సూత్రాలుగా తీసుకుని శ్రీ సాయి సంతోష్ నగర్ ను ఆదర్శవంతమైన, సక్రమంగా అభివృద్ధి చెందిన కాలనీగా తీర్చిదిద్దుతామని నూతన కార్యవర్గ సభ్యులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్పీ అధ్యక్షులు దర్గా వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరు..

కొందుర్గ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక వైద్యుల ఏర్పాటుకు.. ..

ప్రజా వానిలో పిర్యాదు చేసిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు.



**లోకల్ గైడ్ న్యూస్ 28 కొందుర్గ్ :** కొందుర్గ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనీ ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు స్పెషలిస్టు డాక్టర్లను నియమించి అత్యవసర సేవలు అందుబాటులో ఉంచాలని ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని రెండు మండలాలకు ఒకే ఒక ఆరోగ్య కేంద్రం ఉన్నందున ఇంచుమించుగా జనాభా 75000 పై చిలుకు వరకు జనాభా ఉండడం వలన అత్యవసర సేవలు అందక షాద్ నగర్ పెద్ద ఆసుపత్రి వెళ్ళే దారిలో ట్రాఫిక్ సమస్యతో యాక్సిడెంట్,ఆత్మహత్య ప్రయత్నం వంటి వాటి బారిన పడి ఎంతమంది ప్రాణాలు కోల్పోయారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు స్పెషలిస్ట్ వైద్యులు లేకపోవడం వలన ఆరోగ్య సమస్యలు పరిష్కారం దొరకక ఇబ్బంది పడుతున్నారు. కావున అన్ని రకాల స్పెషలిస్ట్ వైద్యులను, అత్యవసర సేవలు అందుబాటులోకి తేవాలని ప్రజా వానిలో మండల అధికారులైనా,తహసిల్దార్ ,మీర్ అజమ్ అలీ,యం.పి.డి.ఓ శ్రీరామ్,లకు, కొందుర్గ్ మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు దర్గా వెంకటేష్ కార్యదర్శి కాశ యాదయ్యపిర్యాదు చేశారు..

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్, బీజేపీ వార్డు సభ్యులువేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ కండువా



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** నార్కెట్‌పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యుడు దాసరి సైదులు, బీజేపీ వార్డు సభ్యుడు ఓరుగంటి వేణు తమ పార్టీలకు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో వారు కాంగ్రెస్‌లో చేరగా, ఎమ్మెల్యే వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు కాంగ్రెస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని సూచించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంతో పాటు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



## దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబర్- 28:: లోకల్ గైడ్ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. సింగరేణి మండలం పేరుపల్లి గ్రామానికి చెందిన 8వ వార్డు సభ్యులు బి. రమేష్ గ్రామంలో 6 లక్షల అక్రమ బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని దీనికి సంబంధించి విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. చింతకాని మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన రైతులు తమ గ్రామంలో అధికంగా పెసర పంట సాగు చేశామని మార్క్ ఫెడ్ సంస్థ ద్వారా పెసలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరగా, డిఎం మార్క్ ఫెడ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలం పేరువంచ గ్రామానికి చెందిన సత్యం సర్వే నెంబర్ 92/1/2 లోని ఎకరం పట్టా భూమి ఆక్రమణకు గురైందని దీనిపై విచారణ చేసి తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కొమ్ము భాగ్యలక్ష్మి తనకు ఫైలేరియా పెన్షన్ 2022 లో మంజూరు అయిందని, తనకు ఈమధ్య పెన్షన్ నిలిపి వేయడం జరిగిందని ఈ పెన్షన్ పునరుద్ధరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డీజేల దూకుడుకు బ్రేక్..
## ప్రశాంతంగా వినాయక నిమజ్జనం

చింతకాని ఎస్ఐ నరేశ్‌కు బీఆర్ఎస్ నాయకుల అభినందనలు.




**చింతకాని, సెప్టెంబర్ ,28: లోకల్ గైడ్ :** గణేష్ నవరాత్రుల సందర్భంగా చింతకాని మండలంలోని 26 గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలను బీఆర్ఎస్ నాయకులు అభినందించారు. నిబంధనలకు అనుగుణంగా నిమజ్జనాలు నిర్వహించేలా డీజేల వినియోగంపై నియంత్రణ చర్యలు చేపట్టిన చింతకాని ఎస్ఐ జి. నరేశ్‌ను బీఆర్ఎస్ నాయకులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్లు కలిసి ఘనంగా సత్కరించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా పోలీస్ శాఖ ముందస్తు చర్యలు చేపట్టిందని నాయకులు తెలిపారు. అధిక శబ్దంతో కూడిన డీజేల వినియోగాన్ని నియంత్రించడం వల్ల ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులకు ఇబ్బందులు లేకుండా వేడుకలు నిర్వహించేందుకు అవకాశం కలిగిందన్నారు. నిమజ్జన వేడుకల్లో భద్రత, శాంతిభద్రతలకు ప్రాధాన్యమిస్తూ ఎస్ఐ నరేశ్ తీసుకున్న చర్యలు అభినందనీయమని నాయకులు పేర్కొన్నారు. పోలీసుల సూచనలకు ప్రజలు, వినాయక ఉత్సవ కమిటీలు సహకరించడం వల్ల మండలంలో నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా సాగాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ నరేశ్‌కు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పెద్దమండవలో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరం

నేటి అలంకృత న్యూస్





మండల పరిధిలోని పెద్దమండవ గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లంకెల కోటిరెడ్డి రెడ్డి మరియు గ్రామ ఉపసర్పంచ్ కుక్కల సైదులు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన శిబిరంలో పశువులకు సోకే వ్యాధులకు చికిత్సలు, చూడి పరీక్షలు నిర్వహించడంతో పాటు దూడలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. అనంతరం వనంవారి క్రిష్ణాపురం పశువైద్యులు డాక్టర్ యం. రమేష్ బాబు మాట్లాడుతూ.. రైతులు పాడి గేదెలకు సకాలంలో ఎద సూదులు వేయించి, మేలుజాతి దూడల ఉత్పత్తి కోసం కృషి చేయాలని సూచించారు. అలాగే పశువుల పోషణకు అవసరమైన గడ్డి పెంపకంపై బయోమాస్ వంటి సమగ్ర ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ పి. అశోక్, గోపాల మిత్ర సూపర్ వైజర్ ఎం. వెంకటేశ్వరరావు, ట్రైనీ డాక్టర్లు కనక బిందు, అఫ్రోజ్, నోహిత మనోహర్ పాల్గొన్నారు. వీరితో పాటు పశువైద్య సిబ్బంది అనిత, భారతి, ఇమ్రాన్ ఖాన్, గోపాల మిత్రులు సైదులు, నరేష్, నరసింహ, రాంపరశు మరియు గ్రామ పెద్దలు తాటి బాబు, కోడె బాబు,సింగు వెంకయ్య, పఠాన్ మస్తాన్ ఖాన్, వీర నారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## సల్బత్తాపూర్‌లో తాగునీటి కష్టాలు

- సమస్యను పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి.
- మిషన్ భగీరథ ఈఈకి వినతిపత్రం అందజేత.



**లోకల్ గైడ్/బంట్వారం :** మండలంలోని సల్బత్తాపూర్ గ్రామంలో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, క్లూ టుడే న్యూస్ జిల్లా రిపోర్టర్ కావలి నర్సిములు సోమవారం వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ దీపక్ తివారికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల దృష్టికి సమస్య సల్బత్తాపూర్‌లో తాగునీటి సమస్య కారణంగా గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారని నర్సిములు కలెక్టర్‌కు వివరించారు. ప్రజలకు అవసరమైన తాగునీరు అందేలా సంబంధిత శాఖ అధికారులు సమస్యను పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. స్పందించిన కలెక్టర్ దీపక్ తివారి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మిషన్ భగీరథ ఈఈకి కూడా వినతిపత్రం అందజేసి గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను వివరించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సరఫరాను పునరుద్ధరించి, సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని కోరారు.

## అఖిల భారత రైతు మహాసభలు జయప్రదం చేయండి

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** నవంబర్ 15 నుండి 18 వరకు నల్గొండ పట్టణంలో జరుగు అఖిలభారత 36వ రైతు మహాసభల ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం నల్గొండ పట్టణంలో అంబేద్కర్ భవన్ దగ్గర గోడ రాతల ప్రచారం క్యాంపెయిన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ నాటి బ్రిటీష్ సామ్రాజ్యవాదం, వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 1936లో అఖిల భారత కిసాన్ సభ (ఏఐకేఎస్) ఆవిర్భవించి నేటికి 90 సం॥రాలు అవుతున్నదని అన్నారు. ప్రపంచ గుర్తింపు పొందిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటి సారిగా అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 36వ రైతు జాతీయ మహాసభలు 2026 నవంబర్ 15, 16, 17, 18 లలో జరుగుతున్నాయని, నవంబర్ 15న లక్ష మంది రైతులతో నాగార్జున డిగ్రీ కళాశాల గ్రౌండ్ లో భారీ ప్రదర్శన, బహిరంగ సభను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి 1500 మంది కాకలుతీరిన రైతు ఉద్యమ నేతలు ప్రతినిధులుగా వస్తున్నారు. ఈసభలో ప్రధానంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించి వాటి పరిష్కారానికి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించనున్నది. ఈ సందర్భంగా నిర్వహించే రైతు సాంస్కృతిక కార్యక్రమాలు, ఎగ్జిబిషన్స్, సెమినార్లో వ్యవసాయ శాస్త్రవేత్తలతోపాటు వ్యవసాయరంగంపై అవగహన కలిగిన అనేక మంది మేధావులు పాల్గొంటారని తెలిపారు. ఇటీవల అమెరికా-భారత్ చేసుకున్న స్వేచ్ఛా వాణిజ్య




ఒప్పందం దేశ స్వాతంత్ర్యాన్ని సార్వభౌమత్వాన్ని తాకట్టు పెట్టే విధంగా ఉన్నదని ఆరోపించారు దీనికి వ్యతిరేకంగా వ్యవసాయరంగం రక్షణ కోసం ఎఐకెయస్ నిరంతర ఉద్యమాలను కొనసాగిస్తున్నదని,. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్లచట్టాలకు వ్యతిరేకంగా రద్దయ్యే వరకు జరిగిన సమరశీల పోరాటంలో ఎఐకెయస్ కీలక పాత్ర పోషించిందని అన్నారు. డీల్లీ రైతు ఉద్యమాన్ని విరమింపచేసే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీల అమలు కోసం ఐక్య పోరాటాలు నడుపుతున్నది. అలాగే కేంద్ర ప్రభుత్వం తీసుకవచ్చిన విద్యుత్ ప్రయివేటికరణకు, వ్యవసాయ రంగ కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా రైతులను సమీకరించి పోరాటాలను ఎఐకెయస్ చేస్తున్నది. రైతు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరల గ్యారంటీ చట్టం పార్లమెంటులో చేయాలని పోరాడుతున్నది. తెలంగాణ రాష్ట్రంలో బీడుభూములకు సాగునీరందించే ప్రాజెక్టుల కోసం, పోడు భూములకు పట్టాలు, కౌలు రైతులకు న్యాయం చేయాలని, పంట రుణాలు, నాణ్యమైన ఎరువులు, విత్తనాలు సరాఫరా, నేటికి రుణ



మాఫీ అమలు కాని రైతులకు వెంటనే చేయాలని, పెండింగ్ రైతు భరోసా నిధులను ఇవ్వాలని, వరంగల్ రైతు డిక్లరేషన్లో కాంగ్రెస్ ప్రకటించిన వాగ్దానాల అమలుకై అనేక రకాల ఆందోళనలను చేస్తున్నాము. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను స్థాపించాలని కోరుతున్నామని అన్నారు. మహాసభల జయప్రదానికి రైతులు కార్మికులు వ్యాపారస్తులు శ్రేయోభిలాషులు ఆర్థికంగా హార్దికంగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో కేంద్ర సహకార బ్యాంకు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ హాశం, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య , ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, సిఐటియు పట్టణ కన్వీనర్ అవుట రవీందర్, రైతు,కార్మిక ప్రజా సంఘాల నాయకులు పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ,సలివొజు సైదాచారి, కన్నె కంటి సత్యనారాయణ, సర్దార్ అలీ, గంజి నాగరాజు, గంజి రాజేష్ ,సీత వెంకటయ్య, బాణాల సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సి .ఇ.సి జ్ఞానేష్ కుమార్ ను అరెస్టు చేయాలి

దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్.

నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** భారత ఎన్నికల ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ ను సిఇసి పదవి నుంచి తొలగించి తక్షణమే అరెస్టు చేయాలని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఏఐసీసీ ,టీపీసీసీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు మహాధర్నా, నల్ల రిబ్బన్స్ ధరించి పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ ధర్నాకు దేవరకొండ శాసనసభ్యులు హాజరై మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థను బిజెపి మోడీ అమిత్ షాలు ఖూనీ చేస్తున్నారని





సామాన్య ఓటర్లను తొలగించి బిజెపికి లబ్ధి జరిగేలా సి. ఈ .సి. ప్రధానాధికారి జ్ఞానేష్ కుమార్ ని అడ్డం పెట్టుకొని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు. గత ఐదు సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ ఓటు చోరీ అంశాన్ని లేవనెత్తారని పేదల ఓట్లను గంపగుత్తగా తొలగించి రాజకీయ లబ్ధి పొందుతున్న బిజెపికి దేశాన్ని పాలించే హక్కు లేదని అన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఈ చర్య అనైతికమని తక్షణమే పార్లమెంట్లో ప్రధాని మోడీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బిజెపి చేతిలో కీలుబొమ్మగా మారిన సి .ఈ. సి . జ్ఞానేష్ కుమార్ ను తొలగించి తక్షణం అరెస్టు చేయాలని వారు జిల్లా డిఆర్ఓ కి మెమొరండం సమర్పించారు. అనంతరం జ్ఞానేష్ కుమార్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి నాయకులు చామల శ్రీనివాస్, ఓ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు జిల్లపల్లి పరమేష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బోద స్వామి,ఎండి ముంతాజ్ అలీ, లింగాల వెంకన్న, దొండ రమేష్, గుడిపాటి లక్ష్మీనారాయణ, వేమన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, వెంకటయ్య యాదవ్, గాథగొని కొండయ్య, ఎడ్ల ప్రవీణ్, చింత ధనుంజయ్, అన్నబోయిన సుధాకర్, మేకల రాజేందర్ రెడ్డి , ఏళ్ల రవీందర్ రెడ్డి, రాఘవరెడ్డి, శామ్ సుందర్ రెడ్డి, ఈద శేఖర్,చింత యాదగిరి, హరికృష్ణ, పగడాల లింగయ్య, చర్లపెల్లి గౌతమ్, పగిల్ల రాజు,వేముల గోపీనాథ్,నరేందర్, ఉగ్గిడి శ్రీను,అశోక్,మిట్టపల్లి నాగరాజ్, ఆకటి సైదులు,బాలకృష,రాంబాబు నాయుడు,మధు ప్రసాద్, పన్నాల రాఘవరెడ్డి,గాయం శామ్ సుందర్ రెడ్డి,వావిల్ల దేవదాస్,మానుపటి రమేష్, ఎండి అజీజ్,గణేష్,అరుణ,సుజాత,తదితరులు సుమారు 500 వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు.

3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 15000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం పంపిణీ.

రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాడ ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి.

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** దేశంలో ఎక్కడా లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాడ ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం అయన నల్గొండ జిల్లా, మిర్యాలగూడ పట్టణంలో మిర్యాలగూడ నియోజకవర్గానికి సంబంధించి ఎస్.వి గార్డెన్స్ లో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, అలాంటిది తాము అధికారంలోకి వచ్చిన తర్వాత స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి 6 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని,3 కోట్ల 48 లక్షల మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు 15000 కోట్ల రూపాయలు ఖర్చు చేసి ఉచితంగా 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నట్లు వెల్లడించారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో గతంలో 86 వేల 960 రేషన్ కార్డులు ఉంటే తాము అధికారంలోకి వచ్చాక జనవరి 2025 నుండి ఇప్పటివరకు 101688 రేషన్ కార్డులు ఇచ్చామని,మిర్యాలగూడ నియోజకవర్గంలో ప్రస్తుతం స్మార్ట్ రేషన్ కార్డుల సంఖ్య ఒక లక్ష 526 కి చేరిందని తెలిపారు. గతంలో 2,56,000 మందికి రేషన్ బియ్యం ఇస్తుండగా, తాము అదనంగా 42,000 మందికి రేషన్ రేషన్ ఇస్తున్నామని, ప్రస్తుతం రెండు లక్షల 98,590 మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు .నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విడుదలపై మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం నాగార్జునసాగర్ ఆయకట్టు కింద వేసిన పంటలు కాపాడడం తో పాటు, వచ్చే వేసవి ఆపై వరకు ప్రజలకు తాగునీటిని అందించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మిర్యాలగూడ నియోజకవర్గం లో 878 కోట్ల రూపాయలతో 6 లిఫ్టు ఇరిగేషన్లకు శంకుస్థాపనలు చేయగా,



తాము అధికారంలోకి వచ్చాక 175 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆ పనులను వేగవంతం చేస్తున్నామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో చేపట్టిన 6 లిఫ్ట్ ఇరిగేషన్ లను తమ హయాంలోనే పూర్తి చేస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని దున్నపోతుల గండి, బత్తలపాలెం, కేశవాపురం, వీర్లపాలెం, నెల్లికల్ తదితర ఎత్తిపోతల పథకాలకు నిధులు విడుదల చేశామని ,ఈ హయాంలోనే వాటిని పూర్తి చేస్తామని, బ్రాహ్మణ వెల్లేముల , ఉదయ సముద్రం, ఐటిపాముల లను తమ హాయంలోనే పూర్తి చేస్తామని తెలిపారు. జూన్ 2028 నాటికి ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులను పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3,50,000 ఎకరాలకు సాగునీరందిస్తామని తెలిపారు. అలాగే నక్కలగండి, డిండి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌక ధర దుకాణం మంజూరు చేస్తామని ,నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల, నర్సింగ్ కళాశాల పనులు ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేస్తామని ,అలాగే మిర్యాలగూడ పట్టణంలోని ఫ్లైఓవర్ కు సంబంధించిన ఫైలు క్లియర్ చేస్తామని ,మిర్యాలగూడ బస్టాండ్ ఆధునికరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి వెల్లడించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని కానీ తాము అధికారంలోకి వచ్చాక స్మార్ట్ రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఎల్ నినో ప్రభావం వల్ల నాగార్జున సాగర్ నుండి సాగునీటిని విడుదల చేయడం లేదని, ప్రస్తుతం ఉన్న పంటలు కాపాడడంతో పాటు, చెరువులను నింపడం, హైదరాబాద్ వరకు తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, తమ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం అని, నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతామని, రైతులకు సాగునీరందించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు .ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు వంటి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు .మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని, పేదలందరికీ సన్నబియనిస్తున్నామనీ,మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్లు పూర్తి చేయాలని, అర్హత ఉన్న ప్రతి గ్రామానికి చౌకధర దుకాణం మంజూరు చేయాలని,మిర్యాలగూడ లో ఎన్ఎస్ పి స్థలంలో తహసిల్దార్, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు నిధులు కేటాయించాలని,యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్వాసితులకు న్యాయం జరిగేలా చూడాలని, డిఎంఎఫ్ టి , సిఎస్ఆర్ నిధుల ద్వారా అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా, రేషన్ కార్డులలో కొత్తవారిని చేర్చడం జరిగిందని,ప్రతి రేషన్ కార్డుదారుకు సన్న బియ్యం ఇవ్వడం జరుగుతున్నదని, స్మార్ట్ రేషన్ కార్డు వల్ల బియ్యం తీసుకున్నది లేనిది తెలుసుకునే వివరాలతో పాటు, పూర్తి వివరాలను ట్రాక్ చేసే అవకాశం ఉందని అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల జనాభా లో లక్ష 1688 స్మార్ట్ రేషన్ కార్డులివ్వడమే కాకుండా, 11 కోట్ల రూపాయల సబ్సిడీతో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,మున్సిపల్ చైర్మన్ సుధ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, పౌరసరఫరాల డిఎం రాంపతి నాయక్, డిఎస్ఓ వెంకటేష్, స్థానికతహసిల్దార్ శ్రీనివాస్ ,మున్సిపల్ కమిషనర్,నియోజకవర్గంలోని తహసిల్దారులు, తదితరులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.

## అనారోగ్యంతో ఉన్న సర్పంచ్‌ను
## పరామర్శించిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



**పెనుబల్లి , సెప్టెంబర్ 28: లోకల్ గైడ్ :** పెనుబల్లి మండలం పాత కారాయిగూడెం గ్రామ సర్పంచ్ వంకాయలపాటి వెంకటేశ్వరరావు గారు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆయనను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు గారు త్వరగా కోలుకోవాలని డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో
## "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమం



**మధిర, సెప్టెంబర్ ,28: లోకల్ గైడ్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో ప్రిన్సిపల్ శ్రీ +.శంకర్ గారి ఆధ్వర్యంలో "నషా ముక్త యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమాన్ని కి డా.రామ్మోహన్ నాయక్ , డా.పృథ్వి నాయక్, మెడికల్ సూపర్ వైజాగ్ లంకా కొండయ్య, సంధ్య, వసంత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, కుటుంబ మరియు సామాజిక దుష్ప్రభావాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు తమ భవిష్యత్తు లక్ష్యాలపై దృష్టి సారించి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని, ఇతరులను కూడా మత్తు పదార్థాల బారిన పడకుండా అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్పిఓ,.తౌరియాఅధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి



# రేబిస్ వ్యాధి పై అవగాహన అవసరం





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భం గా జంతు హింస నివారణ సంఘం నల్గొండ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిహించారు .ఈ కార్యక్రమం కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు రేబిస్ అనేది ప్రధానంగా సోకిన కుక్కలు మరియు ఇతర జంతువుల కాటు, గీతలు లేదా లాలాజలం ద్వారా మనుషులకు సంక్రమించే ప్రాణాంతక వైరల్ వ్యాధి. అయితే, సమయానికి తగిన వైద్య చికిత్స జంతువులకు క్రమం తప్పకుండా యాంటీ-రేబిస్ టీకాలు వేయడం ద్వారా రేబిస్‌ను సమర్థవంతంగా నివారించవచ్చని తెలిపారు. జంతువు కరిచిన వెంటనే గాయాన్ని సబ్బు మరియు ప్రవహించే నీటితో కనీసం 15 నిమిషాల పాటు శుభ్రంగా కడగాలి. అనంతరం ఆలస్యం చేయకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రి/ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సూచన మేరకు యాంటీ-రేబిస్ టీకాలు మరియు అవసరమైన చికిత్స తీసుకోవాలి.ప్రజలు తమ ఇళ్లలోని కుక్కలు, పిల్లులు మరియు ఇతర పెంపుడు జంతువులకు నిర్దిష్ట కాల వ్యవధిలో యాంటీ-రేబిస్ టీకాలు వేయించడంతో పాటు, వాటిని బాధ్యతాయుతంగా సంరక్షించాలని అధికారులు కోరారు.వీధి కుక్కల పట్ల కూడా జంతు సంక్షేమ నిబంధనలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన నియంత్రణ, టీకాలు , స్టెరిలైజేషన్ చర్యలు చేపట్టడం ద్వారా రేబిస్ నియంత్రణకు సహకరించాలని సూచించారు.పిల్లలు ముఖ్యంగా తెలియని కుక్కలు లేదా ఇతర జంతువులను ఆటపట్టించకుండా, వాటిని అనుమతి లేకుండా తాకకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు."రేబిస్‌ను నివారించవచ్చు -- ప్రతి జంతువుకు టీకా, ప్రతి కాటుకు తక్షణ చికిత్స" అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చింది. ప్రజలు అపోహలను నమ్మకుండా, జంతువుల కాటు లేదా గీతలు సంభవించినప్పుడు వెంటనే వైద్య సలహా తీసుకోవాలని, రేబిస్ నివారణలో పశుసంవర్ధక శాఖ మరియు వైద్య ఆరోగ్య శాఖలకు సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా పశు వైద్య , పశు సంవర్ధక అధికారి డాక్టర్ జి వి రమేష్ ,ట్రైని కలెక్టర్ శ్రీ శ్రీకాంత్ రెడ్డి ఐఏఎస్,పీడీ డి ఆర్ డి ఏ శేఖర్ రెడ్డి మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# శంషాబాద్ సిద్దేశ్వర్ కాలనీలో విషాదం
# మనస్తాపంతో 19 ఏళ్ల యువతి ఆత్మహత్య





**శంషాబాద్, లోకల్ గైడ్ సెప్టెంబర్28:** శంషాబాద్ (ఆర్‌జిఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్)పరిధిలోని సిద్దేశ్వర్ కాలనీలో విషాదం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే 27నాడు సాయంత్రం సుమారు 7:00 గంటలకు శంషాబాద్‌లోని సిద్దేశ్వర్ కాలనీలో బుర్ర నర్మద (19) అనే యువతి మృతి చెందినట్లు ఆర్‌జిఐ ఎయిర్‌పోర్ట్ పోలీసులకు సమాచారం అందింది. వివరాల ప్రకారం, మృతురాలు తన అక్క నివాసంలో ఉన్న బెడ్‌రూమ్‌లోని సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరేసుకుని వేలాడుతూ కనిపించింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను కిందకు దించినప్పటికీ, అప్పటికే ఆమె మృతి చెందింది. సంఘటనా స్థలంలో ఒక చేతిరాతతో కూడిన ఆత్మహత్య లేఖ (సూసైడ్ నోట్) కూడా లభించింది.?ఆ లేఖ, ఫిర్యాదుదారు ఇచ్చిన వాంగ్మూలం ప్రకారం, మృతురాలు సిద్ధార్థ్ బిజానీ గౌడ్ అనే వ్యక్తిని ప్రేమించింది. అయితే, సుమారు 15 రోజుల క్రితం జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో సిద్ధార్థ్ మరణించాడు. ప్రేమికుడి మరణాన్ని తట్టుకోలేక తీవ్ర మనస్తాపానికి గురైన నర్మద ఈ తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై ఆర్‌జిఐ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, అవసరమైన ఆధారాలను సేకరించడంతో పాటు సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేశారు. ప్రస్తుతం కేసు దర్యాప్తులో ఉంది, విచారణలో తేలే అంశాల ఆధారంగా చట్టప్రకారం తగిన తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# టాస్ ఎస్సెస్సీ, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్టోబర్ 11 నుంచి 17 వరకు పరీక్షలు

జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాల ఏర్పాటు

537 మంది పదో తరగతి, 411 మంది ఇంటర్ విద్యార్థులు పరీక్షలకు హాజరు





ఖమ్మం, సెప్టెంబర్ 28: లోకల్ గైడ్ : తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్) ఆధ్వర్యంలో అక్టోబర్ 11 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్షించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో టాస్ పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల కోసం రెండు పరీక్షా కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎస్సెస్సీ పరీక్షలకు గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌ను, ఇంటర్మీడియట్ పరీక్షలకు జీహెచ్ఎస్ రికాబ్ బజార్ పాఠశాలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 537 మంది ఎస్సెస్సీ, 411 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు వెల్లడించారు.పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ దుకాణాలను పరీక్షల సమయంలో మూసివేయించాలని, పరీక్షలు జరిగే సమయంలో 163 బీఎన్ఎస్‌ను అమలు చేయాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షా సమయాల్లో పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, ప్రశ్నాపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా పరీక్షా కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ప్రతి పరీక్షా కేంద్రంలో ఒక ఏఎన్ఎం అందుబాటులో ఉండేలా చూడాలని, ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని సూచించారు.పరీక్షలు పూర్తయిన అనంతరం జవాబు పత్రాలను నిబంధనల ప్రకారం ఎలాంటి ఆలస్యం లేకుండా స్పీడ్ పోస్టు ద్వారా సంబంధిత అధికారులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పరీక్షలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి సదానందం, వివిధ శాఖల జిల్లా అధికారులు, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రేబిస్ నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి...

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్‌నే ప్రధాన మార్గం

నషా ముక్త్ భారత్‌పై ప్రతిజ్ఞ చేసిన జిల్లా కలెక్టర్, అధికారులు

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం--2026 పోస్టర్ ఆవిష్కరణ





**ఖమ్మం, సెప్టెంబర్ 28: లోకల్ గైడ్ :** రేబిస్ వ్యాధి నివారణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులకు నిర్వహించిన రేబిస్ అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ రేబిస్ వైరస్ వల్ల వచ్చే ప్రాణాంతక వ్యాధి అని, ప్రధానంగా సోకిన జంతువుల కాటు ద్వారా మనుషులకు వ్యాప్తి చెందుతుందని తెలిపారు. సరైన సమయంలో చికిత్స అందకపోతే రేబిస్ మరణానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పదంగా కనిపించే కుక్కలకు దూరంగా ఉండాలని, పెంపుడు జంతువులకు క్రమం తప్పకుండా రేబిస్ టీకాలు వేయించాలని తెలిపారు. కుక్క కాటుకు గురైన వెంటనే గాయాన్ని సబ్బు, నీటితో బాగా శుభ్రంగా కడగాలని, అనంతరం ఎలాంటి ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించి రేబిస్ వ్యాక్సిన్ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రేబిస్ నివారణకు వ్యాక్సినేషన్ అత్యంత ముఖ్యమైన మార్గమని తెలిపారు. జ్వరం, తలనొప్పి, నీటిని చూసినా లేదా తాగేందుకు ప్రయత్నించినప్పుడు భయం (హైడ్రోఫోబియా), గాలికి భయం (ఏరోఫోబియా), అసహజ ప్రవర్తన వంటి లక్షణాలు రేబిస్‌లో కనిపించే అవకాశం ఉందని వివరించారు. సెప్టెంబర్ 22 నుంచి 28 వరకు నిర్వహిస్తున్న రేబిస్ అవగాహనా కార్యక్రమాల ద్వారా ప్రజలకు రేబిస్ వ్యాధి, నివారణ చర్యలు, వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. రేబిస్‌ను నివారిద్దాం... ప్రాణాలను కాపాడుకుందాం అనే సందేశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని తెలిపారు.

నషా ముక్త్ భారత్‌పై ప్రతిజ్ఞ :జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. తో పాటు అదనపు కలెక్టర్లు, అధికారులు నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేశారు. మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు, వాటి దుష్ప్రభావాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ :

అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం--2026 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఙప్రవాస్రవ శీట రాశీఅస్రవజఙఏ: =వేప్తఱఅఎఅఅస్ర రాఎరేవఎం టశీతీ రాశీఅస్రవతీ రాఱజవం అనే ఇతివృత్తంతో సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 1 వరకు సీనియర్ సిటిజన్స్ వెల్-బీయింగ్ అండ్ ఎంపవర్‌మెంట్ వీక్--2026 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా సెప్టెంబర్ 24న వారోత్సవాల ప్రారంభం, 25న సీనియర్ సిటిజన్స్ ఆరోగ్యం--సంక్షేమ దినోత్సవం, 26న వృద్ధాశ్రమాల సామర్థ్య నిర్మాణ కార్యక్రమం నిర్వహించారు. సెప్టెంబర్ 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వృద్ధులపై వేధింపుల నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 29న తరాల మధ్య అనుబంధం--అభ్యసన దినోత్సవం, 30న యాక్టివ్ ఏజింగ్, వెల్‌నెస్, ఇంటర్ జెనరేషనల్ వాక్‌థాన్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 1న అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలలో ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. వృద్ధుల సంక్షేమం, సాధికారతకు సంబంధించిన సహాయం కోసం ఎల్డర్‌లైన్ 14567ను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలి

స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్‌ప్రేమకరణ్ రెడ్డి .



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్. :** ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వారం రోజుల్లో పరిష్కరించాలని స్థానిక సంస్థల ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. అన్ని శాఖల్లో పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. మండల, డివిజన్ స్థాయిలో ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు.ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, వారి సమస్యను అర్థం చేసుకుని సకాలంలో పరిష్కారం చూపాలని తెలిపారు.ముఖ్యమంత్రి ప్రజావాణికి సంబంధించిన దరఖాస్తులను ఎక్కువ కాలం పెండింగ్‌లో ఉంచకుండా త్వరగా పరిష్కరించాలని అధికారులతో కోరారు.పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి వారం రోజుల్లో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. సోమవారం రెవిన్యూ శాఖకు 66 ,ఇతర శాఖలకు 82 మొత్తం 148 ఫిర్యాదులు వచ్చాయి.జిల్లా రెవిన్యూ అధికారి దశరథ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి ,జిల్లా గ్రామీణ అభివృద్ధి పిడి శేఖర్ రెడ్డి ,జిల్లా అధికారులు ప్రజల వద్దనుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో కమిటీ



**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్) :** కోదురుపాక యాదవ సోదరులకు నమస్కారం అఖిల భారత యాదవ సంఘం ఆధ్వర్యంలో కమిటీ వేయడం జరిగింది. అఖిల భారత యాదవ జిల్లా ఉప అధ్యక్షులు చిట్టావేనా సది యాదవ్ ఈ కార్యక్రమాలో దేవునిపల్లి సర్పంచ్ అట్లా కుమారస్వామి ముఖ్యఅతిథిగా అఖిలభారత యాదవ సంఘం సుల్తానాబాద్ మండల అధ్యక్షులు ఫకీర్ యాదవ్ ఉప అధ్యక్షులు ఓజే సతీష్ అఖిల భారతీయ యాదవ సంఘం సుల్తానాబాద్ మండలం సోషల్ మీడియా అధ్యక్షులు పోలవేణి నరేష్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ కోదురుపాక అధ్యక్షులు గా కొండ రాజబాపూ యాదవ్ ఉపాధ్యక్షులు బత్తిని రామ్ యాదవ్ ప్రధాన కార్యదర్శి పోలవేణి కొమురయ్య సెక్రటరీ కొండా అజయ్ కోశాధికారి సంకరి రాజబాపూ యాదవ్ లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్‌కు వాకర్స్ అసోసియేషన్ ఘన నివాళి

రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం




**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్) :** టీవీ9 రిపోర్టర్, సీనియర్ జర్నలిస్టు టీకే రమేష్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆయనకు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో నిత్యం వాకింగ్ చేసే వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని రమేష్ మృతికి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శి, మాట్లాడుతూ టీకే రమేష్ మృతి జర్నలిస్టు వర్గాలతో పాటు సుల్తానాబాద్ ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ, తన వృత్తి పట్ల ఎంతో నిబద్ధతతో పనిచేసిన టీ కే రమేష్ అందరితో స్నేహపూర్వకంగా మెలిగేవారని గుర్తు చేసుకున్నారు.ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో రమేష్ చేసిన కృషి అభినందనీయమని అన్నారు. సమాజంలో చోటుచేసుకునే వివిధ పరిణామాలను ప్రజలకు చేరవేయడంలో జర్నలిస్టుగా ఆయన తనదైన ముద్ర వేశారని పేర్కొన్నారు. చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా అందరితో కలిసిమెలిసి ఉండే ఆయన ఆకస్మిక మృతి ఎంతో బాధాకరమన్నారు.రమేష్ మృతి, జర్నలిస్టు మిత్రులు, సన్నిహితులతో పాటు ఆయనతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ తీవ్ర విషాదానికిగురిచేసిందన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి నిట్టూరి శ్రీనివాస్, గౌరవాధ్యక్షులు అమిరి శెట్టి రాజలింగం,తో పాటు అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అయ్యప్ప సొసైటీలో అక్రమ కట్టడాలపై సిఎంసి కమిషనర్ కు ఫిర్యాదు

-పేదల ఇళ్లు కూలుస్తూ బడా బాబుల నిర్మాణాలను వదిలేస్తున్నారని.. మిద్దెల మల్లారెడ్డి ఆరోపణ



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై సోమవారం సిఎంసి కమిషనర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో సిఎంసి కమిషనర్ సృజనకు ఫిర్యాదు చేసినట్లు బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉపాధ్యక్షులు, ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి తెలిపారు. గరీబోల్ల 50 గజాలు, 100 గజాల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూలుస్తున్నారని, పొట్ట చేత పట్టుకుని నగరానికి పనులు చేసుకోవడానికి వలస వచ్చిన పేదల ఇళ్లను కూల్చివేస్తూ, అయ్యప్ప సొసైటీలో ఎలాంటి అనుమతులు లేకుండా ఐదు వందల గజాల నుండి నాలుగు వేల గజాలలో 10 నుంచి 11 అంతస్తుల ఎత్తులో అక్రమ నిర్మాణాలు చేస్తున్న బడా బాబుల జోలికి అధికారులు వెళ్లడం లేదని, దీనికి కారణం ప్రజలకు తెలపాల్సిన అవసరం సిఎంసి కమిషనర్ కు ఉందని ఆయన ఆరోపించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎందుకు అయ్యప్ప సొసైటీని పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. వెంటనే కింది స్థాయి అధికారులను పురమాయించి అయ్యప్ప సొసైటీలోని అక్రమ కట్టడాలను పరిశీలించి నిలిపివేయాలని డిమాండ్ చేశారు. అభం శుభం తెలియని అమాయకులు బడా బిల్డర్ల మాయలో పడి అపార్ట్ మెంట్లలో ఫ్లాట్లు కొనుక్కుంటున్నారని, కొన్న తర్వాత హైడ్రా, సిఎంసి అధికారులు వచ్చి కూల్చి వేస్తున్నారని, అప్పుడు నష్టపోయేది అమాయక ప్రజలేనని అన్నారు. నిర్మాణ దశలోనే అక్రమ నిర్మాణాలను ఆపితే ప్రజలు మోసపోరని, వెంటనే నిర్మాణాలను నిలిపివేసి నిర్మాణదారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న మాదాపూర్ డిప్యూటీ కమిషనర్ బాలకృష్ణ, ఏసీపీ హాబీబున్నీసా మేడంపై వెంటనే చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను నిర్ణీత గడువులో పరిష్కరించాలి

సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట



**భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ప్రజావాణిలో అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని తన చాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారుల సమక్షంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపిస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో ప్రధానంగా రెవెన్యూ, భూ సమస్యలు, పింఛన్లు, వివిధ సంక్షేమ పథకాలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యక్తిగత సమస్యలపై ప్రజలు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి సంబంధిత డివిజన్ అధికారులకు పంపించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత శాఖాధిపతులు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేపట్టి, నిర్ణీత గడువులో సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌పీఓ సుధీర్, డీఏఓ భగవాన్ రెడ్డి, భద్రాచలం డివిజన్ పరిధిలోని వివిధ శాఖల డివిజనల్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో గణేష్ ఉత్సవాలు ప్రశాంతం

సహకరించిన ప్రతి ఒక్క రికీ ప్రత్యేక ధన్యవాదా లు

జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట సెప్టెంబర్ 28 :** ప్రజల సహకారంతో పోలీసుల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులే కుండా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, తాఖీ బాబా దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసినందు న జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ప్రజలకు ఉత్సవ కమిటీ నిర్వాహకులకు పీస్ కమిటీ మత పెద్దలకు ప్రత్యే క ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవా లు, శోభాయాత్రలు, నిమజ్జన కార్యక్రమాలతో పాటు తాఖీ బాబా దర్గా ఉర్సు వేడుకలు ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగియడం పట్ల జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ హర్షం వ్యక్తం చేశారు.ప్రజల సహకారం, ఉత్సవ కమిటీల బాధ్యతా యుత వ్యవహారం, మత పెద్దలు, హిందూ--ముస్లిం పీస్ కమిటీల సమన్వయం, పోలీస్ శాఖ పటిష్టమైన బందోబస్తు చర్యలతో, అన్ని శాఖల సమన్వయం తో ఉత్సవాలు విజయవం తంగా నిర్వహించామని ఎస్పీ తెలిపారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యు లు, యువత, జిల్లా ప్రజల కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గణేష్ శోభాయా త్ర నిమజ్జనం, తాఖీ బాబా దర్గా ఉర్సు నిర్వాహకులు, భక్తులు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలనుప్రశాంతంగా నిర్వహించడంలో సహకరిం చడంఅభినందనీయమన్నారు.జిల్లావ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించిన పోలీ సు అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. సీసీ కెమెరాలు, డ్రోన్ కెమె రాలు, వీడియో రికార్డింగ్, ట్రాఫిక్ నియంత్రణ, రూట్ భద్రత వంటి చర్యలతో ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సమర్థవంతంగా విధులు నిర్వహించారని తెలిపారు.ప్రజల ఐక్యత, పరస్పర గౌరవం, సోదరభా వం నారాయణపేట జిల్లా శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచాయని, భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు, నిర్వాహ కులు, ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, పీస్ కమిటీ సభ్యులు, పోలీసు అధికా రులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, జిల్లా ప్రజలందరికీ ఎస్పీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు .

## మక్తల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తిమ్మన్నకు ఘన సన్మానం



**నారాయణపేట సెప్టెంబర్ 28 :** మక్తల్ బార్ అసోసియే షన్ అధ్యక్షుడు గా ఎన్నికైన డి.తిమ్మన్నను సోమవారం నారాయణపేట జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఘనంగా సన్మానిం చారు.బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి న్యాయవాదులు శాలువాతో సన్మానించా రు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొ న్నారు.

## టి ఆర్ ఎస్ లో పలువురి చేరిక



**నారాయణపేట సెప్టెంబర్ 28:** నారాయణపేట జిల్లా, నారాయణపేట మండలం పెరపల్ల గ్రామానికి చెందిన కామన్ గేరి ఆంజనేయులు తో పాటు పలువురు సోమవారము తెలంగాణ రక్షణ సేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీ అధినే త కల్వకుంట్ల కవిత ఆంజ నేయులకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమ స్యల పరిష్కారం కోసం పార్టీతో కలిసి పనిచేస్తానని ఆంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగా ణ రక్షణ సేన పార్టీ నారా యణపేట జిల్లా అధ్యక్షు లు, బాపన్‌పల్లి సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్, దామర్ గిద్ద మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, పల్లెబండ నర్సిములు, నర్సాపూర్ లాలప్ప, కుర్మయ్య, అశోక్, నర్సింహా (ఆశన్‌పల్లి) తదితరులు పాల్గొన్నారు.

## 89వ రోజుకు చేరిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 28 :** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయ ణపేట్త ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాటికి 89వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వర్యం లో కొనసాగింది.లయన్ హరినారయన్ సరిత భట్టడ్ అన్నదానం స్పాన్సర్ చేశారు. ఈఅన్న దాన కార్యక్రమం చౌరస్తా లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంబించా రు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిలవడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ ఒక వ్యక్తి కాదు... శక్తి

భగత్ సింగ్ కు ఘన నివాళి



నారాయణపేట సెప్టెంబర్ 28: దేశ స్వాతంత్ర పోరా టంలో అసువులు బాసిన భగత్ సింగ్ ఒక వ్యక్తి కాదు ఒక శక్తి అని ఏ బి వి పి నాయకులు పేర్కొన్నారు. ఈరోజు అఖిలభారతీయ విద్యార్థి పరిషత్ నారాయ ణపేట శాఖ ఆధ్వర్యంలో షాహిద్ భగత్ సింగ్ 119 వ జయంతి వేడుకలు స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సతీష్, పూర్వ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్ పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల సమర్పణ చేశారు.నారాయణపేట జిల్లా కన్వీనర్ సతీష్ మాట్లాడుతూ ముందుగా అందరికీ స్వాతంత్ర సమ రయోధుడు భగత్ సింగ్ 119 జయతి 1907 సెప్టెంబర్ 28 బంగా అనే ప్రాంతంలోఆనాటి భారత దేశం నేటి పాకిస్తాన్ లో జన్మించాడు.దేశం కోసం తన ప్రాణాలను కూడా లెక్కచేయకుండా అతి చిన్న వయసులోనే ఉరి కంభం ఎక్కినటువంటి స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్ అని తెలిపారు. ఆయ న 89 సంవత్సరాలు అయినప్పటికీ ఆయన ఇంకా భారతదేశపు జనా ల్లో ఒక వీరుడిలా బతికే ఉన్నాడని తెలిపారు. ఆయన చిన్ననాటి వయసు లోనే తన పొలంలో బుల్లె ట్లను పాతితే ఇంకా ఎక్కు వ బుల్లెట్లు ఒక మొక్కల్లా గా పెరుగుతాయని వ్యక్తి ఆ పెరిగినటువంటి వాటిని తీసుకొని బ్రిటిషర్ల ను అంత మొందిస్త అని తెలిపిన బాలుడు భగత్ సింగ్ అని తెలిపారు.తన గురువు అయినటువంటి లాల లజపతిరాయ్ నీ చంపినటువంటి ఆ యొక్క బ్రిటిష్ పోలీస్ ని భగత్ సింగ్, తన మిత్రులు రాజ్ గురు ,సుఖదేవ్ లతో కలిసి ఆ యొక్క బ్రిటిష్ పోలీసుల్ని చంపేయడం చేశారు.అలా జైలుకి వెళ్ళిన వారు జైల్లో 116 రోజులు నిరాహార దీక్ష మంచి వస్త్రాల కోసం, పుస్తకాల కోసం, ఆహారం కోసం దీక్ష చేపట్టారు. ఆయనను చంపే సమ యంలో ఎక్కడ జనాలు తిరగబడతారు అని ఉరి తీసే సమయానికి ముందే ఆయనను ఉరి తీయడం అనేది చేశారని తెలిపారు. భగత్ సింగ్ చనిపోయేట ప్పుడు చివరి కోరిక ఏమని అడుగుతే నన్ను ఉరి తీయొద్దు నన్ను కాల్చి చంపండి. నా యొక్క నెత్తుటి బొట్టు నా యొక్క భరతమాత తల్లి ఒడిపో యిన పడి నేను విలవిలలా డుతూ నా తల్లి ఒడిలో నేను తుది శ్వాస విడువా లని చెప్పడం జరిగిందన్నారు. అలాంటి ఒక దేశభక్తి కలిగినటువంటి ఒక యువకుడు భగత్ సింగ్ ఆయన స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా దేశం కోసం దేశభక్తి కోసం దేశ అభివృద్ధి కోసం కలసి పోరాడాలని భారతదేశాన్ని ఉన్నత స్థాయికి తీర్చిది ద్దాలని కోరారు.ఈ కార్య క్రమంలో కలశాల కార్యక ర్తలు అరుణ్, రోహిత్ ,రవి తరుణ్,అజయ్,వంశీ, అరుణ్ ,గణేష్, జస్వంత్, రోహిత్, ప్రవీణ్, సాత్విక్, విష్ణు, స్ఫూర్తి కళాశాల కమిటీ కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈసీఐలో ఏకపక్ష నిర్ణయాల వల్ల తీవ్రమైన అవకతవకలు జరగడానికి కారణమైన ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

సిపిఐ జాతీయ సమితి సభ్యుడు

పాలమాకుల జంగయ్య డిమాండ్.




**శంషాబాద్, లోకల్ గైడ్ సెప్టెంబర్28 :** ఈసీఐలో ముగ్గురు సభ్యులు కలిగిన కమిటీలో ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా నిర్ణయాలు చేస్తూ బిజెపి ప్రభుత్వానికి అనుకూలంగా.ఓట్ల చోరీకి అవకాశం కల్పించిన జ్ఞానేశ్ కుమారు తక్షణమే రాజీనామా చేయాలి సిపిఐ జాతీయ సమితి సభ్యులు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం నాడు శంషాబాద్ మండల కేంద్రంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమం రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు అధ్యక్షతన జరిగింది ముఖ్యఅతిథిగా జంగయ్య పాల్గొని మాట్లాడారు....ఎస్ఐఆర్ పేరుతో దేశవ్యాప్తంగా 13 కోట్ల ఓట్లను తొలగించి రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఓట్ల చివరికి పాల్పడే అవకాశం కల్పించిన ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ స్వచ్ఛందంగా రాజీనామా చేయకపోతే పార్లమెంటులో చర్చించి సస్పెండ్ చేయాలని జంగయ్య డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరీకి పాల్పడానికి అధికారులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్ష నాయకుల ఎన్నికల దరఖాస్తులను తిరస్కరించే కుట్రలు చేస్తూ ఇతర పార్టీల ఎమ్మెల్యే ఎంపీలను ప్రలోభ పెట్టి బిజెపిలోకి చేరే విధంగా ఈ డి. సి బి ఐ ఎన్నికల అధికారులను వాడుతున్నదని ఆయన విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయలేని అసమర్ధ ప్రభుత్వం ప్రజాక్షేత్రంలో వ్యతిరేకతను పోగొట్టడానికి మతాన్ని ఒక ఆయుధంగా మలుచుకొని రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన చర్యని ఆయన విమర్శించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించే ప్రధాన ఎన్నికల అధికారులు ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా ఓట్లను తొలగించే కుట్ర చేయడం రాజ్యాంగ విరుద్ధమని అలాంటి వ్యక్తులను తక్షణమే సస్పెండ్ చేయకపోతే ప్రజాస్వామ్య స్ఫూర్తి దెబ్బతింటుందని జంగయ్య అన్నారు. జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేసే వరకు సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ కంట్రోల్ కమిషన్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి, ముత్యాల యాదిరెడ్డి, టి రామకృష్ణ,కామెడీ శేఖర్ రెడ్డి, పబ్బతి లక్ష్మణ్,పల్నాటి యాదయ్య,ఆర్ యాదగిరి,నీలమ్మ, పి శివకుమార్.ఎం ఏ రియాజ్,దత్తు నాయక్,కే చందు యాదవ్,మల్లేష్,పాలమాకుల శ్రీశైలం, కే శ్రీనివాస్, ఆనంద్ గౌడ్, విజయ్, ఆనంద్ గౌడ్, గిలక రాజు, నరేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, అమిత్ షా కనుసన్నల్లో ఎన్నికల కమిషన్

సర్ తో 13 కోట్ల ఓట్లు తొలగింపు

అధికారం కోసం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేస్తున్న బిజెపి

ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలి

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు

చింతకుంట విజయరమణ





**పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ) :** ఏఐసీసీ, టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ముందు ఎన్నికల కమిషన్ తీరుకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి ఎన్నికల కమిషన్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలంటూ వారి దిష్టి బొమ్మ దహనం చేసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ గతంలో పలుమార్లు అడ్డదారుల్లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఈసారి సర్ ప్రోగ్రాం పేరిట తమకు అనుకూలంగా లేని ప్రాంతాల్లో ఓట్ల తొలగింపుకు కుట్ర చేస్తుందని అన్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయమై ఎన్నికల కమిషన్ తీరును ఎన్నోసార్లు గతంలో నుండి ప్రస్తావించినప్పటికీ కమిషన్ పనితీరులో మార్పు రాలేదని అన్నారు. స్వయంగా ఎన్నికల చీఫ్ కమిషనర్ వ్యవహార శైలి గురించి తోటి కమిషనర్లు వెల్లడించడంతో రాహుల్ గాంధీ విమర్శలు నిజమైనవని దేశం గుర్తించిందన్నారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ చర్యల వల్ల దేశంలో 13 కోట్ల ఓట్లు గల్లంతు అయ్యే పరిస్థితి నెలకొందని ప్రభుత్వ విప్ విజయరమణ రావు విమర్శించారు. ఎన్నికల చీఫ్ కమిషనర్ ఇప్పటికైన విధుల నుండి తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. స్వయం ప్రతిపత్తి గల సంస్థ అయి ఉండి బిజెపి అగ్రనేతల అడుగులకు మడుగులు ఒత్తడం దేశ చరిత్రలో ఇది తొలిసారి అని, దేశ ప్రజలంతా ఆయన చేష్టలనుఅసహ్యించుకుంటున్నారని మండిపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్యవాదులు, ప్రతిపక్షాలు అంతా గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా సర్ ప్రోగ్రాంపై చీఫ్ కమిషనర్ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతిని ప్రభుత్వ విప్ విజయరమణ రావు గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్, మున్సిపల్ చైర్మన్లు వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు పట్టణ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్‌లో గిగ్ కార్మికుల కోసం కొత్త ఆశ్రయ కేంద్రం ప్రారంభం

-సీఎంసీ కమిషనర్ ప్రారంభించారు.. అమెజాన్ భాగస్వామ్యంతో ఏర్పాటు





**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గిగ్, డెలివరీ కార్మికుల కోసం కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన కొత్త "ఆశ్రయ" కేంద్రాన్ని సీఎంసీ కమిషనర్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం, అమెజాన్ ఇండియా భాగస్వామ్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మెట్రోపాలిటన్ ఏరియా, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్ మార్గదర్శకత్వంలో హైదరాబాద్ నగరవ్యాప్తంగా ఆశ్రయ కేంద్రాల ఏర్పాటుకు కుదిరిన అవగాహన ఒప్పందంలో భాగంగా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ప్రతిరోజూ రహదారులపై ఎక్కువ సమయం గడిపే గిగ్ కార్మికులకు విశ్రాంతి, రీఛార్జ్, ప్రాథమిక సౌకర్యాల కోసం ఈ కేంద్రం ఉపయోగపడుతుంది. కొండాపూర్ కేంద్రం అన్ని ప్లాట్‌ఫామ్‌ల కార్మికులకు అందుబాటులో ఉంటుంది. గిగ్ కార్మికులకు అనుకూలమైన నగర వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమని సీఎంసీ తెలిపింది.

## ఉప్పొంగిన డ్రైనేజీ.. రోడ్డంతా మురుగునీరు



**గండిపేట్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్):** నార్సింగి సర్కిల్ పరిధిలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే ప్రధాన రహదారిపై డ్రైనేజీ ఉప్పొంగడంతో రోడ్డంతా మురు గునీరు ప్రవహిస్తోంది. దీంతో వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. మురుగునీరు రోడ్డుపై నిలిచిపోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు, దుర్వాసనతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, రహదారిపై నిలిచిన మురుగు నీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

## ఇఫ్తికార్ అహ్మద్‌ను పరామర్శించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.




**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 28 :** వనపర్తి పట్టణంలోని 22వ వార్డుకు చెందిన ఇఫ్తికార్ అహ్మద్ అనారోగ్యంతో గాంధీ చౌక్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం ఆస్పత్రికి వెళ్లి ఇఫ్తికార్ అహ్మద్‌ను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఇఫ్తికార్ అహ్మద్ త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇఫ్తికార్ అహ్మద్ ను పరామర్శించిన వారిలో గ ట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, గంధం పరంజ్యోతి, వెంకట్ సాగర్, రహీం, జోహేబ్ హుస్సేన్, అస్లాం, జబ్బార్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

## భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత పోరుబాట

విద్య, వైద్యం, ఉపాధి సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి :

డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదేర్ల వినయ్‌కుమార్




**కారేపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్) :** భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటి యువత విద్య, వైద్యం, ఉపాధి సమస్యలపై ఉద్యమించాలని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆదేర్ల వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. భగత్‌సింగ్ 119వ జయంతిని పురస్కరించుకుని సోమవారం డీవైఎఫ్ఐ సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగం, విద్య, వైద్యం వంటి ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. విద్య, వైద్యం సామాన్యులకు భారంగా మారుతున్నాయని పేర్కొన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరికీ విద్యార్హతలకు అనుగుణంగా ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో యువత, పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యువత తమ హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుముల భరత్, గడ్డం దీలీప్, గాదె నరేష్, తాళ్లూరి రాజా, కిన్నెర కిరణ్, వాడపల్లి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటల్లోనే ఆరోగ్యం క్రీడలతోనే వికాసం

జిల్లా విద్యాధికారి శారద

సిఐ రంజిత్ రావు





**పెద్దపల్లి జిల్లా సెప్టెంబరు 28 (లోకల్ గైడ్) :** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని జిల్లా విద్యాధికారి శారద, సీఐ రంజిత్‌రావు, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ అన్నారు. సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలను వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక వికాసం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు క్రీడల్లో ఆసక్తి పెంచుకుని నిరంతరం సాధన చేయాలని సూచించారు. ప్రతిభను మెరుగుపరుచుకుని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.జిల్లాలోని సుల్తానాబాద్, రామగుండం, మంథని, పెద్దపల్లి జోన్లకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా తలపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజయ్య, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ అంతటి పుష్పలత, సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, జిల్లా పీఈటీ అధ్యక్ష, కార్యదర్శులు దాసరి రమేష్, సురేందర్, నోడల్ అధికారి శోభారాణి, సుల్తానాబాద్ మండల కార్యదర్శి తాండ్ర ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను వారంలోగా పరిష్కరించాలి

కలెక్టర్ కె. హైమావతి



**సిద్దిపేట, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్):** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలను వారంలోగా పరిష్కరించి, తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికలతో వచ్చే వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీకిరణ్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, మొత్తం 120 అర్జీలు అందాయి.ప్రతి అర్జీని పరిశీలించిన కలెక్టర్, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయనే నమ్మకంతో ప్రజావాణికి వస్తారని, వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. తీసుకున్న చర్యలపై నివేదికలను వచ్చే వారం ప్రజావాణి కార్యక్రమంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ, సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## భారత ఎన్నికల కమిషన్ రద్దు చేయాలి

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు డిమాండ్ .




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ :** సర్ పేరుతో ఓట్ల తొలగింపు ప్రక్రియను బిజెపి రాజకీయ పబ్బం కోసం ఉపయోగ పడుతున్న కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ను వెంటనే తొలగించాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీర్పార్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ జిల్లా కార్యాలయం మద్దుం భవన్ లో భగత్ సింగ్ 119వ జయంతి ఉత్సవాల్లో భాగంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర లో నీ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన జ్యుడీషియల్ ఎలక్షన్ కమిషన్ నిర్వీర్యం చేస్తూ రాజకీయ కేంద్రాలుగా మార్చిందని ఆరోపించారు సర్ పేరుతో లక్షల ఓట్ల తొలగింపు వెనక రాజకీయ కుట్ర దాగి ఉందని దీన్ని యువత గమనించి పోరాడాలని కోరారు భగత్ సింగ్ దేశస్ స్వాతంత్రంలో తన ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు భగత్ సింగ్ ఆశయాలు నేటి యువతరానికి స్ఫూర్తిదాయకంగా మారుతున్నాయని అందుకు జంజీ పోరాటాలే నిదర్శనమని అన్నారు దేశవ్యాప్తంగా జంజీల పోరాటం రోజురోజుకు ఉధృతం అవుతుందని అందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న యువజన వ్యతిరేక విధానాలే కారణమని అన్నారు రోజురోజుకు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి అసహనంతో యువత పోరాటాల వైపు సాగుతున్నారని గుర్తు చేశారు ఈ వేడుకల్లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎనమల నవీన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ కోసం ఉద్యమాలను ఉధృతం చేస్తామని అన్నారు.భగత్ సింగ్ స్ఫూర్తితో మరిన్ని పోరాటాలకు శ్రీకారం చుడుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గద్దం నవీన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు గోపగోని ఉదయ్, పబ్బు వీరస్వామి ,అశోక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవారం ప్రజావాణిలో ప్రజలతో మమేకమైన సీఎంసీ కమిషనర్

-49 ఫిర్యాదులు స్వీకరణ.. పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ



**సైబరాబాద్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎంసీ కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను విని, సంబంధిత శాఖల అధిపతులతో సమీక్ష నిర్వహించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 49 ఫిర్యాదులు వచ్చాయి. అందులో టౌన్ ప్లానింగ్ -44, ఇంజనీరింగ్ -2, అర్బన్ బయోడైవర్సిటీ -2, రెవెన్యూ (ప్రాపర్టీ ట్యాక్స్) -1 ఫిర్యాదులు ఉన్నాయి. ప్రతి ఫిర్యాదును కమిషనర్ క్షుణ్ణంగా పరిశీలించి నిర్దేశిత గడువులో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఫిర్యాదుకు ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ, ట్రాకింగ్ లింక్ ఇవ్వడం ద్వారా ఫిర్యాదు స్థితిని ప్రజలు తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి పారదర్శక, సమర్థవంతమైన సేవలు అందించాలని కమిషనర్ సూచించారు.ద

## స్వర్గీయ భీమ్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి లోకల్ గైడ్ ప్రతినిధి సెప్టెంబర్ 28:** వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ న్యూ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు భీమ్ రెడ్డి కుటుంబాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పరామర్శించారు. ఇటీవల భీమ్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదివారం రాత్రి మృతుడు భీమ్ రెడ్డి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడు భీమ్ రెడ్డి సతీమణి రాధికతో ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ రెడ్డి మృతికి ఎమ్మెల్యే సంతాపం వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఆయనతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్ కుమార్ గౌడ్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# పేదింటికి వైద్య భరోసా..

# ప్రేమ్‌కు ఉచిత పక్షవాత చికిత్స

చికిత్స ఖర్చును భరిస్తున్న మిషన్ వాక్ ఫౌండేషన్.. నరేష్ చొరవతో డాక్టర్ రవి సహాయం




**కారేపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్):** ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని పేద కుటుంబానికి మిషన్ వాక్ ఫౌండేషన్ అండగా నిలిచింది. సింగరేణి మండలం కారేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన ప్రేమ్ పక్షవాతానికి గురై నిరంతర చికిత్స, శిక్షణ అవసరమైన పరిస్థితిలో ఉండగా, వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. విషయం తెలుసుకున్న మిషన్ వాక్ ఫౌండేషన్ ప్రేమ్‌కు ఉచితంగా పక్షవాత చికిత్స, పునరావాస శిక్షణ అందించేందుకు ముందుకొచ్చింది. ప్రేమ్ అనారోగ్యంతో కుటుంబ ఆదాయం తగ్గిపోవడంతో భార్య సుజాత పెట్రోల్ బంక్‌లో పనిచేస్తూ ఇద్దరు చిన్నారులతో కుటుంబాన్ని పోషిస్తోంది. భర్త వైద్యం, పిల్లల పోషణ బాధ్యతలు ఆమెపై పడటంతో కుటుంబ పరిస్థితి ఇబ్బందికరంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న మిషన్ వాక్ సభ్యుడు, కారేపల్లికి చెందిన గుగులోత్ నరేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి పరిస్థితిని డాక్టర్ బాదావత్ రవి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో మిషన్ వాక్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు లిడాక్టర్ బాదావత్ రవి (భౌతిక చికిత్స నిపుణుడు)లిను కలిసి ప్రేమ్ ఆరోగ్య పరిస్థితిని వివరించారు. కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ రవి చికిత్స కొనసాగించేందుకు భరోసా ఇచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రేమ్ పూర్తిగా కోలుకునే వరకు అవసరమైన చికిత్సకు అయ్యే ఖర్చును మిషన్ వాక్ ఫౌండేషన్ భరిస్తుందని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. దీంతో ప్రేమ్‌కు అవసరమైన పక్షవాత చికిత్స, పునరావాస శిక్షణ ప్రారంభమైంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద కుటుంబాల్లో వైద్యం నిలిచిపోకుండా సహాయం అందించాలనే ఉద్దేశంతో మిషన్ వాక్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన డాక్టర్ రవి, గుగులోత్ నరేష్, మిషన్ వాక్ ఫౌండేషన్‌కు ప్రేమ్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్ జి ఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

విజేత విద్యార్థులకు ఎమ్మెల్యే, ఎస్సీ

--ఎస్టీ కమిషన్ చైర్మన్ ఘన సన్మానం చేసి అభినందనలు తెలిపారు




**అక్బర్‌పేట-భూంపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్):** అక్బర్‌పేట-భూంపల్లి మండలం ఖాజీపూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (హా+ఖీ) ఆధ్వర్యంలో నిర్వహించిన సిద్దిపేట జిల్లా స్థాయి వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అభినందన, సన్మాన కార్య క్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి దుబ్బాక ఎమ్మెల్యే శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డితో పాటు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ శ్రీ బక్కి వెంకటయ్య హాజరయ్యారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులను వారు అభినందించి, విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు క్రీడల్లో మరింత ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ అంజయ్య, పీఈటీలు, విద్యార్థులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో నషా ముక్త్ యువ వికసిత్ భారత్ ర్యాలీ



**నారాయణపేట, సెప్టెంబర్ 28 :** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో "నషా ముక్త్ యువ వికసిత్భారత్" కార్యక్రమంలో భాగంగా సోమవారం నషా పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై యువతకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు నారాయణపేట జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా ఉప వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సిద్దప్ప జెండా ఊపి ప్రారంభించారు. ఆర్డీఓ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న సిబ్బంది నషా పదార్థాలకు దూరంగా ఉండాలని, యువత తమ భవిష్యత్తును ఆరోగ్యకరమైన మార్గంలో తీర్చిదిద్దుకోవాలని నినాదాలు చేస్తూ ప్రజలకు మరియు గ్రౌండ్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భం గా నషా పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని అవగాహన కల్పించారు. ముఖ్యంగా యువత నషా పదార్థాలకు ఆకర్షితులు కాకుండా క్రీడలు, విద్య, ఉపాధి, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై దృష్టి సారించాలని సూచించారు. నషా వ్యసనానికి గురైన వారు సమస్యను దాచకుండా అవసరమైన వైద్య మరియు కౌన్సెలింగ్ సహాయం పొందాలని సందేశాన్ని అందించారు. "నషా లేని యువత -- ఆరోగ్యవంతమైన సమాజం" అనే సందేశంతో నిర్వహించిన ఈ ర్యాలీలో వైద్య మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీకాంత్, డాక్టర్ సత్య ప్రకాష్ రెడ్డి ప్రోగ్రాం అధికారి, వైద్యాధికారి డాక్టర్ తిరుపతి, కోఆర్డినేటర్ విజయకుమార్, కార్యాలయ సిబ్బంది, ఈ ఎన్ ఏం లు, ఆశా కార్యక ర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలి

కలెక్టరేట్ ఏవో కు కాంగ్రెస్ వినతిపత్రం



**నారాయణపేట, సెప్టెంబర్ 28 :** ఎన్నికల సంఘం పనితీరు,ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తీవ్ర ఆందోళనలు వ్యక్తమ వుతున్న నేపథ్యంలో భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నారాయణపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కె. ప్రశాంత్ కుమార్ రెడ్డి సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఏఓకు వినతిపత్రం అందజేశారు. ఇటీవల కొన్ని జాతీయ పత్రికలలో పరిశోధనాత్మక కథనం ప్రకారం,ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు,వివేక్ జోషిలు గత పది నెలల్లో కనీసం 14 సందర్భాల్లో ఓటర్ల జాబితా,కొత్త ఓటర్ల నమోదు,ఓటర్ల పేర్ల తొలగింపు మరియు పునరుద్ధరణ,ఎన్నికల డేటా నిర్వహణ తదితర అంశాలపై అభ్యంతరాలను రికార్డులో నమోదు చేసినట్లు వెల్లడైందన్నారు. అదేవిధంగా, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 30 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాల నుంచి 13 కోట్లకు పైగా పేర్లు తొలగించబడినట్లు నివేదికలు పేర్కొంటున్నా యని ప్రశాంత్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంత భారీ స్థాయిలో జరిగే ఓటర్ల జాబితా సవరణలో ప్రతి అర్హుడైన ఓటరుకు తగిన నోటీసు, తన వాదనను వినిపించే అవకాశం, పేరును సరిచేసుకునే సమర్థవంతమైన ప్రక్రియ ఉండాలని ఆయన కోరారు.ఎన్నికల సంఘం లోని ఇద్దరు కమిషనర్లు పలు అంశాలపై లిఖితపూర్వకంగా అభ్యంతరాలు వ్యక్తం చేశారనే నివేదికలు వెలువడిన నేపథ్యంలో, ఈ వ్యవహారంపై పూర్తి పారదర్శకంగా విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందచేసిన వారిలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్.సలీం, అధికార ప్రతినిధి వి. సంతోష్ కుమార్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎండి.గౌస్,శ్రీనివాస్ రెడ్డి, విజయ్ గౌడ్,కృషా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జిల్లాస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు



**నారాయణపేట సెప్టెంబర్ 28:** నారాయణపేట జిల్లా ఎస్జీఎఫ్ అండర్ 14 అండర్ 17 బాల బాలికల జిల్లా స్థాయి క్రీడా పోటీలు సోమవారం జిల్లా కేంద్రంలో ని స్టేడియం మైదానంలో అట్టహాసంగా ప్రారంభమ య్యాయి.తేదీ 28, 29, 30, వాలీబాల్ కోకో కబడ్డీ పోటీలకు క్రీడలు జరగబో తున్నాయి. ఈ క్రీడలలో భాగంగా సోమవారం అండర్ 14 అండర్ 17 బాల బాలికల వాలీబాల్ క్రీడాలు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజు, మున్సిపల్ చైర్మన్ శ్వేత సత్య యాదవ్, ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి,డివైఎస్ఓ ఇన్చార్జ్ వెంకటేష్ శెట్టి కౌన్సిలర్లు రవికుమార్ యాదవ్ రాజేష్ ఘాట్ విద్యాశాఖ కార్యాలయ సూపర్డెంట్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొని క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడీలు నర్సింహులు రత్నయ్య వెంకటప్ప బాలరాజ్ సాయినాథ్ అనంత సేన మౌలాలి రామకృష్ణారెడ్డి రాజేశ్వరి స్వప్న పరంజ్యోతి పర్వీన్ బేగం రాజశేఖర్ శ్రీధర్ వేణుగోపాల్ భీరప్ప బసంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి బాక్సింగ్, జూడో పోటీలకు నకిరేకల్ గురుకుల విద్యార్థులు ఎంపిక

గోల్డ్ మెడల్స్ సాధించిన విద్యార్థులకు 'ఆసరా' స్వచ్ఛంద సేవా సంస్థ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం.



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ :** ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాక్సింగ్ జూడో పోటీలలో చెరువుగట్టులోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల ( టి జి ఎస్ డబ్ల్యు ఆర్ ఎస్/ జె సి (బి నకిరేకల్ ఎట్ చెరువు గట్టు) విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఈ పోటీలలో అండర్ 17 విభాగంలో ప్రతిభ చాటి గోల్డ్ మెడల్స్ సాధించిన ముగ్గురు విద్యార్థుల వివరాలు: సిహెచ్. నిపుణ్ (10వ తరగతి): బాక్సింగ్ (66-70 కేజీల విభాగం) -- గోల్డ్ మెడల్ బి. హరినాథ్ (10వ తరగతి): బాక్సింగ్ (54-57 కేజీల విభాగం) -- గోల్డ్ మెడల్ పి. ప్రతీక్ కుమార్ (ఇంటర్ ప్రథమ సంవత్సరం - ఎంపీసీ): జూడో యు/17 (55 కేజీల విభాగం) -- గోల్డ్ మెడల్ జిల్లా స్థాయిలో బంగారు పతకాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన ఈ విద్యార్థులను ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక చైర్మన్ మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా అభినందించి సన్మానించారు.విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి గురుకులానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈ. నర్సింగ్ రావు, వైస్ ప్రిన్సిపాల్ శశిధర్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ పి. ప్రసాద్, పీఈటీ కె. మహేష్, పీడీ కొంగరి వెంకటేశ్వర్లు, కోచ్‌లు రాము, శ్రీకాంత్, బోధనా సిబ్బంది , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నవంబర్ 21న హైదరాబాద్‌లో కేఎస్ చిత్ర 'చిత్రామృతం 3.0'

బినెక్సస్ మాల్ గ్రౌండ్స్‌లో భారీ సంగీత కచేరీ..

10 వేల మందికి పైగా ప్రేక్షకులు వచ్చే అవకాశం




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ (ప్రతినిధి) :** ప్రముఖ గాయని కేఎస్ చిత్ర మరోసారి హైదరాబాద్ ప్రేక్షకులను తన మధుర స్వరంతో అలరించేందుకు సిద్ధమయ్యారు. 'చిత్రామృతం 3.0' పేరుతో నిర్వహించనున్న భారీ సంగీత కచేరీ నవంబర్ 21న నెక్సస్ మాల్ సమీపంలోని నెక్సస్ మాల్ గ్రౌండ్స్‌లో జరగనుంది. జోరా, ఎన్ చాట్ మీడియా ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి సుమారు 10 వేల మంది ప్రేక్షకులు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు.కచేరీ వివరాలను వెల్లడించేందుకు సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేఎస్ చిత్ర పాల్గొని తన సంగీత ప్రయాణం, హైదరాబాద్‌తో తనకున్న అనుబంధం, రాబోయే కార్యక్రమం విశేషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు గాయకులు చిత్ర ఆలపించిన చిరస్మరణీయమైన పాటలను పాడి ఆమెకు సంగీత నివాళి అర్పించారు.చిత్రామృతం 3.0'లో పలు తరాల ప్రేక్షకులను అలరించిన కేఎస్ చిత్ర మధురగీతాలను ప్రత్యక్షంగా వినే అవకాశం అభిమానులకు లభించనుంది. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో అభిమానులు ఈ కచేరీకి తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు వినయ్ రెడ్డి, సంజయ్ రెడ్డి తెలిపారు.నవంబర్ 21న నెక్సస్ మాల్ గ్రౌండ్స్‌లో జరగనున్న ఈ సంగీత కచేరీ హైదరాబాద్‌లో చిత్ర నిర్వహిస్తున్న అతిపెద్ద కార్యక్రమాల్లో ఒకటిగా నిలవనుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కేఎస్ చిత్ర స్వరం, ఆమె పాటలతో ముడిపడిన మధుర జ్ఞాపకాలను అభిమానులు మరోసారి ప్రత్యక్షంగా ఆస్వాదించేలా కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. కచేరీ టికెట్లు 'తుంపన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు.

## సతీష్ కుటుంబానికి పగడాల మంజుల పరామర్శ

దశదిన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల



**శాంతినగర్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్):** రిజర్వ్ ఎస్ఐ హన్మకొండ సతీష్ దశదిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల పాల్గొని, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. సతీష్ చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, మొట్లగూడెం సర్పంచ్ పొడుగు పెంటయ్య, మాజీ ఎంపీటీసీ గద్దం వెంకటేశ్వర్లు, న్యాయవాది శ్రీనివాస్, అడప పుల్లారావు,హనుమకొండ రమేష్,ఉపేందర్, ఈసాల సందీప్, టీపీసీసీ వైరా అసెంబ్లీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త కనకం పవన్ కళ్యాణ్, కాటేపల్లి నవీన్ తదితరులు హాజరయ్యారు. వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సతీష్‌కు నివాళులర్పించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక



## శివరాంపల్లి ప్రభుత్వ పాఠశాలలో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్






రాజేంద్ర నగర్, ( లోకల్ గైడ్ ): విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని డి ఐ ఓ శిబా నాయక్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణకుమారి ఆదేశాల మేరకు శివరాంపల్లి జడ్ పి హెచ్ ఎస్ లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ఆధ్వర్యంలో (నషా ముక్త్ యువ వికసిత్ భారత్ సంకల్ప్ అభియాన్) ప్రోగ్రాం విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యసనాల వల్ల ఎలా మారాల్సి వస్తుందో, ఫ్లెక్సీలు ఆడియో ద్వారా అవగాహన కల్పించారు. విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించిన అనంతరం . ర్యాలీ నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు , భూక్యా నాయక్ డా. నిఖిల్ ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం ఏకపక్ష ధోరణికి నిరసనగా మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ నిరసన ర్యాలీలో ఏఐసీసీ కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్






మహేశ్వరం, ( లోకల్ గైడ్ ): ప్రజాస్వామ్యాన్ని ఓటర్ల హక్కులను కాపాడుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఏకపక్ష ధోరణికి నిరసనగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో చోటుచేసుకున్న అక్రమాలకు వ్యతిరేకంగా ఏఐసీసీ, టీపీసీసీ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న లక్ష్మారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నాయకులు, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వానికి అనుకూలంగా ఎన్నికల సంఘం వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి తీవ్ర విఘాతమని మండిపడ్డారు. ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలను ప్రశ్నిస్తూ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత లోపించిందని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని ఓటర్ల హక్కులను పరిరక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పోరాడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, వర్కింగ్ ప్రెసిడెంట్ లు,కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్ లు,అనుబంధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పందెం వాగు ఎస్ ఎన్ డి పి పనులను పరిశీలించిన సిఎంసి కమిషనర్ సృజన

– నాలా వెడల్పు, క్యారీయింగ్ కెపాసిటీ అక్రమాలపై సిటిజన్ కౌన్సెలింగ్ కీలక సూచనలు



గండిపేట సెప్టెంబర్ 28 లోకల్ గైడ్: నార్సింగి సర్కిల్ మణికొండ డివిజన్ పరిధిలో పందెం వాగు నాలాపై కొనసాగుతున్న రూ. 90 కోట్ల ఎస్ ఎన్ డి పి డ్రైనేజ్ ప్రాజెక్టు పనులను సీఎం సి కమిషనర్ సృజన జోనల్ కమిషనర్ చీఫ్ ఇంజనీరింగ్ ఎస్ ఎన్ డి పి ఇతర ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయిలో సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈ సిటిజన్ కౌన్సిలింగ్ వ్యవస్థాపక చైర్మన్ సీతారాం ధూళిపాళ, అధ్యక్షుడు బి ఉపేంద్ర నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్ పలు కీలక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. పండెన వాగు నాలా అలైన్మెంట్ వెడల్పులో ఉన్నట్లు పేర్కొన్న వ్యత్యాసాలను వివిధ ప్రాంతాలలోని ఆక్రమణలు, బుల్కాపూర్ నాలా పరిస్థితిని కౌన్సిల్ ప్రస్తావించింది. నాలా వెడల్పు ఇరిగేషన్ శాఖ ఎన్‌ఓసీలో పేర్కొన్న కొలతలు ప్రస్తుత పరిస్థితిని సాంకేతికంగా పునపర్శీలించాలని వారు కోరారు. అదేవిధంగా పంచవటి కాలనీ సమీపంలో ని షేక్పేట్ కల్వర్ట్ క్యారీయింగ్ కెపాసిటీ పై వ్యవస్థాపక చైర్మన్ సీతారాం ధూళిపాళ ప్రత్యేకంగా దృష్టి సారించారు. భారీ వర్షాల సమయంలో గరిష్ట వరద ప్రవాహాన్ని తట్టుకునేలా తగిన హైడ్రాలిక్ సామర్థ్యాన్ని నిర్ధారించాలని వారు కోరారు. అదేవిధంగా అంజలి గార్డెన్స్ డ్రైనేజీ సమస్యపై స్థానిక ప్రజలు ఆందోళన గురవుతున్నారని వారు తెలిపారు. అంజలి గార్డెన్స్ లోని టీం ఫోర్ స్పేస్ కన్స్ట్రక్షన్ కు సంబంధించిన అనుమతులు లేని డ్రైనేజ్ పైప్ లైన్ ఏర్పాటు స్థానిక ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు ది సిటిజన్ కౌన్సిల్ సిఎంసి కమిషనర్ దృష్టికి తీసుకు వచ్చిందని తెలిపారు. ఈ డ్రైనేజ్ లైన్ వల్ల నివాస ప్రాంతాలపై పడుతున్న ప్రభావం డ్రైనేజీ ప్రవాహం భవిష్యత్తులో తలెత్తే సమస్యలపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని కౌన్సిల్ వివరించారు. సంబంధిత లైన్ కు అనుమతులు, సాంకేతిక అనుమతి నిబంధనాల అనుసరణ ను పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. మర్రిచెట్టు, పంచవటి కాలనీ రోడ్డు విస్తరణ, విజేత సూపర్ మార్కెట్ నుండి చిత్రపురి మోడల్ రోడ్డు వరకు ప్రతిపాదిత వెంటనే ప్రారంభించాలని కోరారు. కాలుష్య సమస్యలను కూడా కౌన్సిల్ అధికారుల దృష్టికి తీసుకువచ్చింది. డ్రైనేజ్ ప్రాజెక్టు కు అమల్లో ఉన్న నాలా వెడల్పు క్యారియింగ్ కెపాసిటీ, ఆక్రమణల తొలగింపు, చట్టబద్ధత రోడ్ల పునరుద్ధరణ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఈ సిటిజన్ కౌన్సిల్ సిఎంసి కమిషనర్ను కోరారు. దీనిపై పేర్కొన్న అంశాలపై సంబంధిత అధికారులు సమన్వయంతో పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సిఎంసి కమిషనర్ ఆదేశించారు

## రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున.

నల్లగొండలో జరిగే బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలిరావాలి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : రైతు సంఘం జాతీయ మహాసభలను నవంబర్ 15 నుంచి 20వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహిస్తున్న సందర్భంగా, మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ నల్లగొండ మండలం అనంతారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పాలడుగు నాగార్జున మాట్లాడుతూ, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ మహాసభలకు రైతులు పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని, రైతుల మోటార్లకు విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేస్తామనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.రైతులకు సమగ్రంగా ఉపయోగపడే విధంగా పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని కోరారు.ప్రస్తుత వ్యవసాయ సీజన్‌లో విద్యుత్ కోతల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వ్యవసాయ అవసరాలకు సరిపడా నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని అన్నారు. వ్యవసాయ రంగానికి అవసరమైన విద్యుత్, సాగునీరు, పంటలకు గిట్టుబాటు ధర వంటి అంశాలపై ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు వేలాదిగా రైతులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతాంగ సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించి, వాటి పరిష్కారం కోసం జరిగే ఈ మహాసభల్లో రైతులు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతారం గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు కొండ అనురాధ, మండల కమిటీ సభ్యులు , పోలే సత్యనారాయణ, కొండ వెంకన్న, మానుపాటి ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి రాములు అంజయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు,లికలెక్టర్ స్నేహ శబరిష్.

ప్రతీ ఒక్క ఉద్యోగి ఆన్లైన్లో ముఖ చిత్రం హాజరులో నమోదు చెయ్యాలి,

– కలెక్టర్ స్నేహ శబరిష్.





లోకల్ గైడ్ సెప్టెంబర్ 28 : మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్.కలెక్టర్ స్నేహ శబరిష్. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్, ఆర్డీవో, ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (225) అర్జీలు, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి అర్జీని సంబంధిత శాఖల అధికారులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ ఉద్యోగులు, అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ప్రతీ ఒక్కరూ ఆన్లైన్ ముఖ చిత్రం హాజరులో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో, మహబూబాబాద్ ఆర్డీవో కార్యాలయాలు, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ రెవిన్యూ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల (ఇంచార్జ్) పురుషోత్తం లతో కలిసి,వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం పై వెంటనే చర్యలు చేపట్టాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పిన వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ... ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. గురుకుల హాస్టల్స్, ప్రభుత్వ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనకు కావలసిన ప్రతిపాదనలను సంక్షేమ శాఖల స్పెషల్ అధికారులు సత్వరమే అందజేయాలన్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదు కోసం పట్టభద్రులైన ఓటర్లు ఉద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 93 ) అర్జీలను ప్రజలు అందజేయగా మహబూబాబాద్ , ఆర్డీవో కార్యాలయాల్లో ( 03 ), ఎంపీడీవో కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలు ( 123 ) వచ్చాయి.ఈ ప్రజావాణిలో కార్యక్రమంలో డిఆర్ఓ నాగలక్ష్మి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డివిఎచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, సిపిఓ శ్రీనివాసరావు, డిహెచ్ఎస్ఓ జీ. మరియన్న, అన్ని విభాగాల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనులకు దూరంగా ఐటీడీఏ భవనం వద్దు

-- జాతీయ రహదారి పక్కనే నిర్మించాలి




ములుగు జిల్లా ఏటూరునాగారం, లోకల్ గైడ్ : ములుగు జిల్లా షెడ్యూల్డ్ ఏరియా పరిధిలో గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న ఏటూరునాగారం ఐటీడీఏ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి గిరిజనులకు సులభంగా చేరుకునే రహదారి పక్కన ఉన్న స్థలాన్నే ఎంపిక చేయాలని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గిరిజనులకు రవాణా సౌకర్యం లేని మారుమూల ప్రాంతంలో నూతన భవనాన్ని నిర్మించే ప్రతిపాదనను వెంటనే పునఃపరిశీలించాలని కోరుతూ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఐటీడీఏ చరిత్రను విస్మరించవద్దు ఏటూరునాగారం ఐటీడీఏ ఏర్పాటు వెనుక గిరిజనుల దీర్ఘకాలిక పోరాటం, వారి అభివృద్ధి పట్ల అప్పటి పాలకులు తీసుకున్న నిర్ణయాలు ఉన్నాయని డోలు దెబ్బ నాయకులు గుర్తుచేశారు. గతంలో వరంగల్--హనుమకొండ ప్రాంతంలో కార్యాలయం కొనసాగుతున్న సమయంలో గిరిజన ప్రాంత ప్రజలకు పరిపాలన, సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, విద్య, వైద్యం, భూమి తదితర సమస్యల పరిష్కారం కోసం ఇబ్బందులు ఎదురయ్యాయని తెలిపారు. అందుకే గిరిజన ప్రాంతంలోనే ఐటీడీఏ కార్యాలయం ఉండాలనే ఉద్దేశంతో 1985లో ఏటూరునాగారానికి మార్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం ఐటీడీఏ కార్యాలయం జాతీయ రహదారి సమీపంలో ఉండటంతో ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ మండలాలు, మారుమూల గ్రామాల నుంచి వచ్చే గిరిజన ప్రజలకు రవాణా పరంగా సౌకర్యంగా ఉందని తెలిపారు. బస్సు దిగిన వెంటనే ఐటీడీఏ కార్యాలయానికి చేరుకునే అవకాశం ఉండటం వల్ల వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, దివ్యాంగులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే దరఖాస్తుదారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని వివరించారు.

మారుమూల శివారులో నిర్మిస్తే గిరిజనులపై అదనపు భారం

ఐటీడీఏ నూతన భవనాన్ని ఎక్కెల--భూటారం వైపు మారుమూల శివారులో నిర్మించాలనే ప్రయత్నాలు జరుగుతున్నట్లయితే వాటిని వెంటనే నిలిపివేయాలని డోలు దెబ్బ డిమాండ్ చేసింది. ప్రతిపాదిత ప్రాంతం జాతీయ రహదారికి సుమారు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉండటం వల్ల అక్కడికి చేరుకోవడానికి ప్రత్యేక వాహనం అవసరమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంది. ఏజెన్సీ ప్రాంతంలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు ఇప్పటికే 100 నుంచి 150 కిలోమీటర్ల వరకు ప్రయాణించి ఐటీడీఏ కార్యాలయానికి వస్తున్నారని, అలాంటి ప్రజలను మరో నాలుగు కిలోమీటర్లు రవాణా సౌకర్యం లేని ప్రాంతానికి వెళ్లే పరిస్థితిలోకి నెట్టడం సమంజసం కాదని అన్నారు. ఐటీడీఏ కార్యాలయం ప్రజల కోసం ఉండాలి కానీ ప్రజలకు దూరంగా ఉండేలా నిర్మించడం వల్ల దాని ఉద్దేశమే దెబ్బతింటుందని పేర్కొన్నారు. ముఖ్యంగా పెన్షన్లు, భూ సమస్యలు, పోడు భూములు, అటవీ హక్కులు, విద్య, ఉపాధి, గిరిజన సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, విద్యార్థుల సమస్యలు, గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన దరఖాస్తుల కోసం వచ్చే ప్రజలకు రవాణా ఖర్చు, సమయం మరింత పెరుగుతుందని తెలిపారు.

సర్వే నంబర్ 209లో ప్రభుత్వ భూమి కేటాయించాలి

సమాచార హక్కు చట్టం--2005 ద్వారా ఏటూరునాగరం తహసీల్దార్ కార్యాలయం నుంచి 27-11-2013న పొందిన ప్రభుత్వ భూముల వివరాల ప్రతులను అధికారులకు సమర్పిస్తున్నట్లు డోలు దెబ్బ నాయకులు తెలిపారు. వారి వివరాల ప్రకారం ఆకులవారి ఘనపురం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 203లో సుమారు 271 ఎకరాలు, సర్వే నంబర్ 209లో సుమారు 125.26 ఎకరాల భూమి ప్రభుత్వ భూమిగా ఉన్నట్లు రికార్డుల్లో పేర్కొన్నారని తెలిపారు. సర్వే నంబర్ 209లో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిలో సుమారు 10 ఎకరాలను ఐటీడీఏ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సర్వే నంబర్ 247లో ఉన్న భూమిని కూడా పరిశీలించి, ప్రభుత్వానికి అందుబాటులో ఉన్న అనుకూలమైన స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు. భూ రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి, ప్రజలకు రవాణా సౌకర్యం కలిగే ప్రాంతాన్ని శాస్త్రీయంగా ఎంపిక చేయాలని సూచించారు.

ఇతర శాఖలకు కేటాయించిన స్థలంలో ఐటీడీఏ నిర్మాణం వద్దు

హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ తదితర శాఖలకు కేటాయించిన స్థలాన్ని ఐటీడీఏ భవన నిర్మాణానికి ఉపయోగించకుండా ప్రత్యామ్నాయ ప్రభుత్వ భూమిని ఎంపిక చేయాలని డోలు దెబ్బ కోరింది. ఇప్పటికే ఆయా శాఖల కార్యకలాపాలకు కేటాయించిన భూములను మార్చడం వల్ల భవిష్యత్‌లో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంది. ఐటీడీఏ నూతన భవనం కోసం ప్రత్యేకంగా 10 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించి, భవిష్యత్‌లో కార్యాలయ విస్తరణ, పార్కింగ్, ప్రజల కోసం వేచి ఉండే ప్రదేశం, ఇతర అవసరాలకు కూడా ఉపయోగపడేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని డిమాండ్ చేసింది.

2020లోనూ ఇదే అంశంపై అభ్యంతరం

గతంలో కూడా ఐటీడీఏ కార్యాలయాన్ని గిరిజన ప్రాంతానికి దూరంగా తరలించే ప్రయత్నాలపై మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర కమిటీ అభ్యంతరం వ్యక్తం చేసి ప్రజాభిప్రాయాన్ని అధికారుల దృష్టికి తీసుకువచ్చిందని నాయకులు తెలిపారు. ప్రస్తుతం మరోసారి మారుమూల ప్రాంతంలో నూతన భవన నిర్మాణ ప్రతిపాదనలు తెరపైకి వస్తే గిరిజన సంఘాలు, ప్రజలు దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని స్పష్టం చేశారు. ఐటీడీఏ అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యాలయం కాదని, ఏజెన్సీ ప్రాంత గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రధాన కేంద్రంగా పనిచేసే సంస్థ అని పేర్కొన్నారు. అలాంటి సంస్థను ప్రజలకు అందుబాటులో ఉండే ప్రాంతంలోనే ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

అధికారులు వెంటనే స్థల పరిశీలన చేయాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, జిల్లా కలెక్టర్, సంబంధిత రెవెన్యూ అధికారులు, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్థలాన్ని స్వయంగా పరిశీలించి ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారి, బస్సు సౌకర్యం, భవిష్యత్ అవసరాలు, ప్రజల రాకపోకలు, ప్రభుత్వ భూముల లభ్యత వంటి అంశాలపై సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే తుది నిర్ణయం తీసుకోవాలని కోరారు. గిరిజనుల సంక్షేమం కోసం ఏర్పాటైన ఐటీడీఏను గిరిజనులకు దూరం చేసే నిర్ణయాలు తీసుకుంటే భవిష్యత్‌లో తీవ్ర ప్రజా వ్యతిరేకతకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రస్తుత ప్రాంతం లేదా దానికి సమీపంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న ప్రభుత్వ భూమిలోనే నూతన ఐటీడీఏ భవనం నిర్మించాలని డోలు దెబ్బ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గిరిజనుల ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకపక్షంగా స్థల నిర్ణయం తీసుకోకుండా, వెంటనే ప్రతిపాదిత స్థలాన్ని పునఃపరిశీలించి సర్వే నంబర్ 209లో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమిని ఐటీడీఏ నూతన భవనానికి కేటాయించే దిశగా చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మన్య సీమ డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య తుడుందెబ్బ జాతీయ ఉపాధ్యక్షులు పోదెం కృష్ణ ప్రసాద్, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి వట్టం జనార్ధన్, ఈసం రాజు, తాటి నాగరాజు, చేల శమంతకమణి తదితర నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ల భవనాల శాఖ మంత్రి పేరుకే గొప్ప అభివృద్ధిలో శూన్యం.

చేత కానీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

బిజెపి రాష్ట్రనాయకులు, నల్లగొండ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పిల్లి రామరాజు యాదవ్.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.: నల్గొండ జిల్లాలో రోడ్ల దుస్థితిపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు బీజేపీ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నల్లగొండ పిల్లి రామరాజు యాదవ్ ఆధ్వర్యంలో డ్డివారి గూడెం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర. 7,8,9 మరియు 10 డివిజన్ల పరిధిలోని గంధంవారి గూడెం,మెయిన్ రోడ్ నుండి అక్కలాయి గూడెం,గంధంవారి గూడెం, నుండి నడ్డివారి గూడెం,లాలాయిగూడెం,చింతభావి గుడెం వరకు




రోడ్ల పనులు వెంటనే ప్రారంభించాలి అని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పాదయాత్ర చేయటం జరిగింది ఈ పాదయాత్ర కు మద్దతుగా: 10 వ డివిజన్ కార్పొరేటర్ పిల్లి కృష్ణంరాజు యాదవ్ , 7,8,9,10 డివిజన్ ల పరిధిలో ని ప్రజలు వెంట రావడం జరిగింది. పాద యాత్ర మధ్యలో పోలీస్ వారు అడ్డుకొవడం జరిగింది. అనంతరం పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం కోసం పాదయాత్ర చేస్తున్నావ్ నన్ను నా వెంట నడిచే వారిని స్థానిక మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారం ఉంది అని పోలీస్ ల ను పంపించి ఇబ్బంది పెట్టె ప్రయత్నం చేస్తున్నారు గాలి మాటలు చెప్పి గాలి మోటార్ లల్లో తిరుగుతున్నడే తప్ప ప్రజల సమస్యల ను ఏ నాడు పట్టించు కోలేదు ఆర్ అండ్ బి శాఖ మంత్రి అయి ఉండి జిల్లా కేంద్రం చుట్టూ ఉన్నా గ్రామాలకె రోడ్లు వేయని దుస్థితి ముఖ్యం గా కార్పొరేషన్ విలీనం గ్రామాల ప్రజల దుస్థితి గోరంగా ఉన్నది టాక్స్ మంత్రం కార్పొరేషన్ స్థాయిలో కట్టించుకుంటూ రోడ్లు మరమ్మతులు, పరిశుభ్రత, నీటి వసతులు కలిపించక పోవడం దారుణం అని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ సత్యనారాయణ కి 7,8,9,10 డివిజన్ పరిధిలో ని రోడ్ల సమస్యలు పరిష్కారం చేయాలనీ వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో బీజేపీ కాంటెస్టెడ్ కార్పొరేట్ లు కందుల శ్రీను, పర్వతం శరత్,పిల్లి సత్యవతి బీజేపీ గుర్రంపూడ్ మండలం అధ్యక్షులు మామిడి వినోద్, బీజేపీ నాయకులు, ముంత సైదులు,బూడిగే భారత్,బోడ వంశీ,జెరరిపోతుల స్వామి,దండుగల కొండల్,రాజేందర్, బిపంగి చంటి, దాసరి ఈశ్వర్,వెంకన్న, పిల్లి శంకర్, కోటేష్, ప్రజ్జురు వార్డు మెంబర్ నాగరాజు,7,8, 9,10వార్డుల ప్రజల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కబ్జా కోరల నుంచి కాపాడండి..సీపీఐ డిమాండ్

–కానమెట్టు సర్వే నంబర్ 41/13 లో రూ.300 కోట్ల భూమి కబ్జా..తహసీల్దార్ కు వినతి





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): శేరిలింగంపల్లి మండలం కానమెట్టు సర్వే నంబర్ 41/13 లోని రెండు ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని ఐరన్ షీట్లు నాటి కబ్జా చేస్తున్న వారి నుంచి కాపాడాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు టి. రామకృష్ణ, శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె.చందు యాదవ్ శేరిలింగంపల్లి తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. సుమారు రూ. 300 కోట్ల విలువైన ఈ భూమిని వెంటనే బ్లూ షీట్లు తొలగించి స్వాధీనం చేసుకుని కబ్జాదారులను అరెస్టు చేయాలని కోరారు. ఈ భూమిని ప్రభుత్వ అవసరాలకు లేదా పేదల డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రాన్ని తహసీల్దార్ సానుకూలంగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కె. సుధాకర్, రామస్వామి, ఎస్.కొండలయ్య, ఎస్. వాసు, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యమ్మకు వెంటనే పింఛన్ మంజూరు చేయాలి

అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్



లోకల్ గైడ్,తాండూరు :పట్టణం మాణిక్య నగర్ కు చెందిన బుడగ జంగం భాగ్యమ్మకు వెంటనే వితంతు పింఛన్ మంజూరు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం తాండూర్ డివిజన్ కార్యదర్శి బుడగ జంగం వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తాండూరు ఆర్డీవో కార్యాలయం ప్రజావాణిలో దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ భర్త చనిపోయి పది సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ అధికారుల అలసత్వం కారణంగా ఆమెకు పింఛన్ మంజూరు చేయడం లేదని విమర్శించారు. సంబంధంలేని కారణాలు చూపిస్తూ 14వ వార్డు అభివృద్ధి అధికారి పింఛన్ నిలిపివేస్తున్నట్లు ఆరోపించారు. దళితులంటే అధికారులకు ఎందుకు ఇంత చిన్నచూపు అని ప్రశ్నించారు. 62 సంవత్సరాల వృద్ధురాలిని మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిప్పుకోవడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఆమెకు వెంటనే పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని, లేనిపక్షంలో అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం డివిజన్ నాయకులు మోడెమ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి


# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**లోకల్ గైడ్/ సంగారెడ్డి :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన అర్జీలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్లు సంగీత, పాండు పాల్గొని ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలను స్వయంగా ఆలకించిన కలెక్టర్, సంబంధిత శాఖల అధికారులకు దరఖాస్తులను పంపించి, వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు . ప్రజావాణిలో మొత్తం 65 వినతులు అందినట్లు అధికారులు తెలిపారు. వాటిలో సంగారెడ్డి డివిజన్‌కు12 , నారాయణఖేడ్ డివిజన్‌కు 05,జహీరాబాద్ డివిజన్‌కు 05,అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని , కలెక్టరేట్‌కు 43 దరఖాస్తులు అందాయని, అందోల్ డివిజన్‌కు ఎలాంటి వినతులు అందలేదని వెల్లడించారు.ప్రజావాణిలో ప్రధానంగా రెవిన్యూ, హౌసింగ్,పెన్షన్లు, పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ ,మిషన్ భగీరథ గ్రిడ్, పోలీస్,సోషల్ వెల్ఫేర్ ,సెర్వే ఀ ల్యాండ్ రికార్డు , మహిళా ,శిశు, వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, పి సి బి ,ఎల్ డి ఏం ,వైద్య ఆరోగ్య శాఖ .మునిసిపల్ శాఖలకు సంబందించిన పిర్యాదులు అందాయి .ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ జానకిరెడ్డి, డీఆర్డీఓ జ్యోతి, సంగారెడ్డి ఆర్డీఓ రాజేందర్, బీసీ సంక్షేమాధికారి జగదీష్, సాంఘిక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# బాధలో బాసటగా ..

### ఆదిలాబాద్ పట్టణంలో కంది శ్రీనివాస రెడ్డి పరామర్శలు

### పలువురికి ఆర్థిక సాయాలు



**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 28 :** ఆదిలాబాద్ : ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్నవారి కుటుంబాలకు ,అనారోగ్యంతో బాధపడుతున్న వారి చెంతకు వెళ్లి వారికి కొండంత ధైర్యాన్ని ఇస్తారు ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి. సోమవారం ఆయన ఆదిలాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న రవీంద్ర నగర్ లోని బేల మండలం గూడ గ్రామానికి చెందిన మురళీధర్ టాక్రె, పట్టణంలోని తాటిగూడ కాలనికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాబు బాయ్ , క్రాంతినగర్ కాలనిలో చేతి ఫ్రాక్చర్ తో బాధపడుతున్న బేల మండలం సిర్సన్న గ్రామానికి చెందిన కనిపెల్లి వెంకన్న నివాసానికి వెళ్లి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాబు బాయ్ , వెంకన్నలకు ఆర్థిక సాయం అందించారు.ఆయన వెంట ఆత్మకమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశోక్ రెడ్డి , నాయకులు కొండ గంగాధర్, ఇజ్జగిరి సంజయ్, రాందాస్ నాక్లే, దహెగావ్ సర్పంచ్ బొక్రె శంకర్, ఉప సర్పంచ్ మున్నా తదితరులున్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 28 లోకల్ గైడ్ :** కామారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 117 ఫిర్యాదులు, వినతులు అందినట్లు తెలిపారు. ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, ప్రతి ఫిర్యాదును నిబంధనల ప్రకారం సమగ్రంగా పరిశీలించి, అర్హత మేరకు సత్వర పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువస్తున్నందున, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, వారి సమస్యలను సానుకూలంగా విని నిబంధనల పరిధిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విక్టర్, డీఆర్ఓ పాండు, సీఈఓ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టి యు డబ్ల్యూ జే హెచ్ 143 సభలో

# పాల్గొన్న ప్రముఖ వ్యాపారవేత్త సయ్యద్ ఇక్బాల్



**లోకల్ గైడ్,వికారాబాద్ :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అల్లం నారాయణ నేతృత్వంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక సమావేశంలో వికారాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక వేత్త మహమ్మద్ ఇక్బాల్ ప్రత్యేక ఆహ్వానితుడిగా పాల్గొన్నారు. జర్నలిస్టుల సంక్షేమం, సమాజంలో మీడియా పాత్ర మరియు ప్రస్తుత సామాజిక-ఆర్థిక అంశాలపై చర్చించేందుకు ఈ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకుడు అల్లం నారాయణతో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు ప్రసంగించారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇక్బాల్, ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన జర్నలిజం సమాజ పురోగతికి ఎంతో కీలకమని కొనియాడారు. రాత్రింబవళ్ళు కష్టపడి సమాజంలో నిజాలను వెలికితీస్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్న విలేకరుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి, వారి హక్కుల సాధనకు అల్లం నారాయణ వహిస్తున్న నాయకత్వాన్ని ఆయన అభినందించారు. పత్రికా రంగానికి, జర్నలిస్టుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి వికారాబాద్ వికారాబాద్ వైస్ ప్రెసిడెంట్ అర్థ సుధాకర్ రెడ్డి బీజేపీ మాజీ మండల అధ్యక్షులు బీసీ సెల్ నెంబర్ సుప్రభాత్ పటేల్ టిఆర్ఎస్ పార్టీ చంద్రప్రియ సీనియర్ పాత్రికేయ మిత్రులు రవి, గోపాల్ పలువురు పాత్రికేయులు, మిత్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అధిష్టాన నిర్ణయం వికారాబాద్ నియోజకవర్గంలో

# డాక్టర్ మెతుకు ఆనంద్‌కే మళ్లీ అవకాశం!

### - కెసిఆర్ హయంలో ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల గుండెలో నిలిచిన మాజీ సీఎం కేసీఆర్





**లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడు, వికారాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు (ఎమ్మెల్యే) డాక్టర్ మెతుకు ఆనంద్. వృత్తిరీత్యా శస్త్రచికిత్స నిపుణుడైన (మాస్టర్ ఆఫ్ సర్జరీ) ఆయన, ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అసెంబ్లీలో ప్రతిధ్వనించిన ఆయన గొంతుక,నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఆయనకు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి.తొలి జీవితం మరియు విద్య జననం: డాక్టర్ మెతుకు ఆనంద్ 1974 జూన్ 4న వికారాబాద్ జిల్లా, ధరూర్ మండలం, కెరెల్లి గ్రామంలో జన్మించారు. విద్యాభ్యాసం: హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీ నుండి ఎం బి బి ఎస్ పూర్తి చేశారు. ఆ తర్వాత విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలోని వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీ నుండి మాస్టర్ ఆఫ్ సర్జరీ ( ఎంఎస్ ) పట్టా పొందారు. వైద్య వృత్తి ఀ తెలంగాణ ఉద్యమం: రాజకీయాల్లోకి రాకముందు ఆయన వైద్యుడిగా అనేకమందికి సేవలందించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో “తెలంగాణ డాక్టర్స్ జేఏసీ” అధ్యక్షుడిగా క్రియాశీలక పాత్ర పోషించారు. రాజకీయ ప్రయాణం (బిఆర్ఎస్ పార్టీ) పార్టీలో చేరిక: తెలంగాణ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై ఆయన భారత్ రాష్ట్ర సమితి (అప్పటి టిఆర్ఎస్) పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి: 2013-2014 కాలంలో వికారాబాద్ నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. ఎమ్మెల్యేగా విజయం (2018): 2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి, సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై విజయం సాధించి తొలిసారి శాసనసభలో అడుగుపెట్టారు. వికారాబాద్ లో ఆయన చేసిన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం 2022 జనవరి 26న ఆయనను వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా నియమించింది. ప్రజాక్షేత్రంలో వినూత్న కార్యక్రమం: “మీతో నేను”డాక్టర్ మెతుకు ఆనంద్ ప్రారంభించిన అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమాలలో “మీతో నేను” ఒకటి. ప్రజల వద్దకే నాయకుడు: ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి నేరుగా వెళ్లి ప్రజలను కలిసేవారు“మీతో నేను” కార్యక్రమం -- ప్రజల వద్దకే పారదర్శక పాలన సమాజంలో సామాన్యుల సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటికి తక్షణ పరిష్కారం అందించే లక్ష్యంతో ప్రారంభమైన “మీతో నేను” కార్యక్రమం ప్రజాదరణ పొందుతోంది. ప్రభుత్వం మరియు ప్రజల మధ్య ఉన్న దూరాన్ని తగ్గించి, పాలనను మరింత వేగవంతంగా, పారదర్శకంగా మార్చడంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులు స్వయంగా గ్రామాలు, ఉదయం ఏడు గంటల్లో స్థానిక ప్రాంతాలను సందర్శించి ప్రజలతో ముఖాముఖి సమావేశమవుతున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పరిష్కరించారు. స్పాట్ సొల్యూషన్: తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పెన్షన్లు వంటి స్థానిక సమస్యలను నేరుగా తెలుసుకుని, అధికారులతో సమీక్షించి అక్కడికక్కడే పరిష్కారానికి చర్యలు తీసుకునేవారు. పారదర్శకత: ప్రభుత్వ పథకాలు చివరి లబ్ధిదారునికి సైతం చేరుతున్నాయా లేదా అని స్వయంగా పరిశీలించేవారు.ఎమ్మెల్యేగా చేపట్టిన ముఖ్యమైన అభివృద్ధి పనులు వైద్య ఀ ఆరోగ్య రంగం: స్వయంగా శస్త్రచికిత్స నిపుణుడు కావడంతో వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునీకరించడంలో కీలక పాత్ర పోషించారు. ఆధునిక వైద్య పరికరాలు, అత్యవసర వైద్య సదుపాయాలు మరియు అంబులెన్స్ సౌకర్యాలను మంజూరు చేయించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉచిత వైద్య శిబిరాలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి పేదలకు ఉచిత వైద్యం అందేలా చూశారు. సాగునీరు మరియు తాగునీరు: మిషన్ భగీరథ: వికారాబాద్ పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందేలా పర్యవేక్షించారు. మిషన్ కాకతీయ: స్థానిక చెరువులను పునరుద్ధరించి పూడికతీత పనులు చేపట్టడం ద్వారా భూగర్భ జలమట్టం పెరిగేలా చేసి వ్యవసాయానికి నీరందించారు. రోడ్లు ఀ మౌలిక సదుపాయాలు: వికారాబాద్ పట్టణంలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేయించారు. గ్రామీణ ప్రాంతాలను పట్టణంతో అనుసంధానించే బీటీ (బిట్ ) రోడ్లు లింక్ రోడ్లను నిర్మించారు. విద్యా రంగంలో ప్రగతి: ప్రభుత్వ పాఠశాలలు మరియు గురుకుల విద్యాలయాల మౌలిక సదుపాయాలను మెరుగుపరచి, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులోకి తెచ్చారు.వృత్తి పట్ల నిబద్ధత, ప్రజల పట్ల జవాబుదారీతనంతో పనిచేస్తూ వికారాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి డాక్టర్ మెతుకు ఆనంద్ నిరంతరం శ్రమిస్తున్నారు. కెసిఆర్ చేసిన పథకాలను తెలంగాణ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కాకుండా దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలిచారు వ్యవసాయ రంగానికి చేయూత రైతుబంధు ఎకరానికి ఏడాదికి 10000 రూపాయలుఉచిత విద్యుత్తు రైతులకు సాగునీటి కొరత తీర్చేందుకు ఉచిత విద్యుత్, చేతి వృత్తుల ప్రోత్సహం గొర్రెల పంపిణీ చేప పిల్లల విడుదల గౌడ్ సోదరులకు వైన్స్ షాపుల్లో దళిత కుటుంబాలకు రిజర్వేషన్లు దళిత కుల వృత్తుల కుటుంబాలకు 10 లక్షల ఆర్థిక సాయం లక్ష్మి కళ్యాణ్ షాద్ ముబారక్ కంటి వెలుగు కాళేశ్వరం ప్రాజెక్ట్ అతిపెద్ద మల్టీ స్టేజ్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా కాళేశ్వరాన్ని నిర్మించి లక్షలాది ఎకరాలకు నీరు అందించిన ఘనత మన కేసీఆర్ ది వికారాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు కేసిఆర్ చేసిన పథకాలను వివరిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరిస్తారు.

# అశ్వారావుపేటలో నూతన బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

### అక్టోబర్ 12 వరకు గడువు

### అక్టోబర్ 16న కలెక్టర్ సమక్షంలో డ్రా పద్ధతిన ఎంపిక




**లోకల్ గైడ్ : ?అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని అశ్వారావుపేట మున్సిపాలిటీలో నూతనంగా ఒక బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటుకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ విడుదలయింది. ఈ మేరకు అశ్వారావుపేట ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఒక ప్రకటనలో వివరాలు వెల్లడించారు. 21 సంవత్సరాలు నిండిన అర్హత గల అభ్యర్థులు నిర్దేశిత పత్రాలతో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అవసరమైన పత్రాలు ఀ రుసుము వివరాలు నిర్దేశిత ఫార్మాట్ ఫారం-1 (ఎ) లో దరఖాస్తు చేసుకోవాలని, ?ప్రతి దరఖాస్తుకు తిరిగి చెల్లించబడని (నాన్-రీఫండబుల్) రుసుము కింద రూ. 1,00,000/- (అక్షరాలా లక్ష రూపాయలు మాత్రమే) డీడీ లేదా చలాన్ రూపంలో సమర్పించాలని, మూడు (3) పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోలు జతపరచాలని, ఆధార్ కార్డు లేదా పాన్ కార్డు స్వీయ ధ్రువీకరణ (సెల్ఫ్ అటెస్టెడ్) నకలు కాపీని తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు. దరఖాస్తు గడువు - సమర్పించాల్సిన ప్రాంతాలు దరఖాస్తుల స్వీకరణ సెప్టెంబర్ 28, 2026 నుండి ప్రారంభమై అక్టోబర్ 12, 2026 సాయంత్రం 5:00 గంటల వరకు కొనసాగుతుందని, దరఖాస్తుదారులు పనిదినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు స్వయంగా గానీ లేదా అధీకృత వ్యక్తి ద్వారా గానీ కింది కార్యాలయాలలో సమర్పించవచ్చని తెలిపారు. డ్రా నిర్వహణ తేదీఅందిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం, అక్టోబర్ 16, 2026 న ఉదయం 11:00 గంటలకు జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా పద్ధతి ద్వారా అర్హుడైన ఒకరిని ఎంపిక చేయనున్నారు. పూర్తి వివరాల కోసం అశ్వారావుపేట ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్‌ను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# సింగరేణి కార్మికులకు అండగా బిజెపి లడాయి....



**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** సింగరేణి కార్మికులకి బిజెపి అండగా ఉంటుందని రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా సోమవారం బెల్లంపల్లి పట్టణంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం సింగరేణి బకాయి బిజెపి లడాయి గోడప్రతులను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఈనెల 30న బుధవారం సిసిసి క్రాస్ రోడ్ హెచ్ పి పెట్రోల్ పంపు వద్ద ఉదయం10గంటల నుండి ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు,నిర్మల్ శాసనసభ్యులు ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి,మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్,పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్,సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్,ఎమ్మెల్సీలు మల్క కొమురయ్య,అంజిరెడ్డిలు హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి,జిల్లా ఉపాధ్యక్షులు పట్టి వెంకట క్రిష్ణ,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్,పట్టణ మండల అధ్యక్షులు దార కళ్యాణి,సూరం సంపత్,గజ్జెల్లి రాజ్ కుమార్,నగేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా కలకుంట్ల వినోద్ కుమార్ నియామకం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. :** రైట్ టు ఇన్ఫర్మేషన్ సర్వీస్ సొసైటీ,సమాచార హక్కు సేవా సొసైటీ నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా అనుముల మండలం, పులిమామిడి గ్రామానికి చెందిన కలకుంట్ల వినోద్ కుమార్ నియమితులయ్యారు .ఈ మేరకు సంస్థ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కె. బాబు రామ్ నాయక్ నియామక పత్రాన్ని జారీ చేశారు. వినోద్ కుమార్ సమాజ సేవ పట్ల కనబరుస్తున్న అంకితభావం, నాయకత్వ లక్షణాలను గుర్తించి ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించినట్లు బాబు రామ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా సమాచార హక్కు చట్టం--2005 పై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి మరియు అవినీతి నిర్మూలనకు సంస్థ పరంగా కృషి చేయాలని సూచించారు.?తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు కలకుంట్ల వినోద్ కుమార్ సొసైటీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.సంస్థ ఆశయాలకు అనుగుణంగా ప్రజల హక్కుల పరిరక్షణకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఆయన పేర్కొన్నారు.

# పోలీస్ ఉద్యోగాల శిక్షణార్థులకు అన్నదాన సేవ అభినందనీయం

### అభ్యర్థులకు స్వయంగా వడ్డించి, వారితో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 28 :** బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో స్థానిక బీసీ స్టడీ సర్కిల్‌లో కానిస్టేబుల్, సబ్‌ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉద్యోగాల కోసం ఎంపికైన 200 మంది అభ్యర్థులకు 60 రోజుల ఉచిత శిక్షణ కార్యక్రమం కొనసాగుతోంది.శిక్షణ పొందుతున్న అభ్యర్థుల సౌకర్యార్థం ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో రెండు నెలల పాటు ఉచిత అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు ఉచితంగా పోషకాహారంతో కూడిన అన్నప్రసాదాన్ని అందిస్తున్న ఇస్కాన్ నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు కష్టపడి చదివి, అందుబాటులో ఉన్న శిక్షణ, వసతులను సద్వినియోగం చేసుకుని ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా అభ్యర్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థుల శిక్షణ, పరీక్షల సన్నద్ధత, ప్రిపరేషన్ విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ టెంపుల్ ప్రతినిధి ప్రణవ నంద ప్రభుజీ, బీసీ సంక్షేమ శాఖ అధికారి సోనియా, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ప్రవీణ్, శిక్షణార్థులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మహిళలు మృతి





**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జిల్లా నస్పూర్ గేటు వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.కూలీలు వెలుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టడంతో ఇద్దరు మహిళలు అక్కడికక్కడే దుర్మరణం చెందగా,మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచింది,మరో 4గురు తీవ్రంగా గాయపడ్డారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మందమర్రి మండలం పోన్నారం,గుడిపల్లి గ్రామాలకు చెందిన 7గురు మహిళ లు మంచిర్యాలలోని ఓ షాపింగ్ మాల్లో పని చేసేందుకు ఆటోలో వెలుతున్నారు.ఆటో నస్పూర్ గేటు వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా మంచిర్యాల వైపు నుండి జైపూర్ వైపు వేగంగా వెళ్తున్న లారీ ఆటోను బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో చింతకుంట్ల లక్ష్మీ(30),సౌందర్య (25)లు అక్కడికక్కడే మృతి చెందగా,మరో మహిళ ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతిచెందారు.మరో 5రికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు 108 అంబులెన్స్ సిబ్బంది వారిని ఆస్పుపత్రికి తరలించారు.వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.నస్పూర్ ఎస్ఐ తహసీన్ ఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు ముమ్మరం

### -ఒకే రోజు 16 నిర్మాణాలు కూల్చివేత..3 నోటీసులు, ఒకటి సీజ్





**సైబరాబాద్, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అనధికార నిర్మాణాలపై సీఎంసీ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు మూడు జోన్లలో ముమ్మర తనిఖీలు చేపట్టాయి. నేటి చర్యలలో భాగంగా 16 అనధికార నిర్మాణాలను కూల్చివేయగా, 3 నోటీసులు జారీ చేసి, ఒక నిర్మాణాన్ని సీజ్ చేశారు. జోన్ల వారీగా కూల్చివేతలు, శేరిలింగంపల్లి జోన్-6కూకట్‌పల్లి జోన్-4 కుత్బుల్లాపూర్ జోన్-6 ప్రతి కేసును నిబంధనల ప్రకారం తదుపరి చర్యలకు తీసుకెళ్తున్నట్లు సీఎంసీ తెలిపింది. అనధికార నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించి సకాలంలో చర్యలు తీసుకోవాలని సీఎంసీ కమిషనర్ బృందాలను ఆదేశించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక



# చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి...

**ఒలంపిక్స్ లోను రాణించేలా తయారు కావాలి..**

**రిటైర్డ్ అడిషనల్ ఎస్పి పులియాల రవికుమార్.**




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** విద్యార్థి దశ నుండి చదువుతోపాటు క్రీడల్లోను రాణించినట్లైతే బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చు అని రిటైర్డ్ అడిషనల్ ఎస్పి,బెల్లంపల్లి అథ్లెటిక్స్ లెజెండ్,అల్ ఇండియా ఓపెన్ నేషనల్ 400 హర్డిల్స్,ఇండియన్ పోలీస్ డెకాథ్లెన్,కోల్ ఇండియా 400 హర్డిల్స్ గోల్డ్ మెడలిస్ట్ పులియాల రవికుమార్ అన్నారు.వరంగల్ జిల్లా హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు,సిఐ,బెల్లంపల్లి అథ్లెటిక్స్ లెజెండ్ పి కిషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సబ్ జూనియర్స్,జూనియర్స్,సీనియర్స్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా పోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాల్లో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్,సర్టిఫికెట్ లు అందజేసారు.అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు జాతీయ స్థాయిలోను పథకాలు సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు దేశవ్యాప్తంగా నలుమూలల వ్యాపింప చేయాలని ఆకాంక్షించారు.భవిష్యత్తులో ఇండియాలో నిర్వహించబోయే ఒలింపిక్స్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులు సైతం ప్రాతినిధ్యం వహించాలని ఆకాంక్షించారు.ఈ క్రీడా పోటీలకు రాష్ట్రం నలుమూలల నుండి వివిధ విభాగాలలో 2000 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

# వైభవంగా శివాజీనగర్ గణేష్ నిమజ్జనం

**2,51,000. వేల రూపాయలకు వేలం పాటలో**

**లడ్డును కైవసం చేసుకున్న భవానీ జ్యూవెలర్ గుర్రంపల్లి వడ్ల మహేష్.**

**గణేష్ ఆశీస్సులు అందరిపై ఉండాలి. వడ్ల మహేష్.**



**లోకల్ గైడ్, జిల్లేడు చౌదరి గూడెం :** మండల కేంద్రంలోని శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా గణేష్ నిమర్జన కార్యక్రమం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో చౌదరి గూడెం మరియు పరిసర ప్రాంత గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరు కోలాహలంగా గణేష్ నిమర్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తేదీ 27/09/2026 రోజు ఆదివారం సాయంకాలం 05:15 నిమిషాలకు గణపతి పూజ తదుపరి లక్కీ డ్రా మరియు శివాజీ నగర్ గణేష్ యొక్క మొదటి లడ్డు వేలంపాట 2,51,000 రూపాయలకు భవానీ జ్యూవెలర్ గుర్రంపల్లి వడ్ల.మహేష్ చారి కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా వడ్ల మహేష్ మాట్లాడుతూ ఆ గణేష్ ఆశీస్సులతోనే లడ్డును కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని వేడుకున్నారు. తదుపరి ప్రధాన కార్యక్రమాన్ని పురవీధుల మీదుగా గణేష్ నిమజ్జన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.భక్తులు, మహిళలు, యువకులు కోలాటం, అలాగే ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది చౌదరిగూడ గణేష్ నిమజ్జనం కన్నుల పండుగగా జరుపుకున్నారు. కుల మతాలకు అతీతంగా పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ ఈ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. నిమజ్జన కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి శివాజీ నగర్ యువజన సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శివాజీ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయూ - హెచ్143) నూతన కమిటీ ఎన్నిక

రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సమక్షంలో జిల్లా అధ్యక్షుడిగా ఎం రవీందర్



**లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐజేయూ - హెచ్143) రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ సమక్షంలో మరియు రాష్ట్ర నాయకత్వం పర్యవేక్షణలో వికారాబాద్ జిల్లా నూతన కార్యవర్గాన్ని (జిల్లా కమిటీ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో వికారాబాద్ జిల్లా అధ్యక్షుడిగా రవీందర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పోరాటంలో టీయూడబ్ల్యూజే (హెచ్143) ఎల్లప్పుడూ అగ్రభాగాన ఉంటుందని తెలిపారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులు జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, సంఘ బలోపేతానికి నిబద్ధతతో పనిచేయాలని సూచిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి, జిల్లా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని పాత్రికేయుల సంక్షేమానికి, వారి హక్కుల పరిరక్షణకు యూనియన్ ఎల్లప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, జిల్లా వ్యాప్తంగా సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డ్లు మరియు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి విలేకరికి అందేలా ప్రభుత్వంతో చర్చలు జరిపి, అవసరమైన పోరాటాలు నిర్వహిస్తామని నూతన కమిటీ ప్రతినిధులు వెల్లడించారు.ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ , పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ అర్థ సుధాకర్ రెడ్డి, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి శుభ్రపటేల్, చంద్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రప్రియ బిజెపి సీనియర్ నాయకులు వడ్ల నందు బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వికారాబాద్ జిల్లాకు చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టులు మరియు యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతనంగా నియమితులైన మండల అధ్యక్షురాలు పిట్టల రాధిక,పట్టణ అధ్యక్షురాలు అల్లూరి సంధ్య ని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి సీతక్క




**ములుగు జిల్లా లోకల్ గైడ్ :** ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి ఆధ్వర్యంలో ములుగు మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా ములుగు పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు పిట్టల రాధిక,ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అల్లూరి సంధ్య ని నియమిస్తూ ములుగు జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి చేతుల మీదుగా వారికి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షరాలిగా నియమితులైన పిట్టల రాధిక కి శుభాకాంక్షలు తెలిపి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని,మండలంలోని మహిళా నాయకులందరితో మమేకమై కాంగ్రెస్ పార్టీ విజయాలకు కృషి చేయాలని అన్నారు... నూతనంగా మండల అధ్యక్షురాలిగా నియమితులైన పిట్టల రాధిక ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి , కిసాన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు నల్లెల్ల స్వాతి భరత్ కుమార్, అలోత్ పద్మ దేవ్ సింగ్,ఎండీ కుతుబుద్ధిన్, రవాణా శాఖ స్టేట్ డైరెక్టర్ వసంత శ్రీనివాస్,జిల్లా ప్రచార కార్యదర్శి నూనెటి శ్యామ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ అలోత్ దేవ్ సింగ్, పస్ర సర్పంచ్ సుమలత,గోవిందరావుపేట మండల మహిళా అధ్యక్షురాలు వసంత, తాడ్వాయి మండల మహిళా అధ్యక్షురాలు సరిత,నాయకులు నెల్లుట్ల రాజన్న,ప్రభు, గూడెపు రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# 8వ డివిజన్ లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు.

**పదవి ఉన్నా లేకున్నా ప్రజలతో మమేకం.**

**పిల్లి రామరాజుకు పదవి ఉన్నప్పుడు అభివృద్ధి గుర్తుకు రాలేదు.**

**స్వలాభం,రాజకీయ లబ్ధి కోసం పూటకో పార్టీతో పోటీ.**

**కౌన్సిలర్ గా ఉన్నప్పుడు నువ్వు చేసిన అభివృద్ధి ఏంటో చెప్పు.**

**దమ్ముంటే చర్చకు రా.**

**మాజీ కౌన్సిలర్ పిల్లి రామరాజుకు కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్ యాదవ్ సవాల్.**





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ :** నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ 8వ డివిజన్ లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి ల సహకారంతో కోట్లాది రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్థానిక కార్పొరేటర్ వజ్జ సంతోషిణి రమేష్ యాదవ్ అన్నారు.సోమవారం డివిజన్లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను మాజీ కౌన్సిలర్లు, స్థానిక పార్టీ నేతలతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్



పిల్లి రామరాజు యాదవ్ డివిజన్ సమస్యలకు సంబంధించి పాదయాత్ర చేపట్టడంపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అతనితో పాటు అతని కుటుంబం 20 సంవత్సరాలు ఎంపీటీసీ, కౌన్సిలర్ గా పదవులు అనుభవించి ఏమి అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. పదవి పోయిన తర్వాత వారికి సమస్యలు గుర్తుకు వస్తున్నాయని ధ్వజమెత్తారు. ప్రతి ఎన్నికలలో పూటకో పార్టీ మార్చి స్వలాభం కోసం పోటీ చేస్తున్న వ్యక్తిని ప్రజలు ఎప్పుడో చీకొట్టారని ఎద్దేవ చేశారు. అయినప్పటికీ రాజకీయ లబ్ధి కోసం కొత్త డ్రామాలకు తెరలేపారని ధ్వజమెత్తారు. ఆయన చేస్తున్న పాదయాత్రలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. పాదయాత్రలు కాదు మోకాళ్ళపై నడిచిన అతన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు.పాదయాత్రల పేరుతో ప్రజలను మభ్యపెట్టే రాజకీయ నాటకాలను ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. గంధంవారిగూడెం రోడ్డులో వినాయక చవితి సందర్భంగా తాత్కాలికంగా నిలిపివేసిన రోడ్డు పనులను తిరిగి ప్రారంభించడం జరిగిందని వివరించారు.ప్రజలను ఆకట్టుకునేందుకు పాదయాత్రలు, రాజకీయ ప్రచారాలు చేయడం కంటే పదవీకాలంలో చేపట్టిన అభివృద్ధి పనులే నాయకుల పనితీరుకు నిదర్శనమని అన్నారు.రాజకీయాలలో గెలుపోటములు సహజమని, పదవి ఉన్నా లేకున్నా తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయడం జరుగుతుందని పేర్కొన్నారు.పిల్లి రామరాజు ప్రస్తుతం మరోసారి ప్రజల్లోకి వచ్చి కొత్త రాజకీయ నాటకాలకు తెరలేపుతున్నారని, అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యల పరిష్కారానికి చేసిన పనులపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రాజకీయంగా ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.అభివృద్ధి పనులే తమ పనితీరుకు నిదర్శనమని, ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మేయర్ బుర్ర చైతన్య శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గుమ్ముల మోహన్ రెడ్డి సహకారంతో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8, 9, 10వ డివిజన్లలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని స్పష్టం చేశారు.రోడ్లు, వీధి దీపాలు, అండర్గ్రౌండ్ డ్రైనేజీతో పాటు మట్టి రోడ్ల స్థానంలో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. సుమారు రూ.500 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టామని, ఇందులో భాగంగా దాదాపు 60 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. 8వ డివిజన్లో సుమారు 10 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల పనులు పూర్తయ్యాయని వివరించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో భాగంగా ప్రత్యేక కోటా కింద మంజూరైన 9 డబుల్ బెడ్రూమ్ ఇళ్లను పూర్తి చేయించి అర్హులైన లబ్ధిదారులకు అందజేశామని తెలిపారు.అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక చొరవతో మంజూరైన 30 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కూడా పూర్తయ్యాయని పేర్కొన్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు, గృహ నిర్మాణం, రహదారుల అభివృద్ధి వంటి పనులను మరింత వేగంగా కొనసాగిస్తామని సంతోషిణి రమేష్ అన్నారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంగోతు ప్రదీప్ నాయక్, చిన్నాల అలివేలు జానయ్య, డాక్టర్ అంజిబాబు, గుంజ కిషోర్, శ్రీహరి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సంగారెడ్డి లో కదం తొక్కిన కాంగ్రెస్ శ్రేణులు

**భారీ ర్యాలీ, సభ నిర్వహించి ,**

**అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం సమర్పణ**

**ఓట్ల తొలగింపే లక్ష్యంగా**

**ఎస్ ఐ ఆర్ : ఎంపీ సురేష్ షెట్కార్**

**అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు:**

**నిర్మలా జగ్గారెడ్డి**

**ఓటర్ల హక్కుల పరిరక్షణకు బూత్ స్థాయిలో**

**అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి**







ఓటర్ల జాబితా నుంచి అర్హులైన ఓట్లను తొలగించడమే లక్ష్యంగా ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ( ఎస్ ఐ ఆర్ ) ప్రక్రియ కొనసాగుతోందని మెదక్ ఎంపీ సురేష్ షెట్కార్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఓట్ల గల్లంతు, ఎన్నికల కమిషన్పై నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. రామ్ నగర్ రామ్ మందిర్ వద్ద గల జగ్గారెడ్డి ఇంటి నుండి మొదలుకుని పాత బస్టాండ్



అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నాయకులు, కార్యకర్తలు ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఎంపీ సురేష్ షెట్కార్, డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడారు.అనంతరం జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టర్ కార్యాలయం లో అడిషనల్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు ఓట్ చోరీపై దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పోరాటం: సురేష్ షెట్కార్ ఎంపీ సురేష్ షెట్కార్ మాట్లాడుతూ.. ఓట్ చోరీ అంశంపై కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా పోరాటం చేస్తోందన్నారు. ఎన్నికల సమయంలో పార్లమెంట్లో ధర్నాలు, ఆందోళనలు నిర్వహించినప్పటికీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కార్యక్రమాలను కొనసాగించిందని ఆరోపించారు. బీహార్, బెంగాల్ ఎన్నికల్లో భారీగా ఓట్లను తొలగించి బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లోనూ ా×= పేరుతో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని, తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రక్రియపై అప్రమత్తంగా ఉందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాల్సిన అవసరం ఉందని, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎన్నికల వ్యవస్థ చర్యలు తీసుకోవాలని సురేష్ షెట్కార్ కోరారు.

అర్హులైన ఒక్క ఓటు కూడా తొలగిపోకూడదు: నిర్మలా జగ్గారెడ్డి

మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ.. ా×= ప్రక్రియలో పెద్ద సంఖ్యలో ఓటర్లకు అభ్యంతరాలు, నోటీసులు రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ముఖ్యంగా మైనారిటీలు, ఎస్సీలు, పేదలు, బలహీన వర్గాలకు చెందిన అర్హులైన ఓటర్ల ఓట్లు తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందన్నారు.ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తూ, నిరంతరం ఓటు హక్కును వినియోగించుకుంటున్న వారికి సైతం నోటీసులు రావడానికి కారణమేంటని ఆమె ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో బూత్ల వారీగా పరిశీలిస్తే ఓటర్లకు నోటీసులు రావడం, వివిధ రకాల ధ్రువపత్రాలు సమర్పించాలని కోరడం వంటి అంశాలు తమ దృష్టికి వస్తున్నాయని తెలిపారు. ఓటు హక్కుకు సంబంధించిన ఏ అక్రమాన్నైనా ప్రశ్నించాల్సిన అవసరం ఉందని నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఓట్ చోరీ అంశాన్ని దేశవ్యాప్తంగా ప్రజల ముందుకు తీసుకెళ్లారని గుర్తుచేశారు. అర్హులైన ఒక్క ఓటు కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు.

బూత్ స్థాయిలో అప్రమత్తంగా ఉండాలి: చంద్రశేఖర్ రెడ్డి

డీసీసీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ నిశితంగా పరిశీలిస్తోందన్నారు. ప్రతి బూత్లో ఓటర్ల వివరాలను పరిశీలించి, అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో ఉన్నాయా లేదా అన్నది నిర్ధారించాల్సిన అవసరం ఉందన్నారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన హక్కు అని, అర్హత ఉన్న ఏ ఒక్కరి పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం, ప్రక్రియపై అవగాహన కల్పించేందుకు పార్టీ శ్రేణులు సహకరించాలని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ కంటెస్టెడ్ ఎంపీ నీలం మధు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధారాణి, సంగారెడ్డి జిల్లా నలుమూలల నుండి వచ్చిన కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సీసీసీ రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించిన పోలీస్ కమిషనర్.

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** మంచిర్యాల జోన్ పరిధిలోని సీసీసీ నస్పూర్ జాతీయ రహదారిపై సోమవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఎ భాస్కర్,ఎసిపి ఆర్ ప్రకాష్తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు,సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను స్థానిక పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ప్రమాద స్థలంలోని రహదారి పరిస్థితులు,డివైడర్ తదితర అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతు సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదం అత్యంత బాధాకరమైన సంఘటన అన్నారు.ప్రాథమికంగా అందుబాటులో ఉన్న సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించిన మేరకు ఆటో రాంగ్రూట్లో ప్రయాణిస్తు,ఎదురుగా వచ్చిన టిప్పర్ లారీని ఢీకొనడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోందన్నారు.ఈ ప్రమాదంలో ఇప్పటికే ముగ్గురు మృతి చెందడం





అత్యంత విషాదకరమని,మృతుల్లో రోజువారి కూలీ చేసుకునే మహిళలు ఉండడం బాధాకరమని అన్నారు.వారు తమ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వెళు_న్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం ఉందన్నారు.ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించామని తెలిపారు.రహదారి మధ్యలోని డివైడర్లో ఉన్న ఖాళీ దారి ద్వారా వాహనాలు అక్రమంగా మలుపు తిరిగే అవకాశం ఉన్నట్లు గుర్తించామని సీపీ తెలిపారు.ఈ ప్రాంతాన్ని ప్రమాదకర ప్రాంతంగా గుర్తించి,భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు చేపడతామన్నారు.రహదారిపై అవసరమైన నిర్మాణాత్మక మార్పులు చేయడం,డివైడర్లోని ఖాళీని దారిని మూసివేయడం,ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించిన చర్యలు చేపట్టడం వంటి అంశాలపై సంబంధిత శాఖలకు ప్రతిపాదనలు పంపించి,వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారికి అవసరమైన అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు పోలీసు శాఖ సిద్ధంగా ఉందన్నారు.తీవ్రంగా గాయపడిన వారిలో కొంతమందిని ఇప్పటికే కరీంనగర్కు తరలించామని,మరికొందరు మంచిర్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు.గాయపడిన వారిని పరామర్శించి,వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహకారం అందిస్తున్నామని,బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా స్థానిక కలెక్టర్తో కూడా మాట్లాడి సమన్వయం చేస్తున్నామని సీపీ తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి,అవసరమైన ఇంజినీరింగ్ చర్యలు,ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని సీపీ తెలిపారు.

# బార్ లైసెన్స్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం..

## జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానయ్య

**ఖమ్మం, సెప్టెంబర్ -28: లోకల్ గైడ్ :** తెలంగాణ ఎక్సైజ్ రూల్స్ 2005 ప్రకారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలో ఒక (01) 2బి బార్ ఏర్పాటుకు సంబంధించి ప్రియర్ క్లియరెన్స్ మంజూరు కోసం ఆసక్తి ఉన్న వ్యక్తుల నుండి దరఖాస్తులు కోరబడుతున్నాయని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి యస్. జానయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి ఉత్తర్వుల మేరకు ఈ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అన్నారు. దరఖాస్తు రుసుము ఒక లక్ష రూపాయలు వుంటుందని, దరఖాస్తులు తేదీ: 12.10.2026 లోగా సమర్పించాలని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారాలు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి వారి కార్యాలయం, ఖమ్మం, ఉప కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి కార్యాలయం, ఖమ్మం, కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ వారి కార్యాలయం, హైదరాబాద్, తెలంగాణ కార్యాలయంలో సమర్పించవచ్చునని తెలిపారు. ఇతర పూర్తి వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్ ¨స్త్రఎఓశ్రీ.వశ్రీఖఅస్త్రుఖ.స్త్రశీజ.ఱఅ ను చూడగలరని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఖమ్మం జయనగర్ కాలనీకి చెందిన డా. జావేద్ ఎం.డి.కి అరుదైన గౌరవం

గిన్నిస్ వరల్డ్ రికార్డులతో పాటు రైతు సేవలకు గుర్తింపుగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్ విడుదల






**ఖమ్మం : లోకల్ గైడ్ :** జయనగర్ కాలనీకి చెందిన డా. జావేద్ ఎం.డి. విద్య, పరిశోధన, సాంకేతిక విజ్ఞానం, సామాజిక సేవ, రైతు సంక్షేమం, రచనా రంగాల్లో విశిష్ట సేవలందిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన ఆయన, తాజాగా మరో గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో భాగస్వామిగా నిలవడంతో పాటు, రైతుల కోసం చేసిన సేవలకు గుర్తింపుగా తన పేరుతో ప్రత్యేక పోస్టల్ స్టాంప్ లండన్ ఆర్గనైజేషన్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ సీఈఓ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ పారిన్ సోమాని, యూకేడబ్ల్యూ మలేషియా కేడీయూ పెనాంగ్ యూనివర్సిటీ కాలేజ్ అసోసియేట్ ప్రొఫెసర్ కెప్టెన్ డాక్టర్ జాషువా లూ టెక్ ల చేతుల మీదుగా విడుదల కావడం విశేషంగా నిలిచింది. భూమిబంధన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా రైతుల సంక్షేమం కోసం అందించిన సేవలను గుర్తిస్తూ చెన్నై, తమిళనాడు పోస్టల్ విభాగం ద్వారా డా. జావేద్ ఎం.డి. పేరుతో రూ.5 విలువైన ప్రత్యేక పోస్టల్ స్టాంప్ విడుదల చేయబడింది. రైతుల అభివృద్ధి, వ్యవసాయంలో సాంకేతికత వినియోగం, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాల్లో ఆయన చురుకుగా పాల్గొని 40కి పైగా గ్రామాల్లో రైతులకు మార్గదర్శకత్వం నిలిచారు. రైతులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని చేరువ చేయడంలో భాగంగా ఆటోమేటిక్ మాన్యూర్ స్ప్రెడర్, డ్రిప్ ఇరిగేషన్ సాంకేతికతలు, పంటల వ్యాధులను గుర్తించి ముందస్తుగా అంచనా వేసే వ్యవస్థలు వంటి సాంకేతిక పరిష్కారాల అభివృద్ధిలోనూ ఆయన భాగస్వామ్యమయ్యారు మన దేశంతో పాటు మలేషియా, థాయ్‌లాండ్, ఇండోనేషియా, దుబాయ్, నేపాల్ తదితర దేశాల్లో జరిగిన అంతర్జాతీయ సదస్సుల్లో 15కి పైగా కీనోట్ ప్రసంగాలు, పరిశోధనా ప్రదర్శనలు చేశారు. విద్యార్థులు, అధ్యాపకులకు ఆధునిక సాంకేతిక అంశాలపై శిక్షణ, మార్గదర్శకత్వం అందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ





ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన 118 దరఖాస్తులతో పాటు ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించి, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపాలని సూచించారు. పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యల వివరాలను ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులకు తెలిపారు. అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది మీ ప్రమాణం మొబైల్ యాప్ ద్వారా తమ హాజరును (అటెండెన్స్) తప్పనిసరిగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ సేవల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డిఆర్ఓ స్వర్ణలత, జెడ్పీ సీఈవో సుధీర్, మరియు జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గట్టు మహేష్ బాబు కు "కళాబంధు"అనే బిరుదు ప్రధానం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్27(లోకల్ గైడ్ న్యూస్) :** హనుమకొండ, ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య సంఘం జాతీయ నాయకుడు గట్టు మహేష్ బాబుకు అత్యున్నత "కళాబంధు"బిరుదు వరించింది. శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన అంతర్జాతీయ సాంస్కృతిక కళా మహోత్సవం "కాకతీయ కళా వైభవం" పురస్కారాలలో గట్టు మహేష్ బాబు కి ఈ గౌరవం దక్కింది. ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, సుప్రసిద్ధ మహోత్సవ సామ్రాట్ శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి 41వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని 1023 అంతర్జాతీయ సాంస్కృతిక కళా మహోత్సవాలు తీర్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో గట్టు మహేష్ బాబు సేవలను గుర్తించి ఈ అవార్డు ప్రధానం చేసినట్లు నిర్వాహకులు కళాకృష్ణ తెలిపారు. అనంతరం కళాబంధు బిరుదు గ్రహీత గట్టు మహేష్ బాబు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి వారు ఈ బిరుదు అందించడం గర్వంగా ఉందన్నారు. నిరంతరం కళాకారుల శ్రేయస్సు కోసం తాను ఎల్లప్పుడూ తోడ్పడతా నని, తనకు క్రీడలు అంటే మక్కువ అని, క్రీడాకారులకు ప్రోత్సహించడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కళా కృష్ణ, సామాజిక సేవకులు ఈగ మల్లేశం, ప్రముఖ హాస్య నటుడు ఆర్‌ఎస్ నంద, పి వి మదన్ మోహన్ రావు, జడల శివ, పాడిశెట్టి విష్ణువర్ధన్, గోకారపు శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# కాళోజి కళాక్షేత్రంలో కాకతీయ కళావైభవం

సనాతన హైందవ ధర్మానికి సజీవ సాక్ష్యాలు నాటి దేవాలయాలు

శిలా సంపదలో దక్షిణ భారతదేశమే ప్రపంచంలో గొప్పది



హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్(లోకల్ గైడ్ న్యూస్) : ప్రతిష్టాత్మక ఏర్పాట్లతో సెప్టెంబర్ 27న అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాలు విశ్వ కళావిరాట్ డా. శాంతి కృష్ణ ఆచార్యుతెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు బతుకమ్మ తల్లి మహోజ్వలంగా ద్వారా మొట్ట మొదటి సారిగా ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించి తెలంగాణ రాష్ట్ర జానపద చరిత్రకు ప్రత్యేక వన్నెతో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తీసుకొచ్చిన శ్రీ శాంతి క్రిష్ణ సేవా సమితి వరంగల్ జిల్లాలోని పర్వతగిరి మండలం బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో 1985 సం.లో స్థాపించబడింది, ఆనాటి నుండి నేటి వరకు మనదేశంలోని అనేక రాష్ట్రాల్లోతో పాటు ప్రపంచవ్యాప్తంగా అమెరికా, కెనడా, బ్రిటన్, ఆస్ట్రేలియా, సౌత్ ఆఫ్రికా లాంటి 54 దేశాలలో ఆధ్యాత్మిక ఉపన్యాసాలతో పాటు మన సంస్కృతి, సాంప్రదాయాలపై సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శిస్తూ.... ప్రపంచంలోనే అత్యధికముగా అంతర్జాతీయ స్థాయి కళా మహోత్సవాలను (1,122) నిర్వహించి మన తెలుగు వారి సిరిసంపదల సంస్కృతిని, భరత జాతి కీర్తిని విశ్వవ్యాప్తం గావిస్తూ.. ఈ నెల 27న హనుమకొండ లోని కాళోజీ కళాక్షేత్రంలో "కాకతీయ కళావైభవం" పేర మహోత్సవాలను ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లతో నిర్వహించనున్నట్లు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సహస్ర మహోత్సవ సామ్రాట్, ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్ గ్రహీత, విశ్వ కళావిరాట్ డా శాంతి కృష్ణ ఆచార్య తెలియజేశారు.సూర్య సౌర నక్షత్ర కుటుంబంలోని ఏకైక గ్రహం భూగ్రహమే మనం నివసించే భూమి, స్త్రీ అనగా క్షేత్రము పురుషుడు అనగా బీజం. ఈ పృథ్వి పై ఎన్నెన్నో దేశాలు ఉన్నప్పటికీ భారతదేశానికి అందున దక్షిణ భారతానికి అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. అందులో అత్యంత ముఖ్యమైనది శిలాసంపద, ప్రపంచంలోనే అత్యంత ప్రభావితమైన నల్లరకం శిలా గనులు వరంగల్ జిల్లా బతుకమ్మ తల్లి జన్మస్థలం అయిన చౌటపల్లి లో ఉన్నాయి అక్కడ లభించిన నల్లరకం శిలలు ప్రపంచంలోనే అత్యధిక జెడ్ బ్లాక్ కేటగిరి. ఈ శిలలను కటింగ్ చేయాలంటే జపాన్లో మాత్రమే ఆ టెక్నాలజీ ఉంది అలాంటి శిలలను సైతం శిల్పాలుగా మలిచి అనేక రూపాలను తీర్చిదిద్దిన ఘనమైన చరిత్ర నాటి విశ్వకర్మలది, కాకతీయ సామ్రాజ్యంలో వెలిసిన అనేక దేవాలయాలను నిర్మించినది ఆనాటి విశ్వకర్మలే, అలాంటి ఆధారాలే మన సనాతన హైందవ సంస్కృతికి నేటి సజీవసాక్ష్యాలు. ఏంతో ఘనమైన కాకతీయ గడ్డపై పుట్టిన ప్రతి వారు ధన్యజీవులే, కాకతీయులను స్మరిస్తూ ప్రతి ఏటా నిర్వహించుకుంటున్న మహోత్సవాలే ఈ కాకతీయ కళా వైభవం అని మహోత్సవాల నిర్వాహకులు డా. శాంతి కృష్ణ ఆచార్య పేర్కొన్నారు.ప్రపంచ వ్యాప్తంగా కళా రంగంలో పాటు వివిధ సేవా రంగాలలో విశిష్ట సేవలు అందించిన తెలుగువారిని గుర్తించి వారి రెట్టింపు ఉత్సాహంతో ఆయా రంగాలలో సేవలు అందించాలని వారికి విశిష్ట పురస్కారాలు అందించాలన్న లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో ఈ మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు డా. ఆచార్య తెలియజేశారు. కాగా ఈ మహోత్సవాల పోస్టర్ ను వరంగల్ కూడా చైర్మన్ గుండు సుధారాణి ఆవిష్కరించారు ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రతీక, ఆరాధ్య దైవం బతుకమ్మ తల్లి ఆవిర్భావ వాస్తవ చరిత్రను సేకరించి బతుకమ్మ తల్లి గ్రంథాన్ని రచించడంతో పాటు ప్రపంచంలోని అనేక దేశాల చారిత్రక ప్రదేశాలలో కళా మహోత్సవాలను నిర్వహించి తెలంగాణ రాష్ట్ర పక్షాన భారతీయ కళావైభవానికి ప్రపంచ స్థాయి గుర్తింపుతో శోభను చేకూర్చడంతోపాటు ప్రపంచవ్యాప్తంగా 1 లక్షకు పైగా తెలుగు వారైనా వివిధ రంగాల్లో విశిష్ట సేవా దృక్పథులను గుర్తించి ఆయా రంగాలలో వారికి మరింత ప్రోత్సాహాన్ని అందించడం కోసం అంతర్జాతీయ వేదికలపై ఘనంగా సన్మాన సత్కారాలు అందిస్తూ... 2 లక్షలకు పైగా కళాకారులకు కళా రంగంలో మెలకువలను నేర్పి వారిని వేదికలపై కళా ప్రదర్శనల ప్రదర్శించుటకు ప్రోత్సహించడం డా. శాంతి కృష్ణ ఆచార్య కే సాధ్యమైందని, విశ్వ మానవాళి సమైక్యతను విస్తరిస్తూ... విశ్వశాంతిని కాంక్షిస్తూ... భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం గావిస్తూ... అంతర్జాతీయ స్థాయి గుర్తింపును ఓరుగల్లు నుండి సాధించడం తెలంగాణ రాష్ట్రానికి ఎంతో గర్వంగా ఉందని సుధారాణి అన్నారు.

27న జరిగిందని తెలిపారు

కాకతీయ కళావైభవానికి తెలంగాణ రాష్ట్ర అమాత్యులతో పాటు తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలి సభాపతి, ప్రస్తుత శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు, పూర్వ ఐపీఎస్ అధికారి కె ఆర్ నాగరాజు, కూడా చైర్పర్సన్ గుండు సుధారాణి, విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కె ఎం కిరణ్ కుమార్ ఎసిపి, అమెరికా ఆటా పూర్వ అధ్యక్షులు డా. వినోద్ కుకునూర్, తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎ పద్మాచారి, తెలంగాణ బిసి స్టడీ సర్కిల్ సంచాలకులు డా. మామిడి హరికృష్ణ, తితిదే ఆస్థాన వ్యాఖ్యాత మద్దూరి ఆదిత్య శర్మ, నిరంతర సేవా దృక్పథులు గట్టు మహేష్ బాబు, నిరంతర కళారాధకులు ఈగ మల్లేశం, మెండు రవీందర్, తిరునగరి నరేందర్, డా. పాడిశెట్టి విష్ణువర్ధన్, డా. లాలుకోట వెంకటాచారి, డా. వేములవాడ మదన్ మోహన్, చొల్లేటి కృష్ణమాచారి, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక ప్రభుత్వ సలహాదారులు దరువు అంజన్న, దరువు ఎల్లన్నలు కళా రంగంలో పాటు వివిధ రంగాలలో సేవా దృక్పథులు, కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని డా. ఆచార్య తెలియజేశారు. ప్రతిష్టాత్మకమైన ఏర్పాట్లతో నిర్వహించనున్న ఈ మహోత్సవాలలో ప్రపంచవ్యాప్తంగా కళా రంగంలోతోపాటు వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన 108 మంది తెలుగు కళాకారులకు మరియు సేవా దృక్పథులకు గౌరవ పురస్కారాలతో ఘనంగా సన్మానించనున్నామని 300కు పైగా కళాకారులు కళా ప్రదర్శనలు ప్రదర్శించనున్నారని మహోత్సవాలకు ప్రపంచవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో కళాభిమానులు, ప్రజలు తరలి రావాలని డా. శాంతి కృష్ణ ఆచార్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హనుమకొండ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి విచ్చేశారు వీరితోపాటు హైదరాబాదు నుండి సిసిఎస్ ఏసిపి కెఎం కిరణ్ కుమార్ మాచూర్ ఎసిపి నర్సింగ్ రోజు వెంకటేష్, హాస్యనటుడు ఆర్ఎస్ నంద, పారిశ్రామికవేత్త డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు, ఈగ మల్లేశం, సొల్లేటి కృష్ణమాచారి, సినీ దర్శకులు రమేష్ రాజా పాల్గొన్నారు. గట్టు మహేష్ బాబుకు కాకతీయ కళాబంధు పురస్కారాన్ని ప్రధానోత్సవం చేశారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి హనుమంతు సేవలు చిరస్మరణీయం



**కోరేపల్లి, సెప్టెంబర్ 28 (లోకల్ గైడ్ న్యూస్):** కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసిన చింతల హనుమంతు మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి దండు సురేష్ అన్నారు. కోరేపల్లి మండల కేంద్రానికి చెందిన సీపీఐ గ్రామ మాజీ కార్యదర్శి చింతల హనుమంతు భౌతికకాయానికి ఆయన నివాళులర్పించి, అరుణ పతాకాన్ని కప్పి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దండు సురేష్ మాట్లాడుతూ హనుమంతు నిబద్ధత కలిగిన కార్యకర్తగా, క్రమశిక్షణతో పార్టీ కోసం నిరంతరం పనిచేశారని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు, ఉద్యమాల్లో చురుకుగా పాల్గొన్నారని గుర్తు చేశారు. హనుమంతు ఆశయాలు, పోరాట స్ఫూర్తిని కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి ఆకాతీర్చి, రావి శివరామకృష్ణ, మండల నాయకులు పుచ్చకాయల శ్రీనివాస్, వడ్డే వెంకటయ్య, తాత వెంకటేశ్వర్లు, బొల్ల రామస్వామి, చేరికూరి నరసయ్య, మల్లేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని వారికి జరిమానాలు వేయడమేంటి....

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్‌సుదర్శన్.




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్):** తమ ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య,మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు పట్టాలు ఇవ్వడంతో బెల్లంపల్లి పట్టణం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్ అన్నారు.సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో పట్టణంలో ఎన్నో సంవత్సరాలుగా స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకొని నివసిస్తున్న వారికి పట్టాలు అందజేయడం వలన చుట్టు పక్కల మంచిర్యాలకు గద్దరాగడికి తదితర ప్రాంతాలకు వలస వెళ్లకుండా ఉన్న దగ్గరే తమ సొంత స్థలాల్లో భవనాలు నిర్మించుకొని జీవిస్తున్నారని అన్నారు.అయితే గత ఆదివారం పోస్ట్ ఆఫీస్ బస్తీకి చెందిన భాగ్యలక్ష్మి అనే ఇంటి యజమానికి భవన నిర్మాణానికి అనుమతులు తీసుకోలేదని మున్సిపల్ అధికారులు 5 లక్షల79వేల పెనాల్టీ వేయడం ఎంతవరకు సమంజసం అని ఆయన అన్నారు.అనుమతులు తీసుకోలేదని నెపంతో కేవలం పట్టణంలో ఇంద్దు కట్టుకునే వారిని బెదిరించి భయభ్రాంతులకు గురి చెయ్యాలనే ఆలోచన,పక్కన ఉన్న రియల్టర్ లకు ఉపయోగపడే లా అధికారుల పనితీరు ఉందని ఆయన అన్నారు.బెల్లంపల్లి ప్రజల తరుపున కొట్లాడటానికి బిఆర్ఎస్ సిద్ధంగా ఉందని,ప్రజలెవరు భయపడ వద్దని అన్నారు.ఈ సమావేశంలో కౌన్సిలర్ లు ప్రవంత్,రజిత,కమల,రాజం,రాజుకుమార్,వాసు,నాయకులు రాకేష్,ఖలీం తదితరులు పాల్గొన్నారు.

# విబీజీరామ్ పథకాల అభివృద్ధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపిడిఓ పుష్పలత.

తుమ్మలపల్లిలో గ్రామ సభ, అభివృద్ధి పనులపై అవగాహన.



**లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం :** మండలపరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో సర్పంచ్ సనా సలీమ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై గ్రామసభలో చర్చించారు. అనంతరం ఎంపీడీఓ పుష్పలత ఆధ్వర్యంలో ఎడీ-+శాఖ వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ జీవికా మిషన్ (గ్రామీణ) కింద పనులకు శ్రీకారం చుట్టారు.విబిజి రామ్ పథకం కింద అమలవుతున్న అభివృద్ధి పనులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ కోరారు.గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను గ్రామ పనుల పటం ద్వారా ప్రజలకు వివరించి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్ల శేఖర్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# గోకారపు శ్యాం కుమార్ కు కాకతీయ కీర్తి పురస్కారం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్(లోకల్ గైడ్ న్యూస్) : హనుమకొండ, సమాజహితమే లక్ష్యంగా తన కెమెరాతో ఎన్నో విలువైన దృశ్యాలను ప్రపంచానికి పరిచయం చేస్తూ, ఫోటో జర్నలిజంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హనుమకొండకు చెందిన సీనియర్ ఫోటో జర్నలిస్ట్ గోకారపు శ్యాం కుమార్ ను ప్రతిష్టాత్మక కాకతీయ కీర్తి పురస్కారం వరించింది.శ్యాం కేవలం ఫోటోలు తీసే జర్నలిస్ట్ మాత్రమే కాదు,సమాజంలోని సమస్యలను, ప్రజల బాధలను, విజయాలను తన కెమెరా కళ్లతో సమాజం ముందుకు తీసుకువచ్చిన నిబద్ధత కలిగిన ఫోటో జర్నలిస్ట్ గా గుర్తింపు ఉంది. ఆయన తీసిన అనేక ఛాయాచిత్రాలు సామాజిక చైతన్యానికి అద్దం పట్టాయి,తన వృత్తిని సేవగా భావిస్తూ నేటి వరకు అంకితభావంతో పనిచేస్తున్న ఆయన ప్రతిభకు ఈ పురస్కారం మరో మైలురాయి అవుతుంది. ఫోటో జర్నలిజంలో విశేష ప్రతిభ కనబరిచిన శ్యాంకు ఇప్పటికే రెండు జాతీయ స్థాయి, 17 రాష్ట్ర స్థాయి అవార్డులు అందుకున్నారు. 2016లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం ఆయన ప్రతిభను గుర్తించి, అప్పటి ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి చేతుల మీదుగా రూ.25,116 నగదు పురస్కారంతో సత్కరించారు. అనేక అవార్డులు అందుకున్నప్పటికీ మరింత వినయంతో, అదే అంకితభావంతో తన కెమెరాను సమాజ సేవకు అంకితం చేస్తున్న శ్యాం కు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన కాకతీయ కీర్తి పురస్కారం దక్కడం హనుమకొండ ఫోటో జర్నలిజం రంగానికి గర్వకారణం. ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సమేతంగా శ్యాంకు కాకతీయ కీర్తి పురస్కారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు కళా కృష్ణ, ఈగ మల్లేశం, కళాబంధు బిరుదు అవార్డు గ్రహీత గట్టు మహేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ పి వి మదన్మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.local-guidenews.com,contact:8977761499\\\